12-06Pg1exHMNWJQEBPRCKLT.qxd:12-06Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 7:32 AM Page 1





తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

epaper.vaartha.com WWW.VAARTHA.COM : fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-6-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 131 పేజీలు: 12 వెల: 6.50





# సుపరిపాలనకు ఏడాది

## నేడే తల్లికి వందనం ప్రారంభం

- ఒకటి నుండి ఇంటర్ వరకు చదివే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15,000 సాయం
- నేడే తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లు జమ
- ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ వర్తింపు
- రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా లబ్ధి

### పేదల సేవలో...

రాష్ట్రవ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ

దీపం-2 పథకం ఏడాదికి 3 వంట గ్యాస్ సిలిండర్లు ఉచితం

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా నెలకు రూ.4000 పింఛను లబ్ధిదారులకు ఏటా రూ.34,000 కోట్లు పంపిణీ

'మత్స్యకారుల సేవలో' పథకం కింద వేట నిషేధకాల భృతి రూ.20 వేలకు పెంపు


పి-4 కార్యక్రమంతో పేదరికం నుండి విముక్తి

### యువత కోసం పరిశ్రమలు - ఉద్యోగాలు

రూ.9.34 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు

16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ

మొత్తం 8,50,000 పారిశ్రామిక ఉద్యోగావకాశాలు



### రైతుకోసం

పోలవరం, హంద్రీ-నీవా సహా అన్ని ప్రాజెక్టుల పనులపై ప్రత్యేక దృష్టి

90% సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్

జూన్ నెలలోనే అన్నదాత పథకం ప్రారంభం

### సామాజిక సంక్షేమం

బీసీ సంక్షేమానికి రూ.47,456 కోట్లు ఏటా రూ.1000 కోట్లతో ఆదరణ-3 పథకం

30 ఏళ్ళ కల... ఏపీలో ఎస్సీ వర్గీకరణ అమలు

ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం

# సుపరిపాలనలో తొలి అడుగు

4.1


## ఉత్తరాంధ్ర నుండి రాయలసీమ వరకు అభివృద్ధి

| | | | |
|---|---|---|---|
| రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం | జెట్ స్పీడ్‌తో భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు | మల్లవల్లిలో అశోక్ లే ల్యాండ్ పరిశ్రమ ప్రారంభం | బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరీ & పెట్రో కెమికల్ కాంప్లెక్స్ |
| విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ | కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్ | కడప జిల్లాలో కొప్పర్తి పారిశ్రామిక నోడ్ | విశాఖ స్టీల్‌కు కేంద్రం రూ.11,400 కోట్ల రివైవల్ ప్యాకేజీ |

### సంవత్సరంలో రాష్ట్రానికి తెచ్చిన కంపెనీలు

Google, TCS Tata Consultancy Services, ArcelorMittal, NVIDIA, LG, Reliance Industries Limited, XLRI, Bharat Electronics, Daikin, HCL, NTPC, Tata Power, Suzlon, LuLu

"ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఇంటికి ప్రగతిని, సంక్షేమాన్ని అందించాలని... అలాగే ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు ప్రతి జిల్లాలో సమగ్రాభివృద్ధిని సాధించి... రాష్ట్రాన్ని దేశంలో కెల్లా ప్రగతి పూర్వక రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది కూటమి ప్రభుత్వ సంకల్పం. అందుకోసం ప్రజల ఆశీర్వాదం, మరిన్ని పథకాలు, ప్రణాళికలతో నిరంతరం శ్రమించేందుకు మీ మంచి ప్రభుత్వం కట్టుబడి ఉంది."



12-6pg2exHMNWJQE.qxd:12-6pg2exHMNWJQE.qxd 1/1/02 6:47 AM Page 1





పూరీ జగన్నాథస్వామి ఆలయంలో బుధవారం 'స్నానపూర్ణిమ' వేడుకల దృశ్యం

# గ్రూప్-1 అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

>> రయ్యే రోజునే ఎపిపిఎస్సీ కార్యాలయంలో సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుంది. స్పోర్ట్స్ క్యాటగిరీలో 42 మంది అభ్యర్థులకు ఈ నెల 17న ఎపిపిఎస్సీ కార్యాలయంలో సర్టిఫికెట్లను పరిశీలిస్తామని కార్యదర్శి తెలిపారు. గత నెల 3 నుంచి 9వ తేదీ వరకు ప్రధాన పరీక్షలు జరిగాయి. ఏరోజుకారోజు పరీక్ష సమయం ముగిసిన వెంటనే జవాబుపత్రాలను విజయవాడలోని ఎపిపిఎస్సీ ప్రధాన కార్యాలయానికి చేర్చారు. పరీక్షలు ఓ పక్క జరుగుతుండగానే మరో పక్క జవాబుపత్రాల మూల్యాంకనం కార్యాలయంలోనే ప్రారంభమైంది. ఈ సారి ఈ ప్రక్రియన నెల రోజుల్లోనే ముగించారు. ప్రతి జవాబుపత్రాన్నీ ఇద్దరు చొప్పున మూల్యాంకనం చేస్తారు. పకడ్బందీగా సీసీ కెమేరాల నీడలో మూల్యాంకనం జరిగిందని ఎపిపిఎస్సీ వర్గాలు తెలిపాయి. విశాఖ, విజయవాడ, తిరుపతి, అనంతపురం పట్టణాల్లోని 13 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి. ప్రిలిమ్స్ నుంచి 4,497 మంది అర్హత సాధించారు. పరీక్షలు రాసిన వారి సంఖ్య తగ్గింది. ఎపిపిఎస్సీ ద్వారా జరిగే నియామకాల్లో గ్రూప్-1 పోస్టులే పెద్దవి. 81 పోస్టుల భర్తీకి గ్రూప్-1 నోటిఫికేషన్(2023) ఇచ్చారు. ఈ పోస్టుల్లో డిప్యూటీ కలెక్టర్లు, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్స్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, డిప్యూటీ సూపరింటెండెంట్ జైళ్ళు, డివిజనల్/డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్లు, రీజినల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్లు, బీసీ, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, డిప్యూటీ రిజిస్ట్రార్( కో-ఆపరేటివ్ సొసైటీ), మున్సిపల్ కమీషనర్ గ్రేడ్-1, అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ వంటివి ఉన్నాయి.

# నేటినుంచి 'తల్లికి వందనం'

>> బాబు చర్చించారు. సమావేశంలో ఆయన తల్లికివందనం కార్యక్రమానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని విద్యామంత్రి నారా లోకేష్ తీసుకున్నారు. ఏయే కుటుంబానికి ఎంత లబ్ది చేకూరుతుందో తెలుసుకున్నారు. కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఎకో సిస్టం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ నెల 30న క్వాంటమ్ మిషన్‌పై రాజధానిలో వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ వ్యాలీ నిర్మాణం నుంచి ప్రతి అంశంపై అత్యంత శ్రద్ధ తీసుకోవాలని, ఐకానిక్‌గా బిల్డింగ్ నిర్మాణం జరగాలని అధికారులను సూచించారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీకి నిర్మించిన బిల్డింగ్ ఐకానిక్‌గా ఎలా నిలిచిందో అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ కూడా ప్రత్యేకంగా నిలవాలని అన్నారు. మిషన్ అజెండాను, కార్యాచరణను అధికారులు ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ మిషన్‌కు ముఖ్యమంత్రి నేతృత్వం వహిస్తే, ఐటిఎం సారథ్యం వహిస్తుందని పేర్కొన్నారు. 2025-27 మొదటి దశగా, 2027-30 రెండో దశగా పూర్తి చేస్తారని పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో రూ.4 వేల కోట్లు ఖర్చు కానుందని అధికారులు అంచనా వేశారు. త్వరలోనే ఈ మిషన్‌కు డైరెక్టర్‌ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఈ నెల 12వ తేదికి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఆ రోజు రాష్ట్ర వ్యాప్తంగా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ ఈ ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. ఆదేరోజు కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలతో అమరావతిలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏడాదిలో స్పష్టమైన మార్పు చూపించినట్లు చెప్పారు. ఈ కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. ప్రభుత్వ పనితీరు, పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నామని, ప్రతి సమాచారాన్ని తెప్పించుకుంటున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పోలవరం బనకచర్ల ప్రాజెక్టును హ్యామ్ (హైబ్రిడ్‌యాన్యుటీ) విధానంలో చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. నెలాఖరులోపు ఈ ప్రాజెక్టుకు టెండర్లు పిలవనున్నట్లు చెప్పారు. టెండర్లకు సంబంధించి రాష్ట్రస్థాయి సాంకేతిక కమిటీ డ్రాఫ్ట్ డాక్యుమెంట్ రూపొందించిందని, సాంకేతిక నిపుణుల పరిశీలన తదితర అంశాలు ఈలోగా ముగియాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు 81,900 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా. దీనిలో 50 శాతం మొత్తాన్ని (రూ.40,900 కోట్ల మొత్తాన్ని) ఇవిపి రుణంగా పొందాలని నిర్ణయించినట్లు ఈ సమావేశంలో సిఎం చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంటుగా 20శాతం మొత్తం (రూ.16,380 కోట్లు) సమకూరుస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు. మరో20శాతం మొత్తాన్ని హ్యామ్ విధానంలో సేకరిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం ఈక్విటీగా 10శాతం (రూ. 8,190 కోట్లు) ఖర్చు చేస్తుందని చెప్పారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అటవీ పర్యావరణ అనుమతులు డిపిఆర్ ఆమోదం అన్నీ అనుకున్న సమయానికి జరగాలని, భూసేకరణకూ సిద్ధంగా ఉండాలని సిఎం సూచించారు. జలహారతి కార్పొరేషన్ కింద ఈ ప్రాజెక్టు చేపట్టేందుకు వీలుగా స్పెషల్ పర్పస్ వెహికల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



యోగాలో కృష్ణానదిలో వరల్డ్ రికార్డు సాధించిన సందర్భంలో సంబంధిత ధృవీకరణ పత్రాన్ని అందుకుంటున్న ఎంపీ శివనాథ్, ఐఎఎస్ అధికారులు అజెయ్‌జైన్, ముకేష్‌కుమార్‌మీనా, లక్ష్మీశ

# 2 వేల మందితో 'కృష్ణా యోగా'

>> నుంచి చిరు జల్లుల సవ్వడి చేస్తూ కృష్ణా తీరం ఆహ్లాదకర వాతావరణం సంతరించుకుంది. నగరంలోని బెరం పార్కు వద్ద కృష్ణమ్మ తీరం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నేతృత్వంలో నిర్వహించిన వాటర్ క్రాఫ్ట్ ఫ్లోటింగ్ యోగా మెగా ఈవెంట్‌లో పాల్గొనేందుకు యోగా ప్రియులు విశేషంగా తరలిరావడంతో పులకించింది. ఉదయాన్నే బెరం పార్కుకు చేరుకున్న పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఎడి పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్రలకు యోగా ప్రియులు హర్షధ్వానాలతో స్వాగతంపలికారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన యోగా ఔత్సాహికులు పంట్లు, బోట్లు, స్పీడ్ బోట్లు, కయాక్స్ బోట్లు, శాండ్ బోట్లు, జెట్ స్కీ, లైఫ్ బోట్లు వంటి 201 వాటర్ క్రాఫ్టులతో పాటు నదీ తీర ప్రాంతంలో ఏర్పాటుచేసిన పచ్చని తివాచీలపై 2000 మంది యోగాసనాలు ఆచరించడంతో కృష్ణమ్మ ఒడి పులకించింది. ప్రపంచ రికార్డు సాధించాలన్న జిల్లా యంత్రాంగం ఆశయం నెరవేరింది. యోగాసనాలను ఆద్యంతం నిశితంగా పరిశీలించిన వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్.. యోగా కార్యక్రమాన్ని నిర్వహించిన తీరు, యోగాసనాలను ఆచరించిన విధానం, తరలివచ్చిన ఔత్సాహికులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రపంచ రికార్డు సాధించినట్లు వేలాది మంది హర్షధ్వానాల మధ్య రికార్డు సాధించినట్లు ప్రకటించారు. ఓ నదిలో అత్యధిక మందితో వివిధ రకాల అత్యధిక బోట్లపై యోగాసనాలు చేసి ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నట్లు ధ్రువీకరిస్తూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఎడి పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రహెచ్‌ఎంలకు సర్టిఫికెట్ అందించారు.

**కలెక్టర్ అపూర్వ లీడర్‌షిప్ ఫలితం ఈ ప్రపంచ రికార్డు:**

న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్ ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ నేతృత్వం, ఆయన బృందం అపూర్వ కృషికి ఫలితం ప్రపంచ రికార్డు అని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్ పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమష్టి కృషి, నిబద్ధత ఫలితంగా పవిత్ర కృష్ణా నదీ తీరం సరికొత్త ప్రపంచ రికార్డుకు వేదికయిందన్నారు. ఇన్నొవేషన్, హెల్త్, ఫిట్‌నెస్‌తో పాటు పర్యావరణ పరిరక్షణపట్ల జిల్లా అధికార యంత్రాంగం, ప్రజల చిత్తశుద్ధికి ఇది గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐక్యత, శ్రేయస్సు, సంస్కృతీ సంప్రదాయాల పట్ల నిబద్ధతను చాటిచెప్పేలా ఈ రికార్డుతో విజయవాడ ప్రజలు గొప్ప సందేశాన్ని ఇచ్చారని.. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ వరల్డ్ రికార్డ్స్ యూనియన్ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు షరీఫ్ హానిఫ్ తెలిపారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నగర ప్రజలు ఎంతో చైతన్యవంతులన్నారు. అందరికీ ఆదర్శంగా నిలవాలనే తపన వారిలో కనిపిస్తుందని.. ఆ నిబద్ధత ఫలితమే నేటి ప్రపంచ రికార్డు అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం, విఎంసి, ప్రజల సమష్టి కృషితో రికార్డు సొంతమైందని.. బెరం పార్కు, పున్నమి ఘాట్ వద్ద నదీతీరం గతంలోనూ వివిధ ప్రపంచ రికార్డులకు వేదికగా నిలిచిందని.. గౌరవ ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా 5000 డ్రోన్లతో మెగా డ్రోన్ షోతో ప్రపంచ రికార్డులు సాధించినట్లు తెలిపారు. గౌరవ ప్రధాని సమక్షంలో ఈ నెల 21న విశాఖలోనూ అయిదు లక్షల మందితో యోగాసనాలు ఆచరించి ప్రపంచ రికార్డు సాధించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.

**ఐక్యతకు, సమష్టి కృషికి ప్రతీక**

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఆహ్లాదకర వాతావరణంలో ఎన్‌టీఆర్ జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన మెగా యోగా ఈవెంట్‌లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని.. యోగాంధ్ర2025లో ప్రపంచ రికార్డు సాధించినందుకు ఆనందంగా ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా దాదాపు రెండు కోట్ల మంది యోగాలో పాల్గొంటున్నారన్నారు. ఆంధ్రాను యోగాంధ్రగా మార్చడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని అజయ్ జైన్ పిలుపునిచ్చారు.

# ఉపరితల ద్రోణి ప్రభావంతో 2 రోజులు భారీ వర్షాలు

**విజయవాడ, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉపరితల ద్రోణి ప్రభావంతో రానున్న 2 రోజులపాటు రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు హోర్డింగ్‌లు, చెట్లు, శిథిలావస్థలో ఉన్న భవనాలు, గోడలు వంటి వాటి దగ్గర నిలబడ వద్దని సూచించారు. ప్రకాశం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్‌ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో బుధవారం మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉదని తెలిపారు.

విజయనగరం, పార్వతీపురం మన్యం, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్‌టిఆర్, గుంటూరు, పల్నాడు, నెల్లూరు జిల్లాల్లో బుధవారం 40 నుంచి 41 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. విభిన్న వాతావరణ పరిస్థితుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# సన్నుపురాయి లీజుల రద్దు

>> అయితే భారతి సిమెంట్ అనుమతులు పొందలేదు. రఘురామ్ సిమెంట్స్ నుంచి భారతి సిమెంట్ కార్పొరేషన్‌గా మారిన విషయాన్ని తెలియజేయనందున లీవీ విత్‌డ్రా చేసుకుంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం 2016లో తాఖీదు ఇచ్చింది. దీనిపై భారతి సిమెంట్ హైకోర్టును ఆశ్రయించగా స్టేటస్‌కో వచ్చింది. తర్వాత 2021లో కేంద్రం మరో సవరణ తెచ్చింది. ఖనిజాన్వేషణ లీజు పొంది, తర్వాత మైనింగ్ లీజుకు దరఖాస్తు చేసుకున్నవాళ్లు అన్ని అనుమతులు తెచ్చుకోవాలని, లేకపోతే లీజు రద్దవుతుందని పేర్కొంది. అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్(ఏసిసి)కు వైఎస్సార్ కడప జిల్లా మైలవరం మండలంలో 2,463 ఎకరాల్లో సున్నపురాయి లీజుకు 2010లో అప్పటి ప్రభుత్వం లీవీ జారీచేసింది. ఆ సంస్థ 2017నాటికి కూడా అన్ని అనుమతులు పొందలేకపోయింది. లీజు రద్దు కానుండటంతో, హైకోర్టును ఆశ్రయించింది. తర్వాత 2022లో ఏసిసి సిమెంట్స్‌ను అదానీ సిమెంట్స్ చేజిక్కించుకుంది. అప్పటి నుంచి అదానీ కంపెనీ లీజు పొందేందుకు ప్రయత్నాలు ఆరంభించింది. దరఖాస్తుదారు వాదన విని నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు 2023లో ఆదేశాలిచ్చింది. అనంతరం ఏసీసీకి 2,463 ఎకరాల్లో లీజు కేటాయిస్తూ గత ప్రభుత్వం 2023, నవంబరు 15న ఉత్తర్వు జారీ చేసింది. ఈ ఆదేశాలనే భారతి సిమెంట్ తనకు అనుకూలంగా మలుచుకుందని అభియోగం. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం భారతీ సిమెంట్ సున్నపు రాయి లీజు రద్దుకు ప్రభుత్వం పూర్వరంగం సిద్ధం చేసిందంటున్నారు.

## 15,16 నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు

### - ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**ఒంగోలు, జూన్ 11, ప్రభాతవార్తప్రతినిధి :** రైతులకు నష్టంవాటిల్లితే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టంచేశారు. త్రోవ గుంట పొగాకు కేంద్రాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ బుధవారం పరిశీలించారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగ్ ఇబ్బందులు వ్యాపారులు కూడా రైతులకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఈనెల 15 16 తేదీల నుంచి మార్కెట్ ద్వారా పొగాకు కొనుగోలు చేయడం జరుగుతుందని స్పష్టంచేశారు. హై గ్రేడ్ పొగకుతో పాటు లోగ్రేడ్ పొగాకును కూడా రైతుల నుంచి కొనుగోలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఆరు కాలం పండించిన రైతుకు ఎటువంటి నష్టం జరగకూడదని వ్యాపారులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. మార్కపేట అధికారులను హై, మీడియం గ్రేడ్‌తో పాటు లో గేడ్ పొగాకును కూడా రైతుల నుంచి వ్యాపారులు కొనుగోలు చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. రెండేళ్లుగా పొగాకు కొనుగోలుతో వ్యాపారులు, కంపెనీ ప్రతినిధులు మంచి లాభాలు పొందారని గుర్తు చేశారు. అధిక ఉత్పత్తితో ప్రస్తుతం ఉన్న తక్కువ డిమాండ్ దృష్ట్యా రైతుల నుంచి పూర్తి స్థాయిలో పొగాకు కొనుగోళ్లకు బయ్యర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పొగాకు రైతులకు నష్టం వస్తుంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. ఉత్పత్తి ఎక్కువ అవడం వల్ల వచ్చిన మార్కెటింగ్ ఇబ్బందులను అధిగమించి, వ్యాపారులు కూడా పొగాకు రైతులకు సహకరిచాలని కోరారు.

## భారత్ ముందంజ

>> గుండాల గోపీనాథరెడ్డి, రాటకొండ విశ్వనాథ్, భాస్కర్, వరప్రసాద్, బిజెపి నేత నవీన్‌కుమార్‌రెడ్డి తదితరులు స్వాగతం పలికారు,

**పోలీస్‌గ్రౌండ్‌లో మొక్కలునాటిన కేంద్రమంత్రి:**

ప్రధాని నరేంద్రమోడీ పిలుపుమేరకు ఏక్ ఫేడ్ మాకే నామ్ అనే స్ఫూర్తితో దేశవ్యాప్తంగా మొక్కలునాటే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. తిరుపతి పర్యటనలో తాను తిరుపతి పోలీసు గ్రౌండ్‌కు చేరుకుని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజుతో కలసి మొక్కలు నాటడం మరచిపోలేనిదన్నారు. విద్యార్థులు, యువత అందరూ కలసికట్టుగా మొక్కలునాటి పచ్చదనం పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తిరుపతి నగర పరిరక్షణ, భద్రత, ప్రశాంతతకు, నేరస్థుల కట్టడికి అధునాతన డ్రోన్ నిఘా వ్యవస్థ గురించి ఎస్పీ కేంద్రమంత్రికి వివరించారు.

## మధ్యంతర బెయిలు

>> వివిధ కేసుల్లో ఆయన రిమాండ్ ఖైదుగా ఉన్నారు. అయితే వివిధ అనారోగ్య కారణాలతో ఆయన ఇబ్బంది పడుతున్నారు. తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆయన నిన్న విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రత్యేక వార్డులో చికిత్స అందించారు. వైద్యుల సూచనను అనుసరించి, ఆయనకు ఆస్పత్రిలో ఇన్‌పెషెంట్ చికిత్స అవసరమని పిఎస్‌ఆర్ తరపు న్యాయవాదులు విజయవాడ కోర్టుకు వివరించారు. దాంతో పిఎస్‌ఆర్‌కు కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

## వారం - వర్జ్యం

తేది : 12-06-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
కృ.పాడ్యమి మ.2.25
మూల రా.9.55
వర్జ్యం ఉ.8.04-9.46
దు.ఉ.9.58-10.50, మ.3.13-సా.4.05
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. దీర్ఘ కాలిక సమస్యలనుండి కొంతవరకు బయటపడతారు.

**వృషభం:** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ప్రయాణాలు.

**మిథునం:** మిత్రులతో అకారణంగా విభేదాలు ఏర్పడవచ్చు. వాహనాలు, స్థలాలు కొనుగోలు యత్నాలలో తొందరపాటు వద్దు.

**కర్కాటకం :** కాంట్రాక్టులు శ్రమానంతరం దక్కుతాయి, వృత్తి- వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**సింహం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. దీర్ఘ కాలిక సమస్యల నుండి బయట పడతారు.

**కన్య :** ఏ పని తలపెట్టినా ఆటంకాలు ఎదురై చికాకు కలిగిస్తాయి. రుణ వత్తిడులు కొంతవరకు తీరుతాయి.

**తుల :** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. అంతర్గత శత్రువులు అధికమవుతారు.

**వృశ్చికం:** పూర్వపు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. రుణ బాధలు కొంతవరకు తీరుతాయి.

**ధనుస్సు:** బంధువులను కలుసుకొని ఉల్లాసంగా గడుపుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** వాహనాలు, స్థలాల కొనుగోలు యత్నాలు నిదానంగా సాగుతాయి.

**కుంభం:** కొత్త కార్యక్రమాలను చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**మీనం :** సన్నిహితుల నుండి వచ్చిన సమాచారం వల్ల ఆనందం కలుగు తుంది. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధికమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గిట్టుబాటు ధరకోసం పోరాటం

>> డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత రైతులకు మళ్లీ కష్టాలు మొదలయ్యాయని, వ్యవసాయం దండగ అనేది పరిపాలన సాగిస్తున్నారని వైయస్ జగన్మోహన్‌రెడ్డి విమర్శించారు. పొగాకు, వరి, మిర్చి, పత్తి, కోకో వంటి ఎన్నో రకాలైన పంటలకు మద్దతు ధర లభించక రైతులు విలవిలల్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఇవాళ రైతులు నానా అవస్థలు పడుతున్నారు. రైతులను పట్టించుకునే పరిస్థితులో ఈ ప్రభుత్వం లేదు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రకాశం జిల్లాలో (పర్చూరు, కొండపి) ఇటీవల ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రాష్ట్రంలో ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు. మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోవాల్సిన పరిస్థితి. మా హయాంలో రైతు రాజ్యం నడిచింది. కానీ కూటమి ప్రభుత్వంలో రైతు నష్టపోతున్నాడు. మా యాంలో ఖరీఫ్ సీజన్‌లోనే పెట్టుబడి సాయం అందించాం చంద్రబాబు వచ్చాక రైతు భరోసా సాయం లేదు. కేంద్రం ఇచ్చే రూ.6వేలు కాకుండా మరో రూ.20వేలు ఇస్తామని చంద్రబాబు అన్నారు.

**మా హయాం రైతులకు స్వర్ణ యుగం:**

మా ప్రభుత్వంలో రైతుకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ప్రతి రైతుకు అదనంగా రూ.10వేలు ఇచ్చే వాళ్లం. పారదర్శకంగా ఉచిత భీమా అందించాం. మా హయాంలో రైతుకు వెన్నముకగా ఆర్బీకేలు నిలిచాయి. రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశాం. మార్కెట్‌లో పోటీ పెరిగి రైతుకు గిట్టుబాటు ధర వచ్చేది. కేంద్రం ప్రకటించిన పంటలకే కాకుండా రాష్ట్రం నుంచి అనేక పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ఏ పంటకైనా గిట్టుబాటు ధర లేకుండా ఆర్బీకే ద్వారా ఇచ్చేవాళ్లం. ఐదు ఎకరాల మిర్చి రైతులకు రూ.4లక్షల పరిహారం ఇచ్చిన ఘనత మాది మా హయాంలో రైతులకు సువర్ణ యుగమన్నారు.

# రూ. 80వేల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు

>> భాగంగా కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో హంద్రీ నీవా ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ.3,800 కోట్లు రూపాయలు కేటాయింపు చేశామంటే, రాయలసీమకు అందులోనూ కర్నూలు జిల్లాకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత ఇందుకు నిదర్శనం అన్నారు. రాయలసీమ జిల్లాలకు హంద్రీనీవా ఒక జీవనాడి లాంటిదన్నారు.. అటువంటి హంద్రీనీవాకు గత 5 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు.. మోటర్లకు సంబంధించినటువంటి కరెంట్ బిల్లులు కూడా గత ప్రభుత్వం చెల్లించలేదన్నారు. గుంతలు లేని రోడ్ల నిర్మాణాలు, అమరావతి రాజధాని నిర్మాణం, సంక్షేమ కార్యక్రమాల అమలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, 80 వేల కోట్ల రూపాయలతో పోలవరం బనకచర్ల నిర్మాణం చేయడం జరుగుతోందన్నారు.

# 'యోగాంధ్ర' కోసం 2 కోట్ల మంది రిజిస్ట్రేషన్లు

### - మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ, జూన్11 ,ప్రభాతవార్తప్రతినిధి:** యోగాంధ్ర కోసం ఇప్పటికే 2 కోట్లకు పైగా యోగాభిలాషుల రిజిస్ట్రేషన్లు చేసుకున్నట్లు ఎపి వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ నెల21 విశాఖలో ప్రపంచ యోగా దివాస్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ ఈ ఉత్సవాలు హాజరవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో 10 రోజులు ముందుగానే లక్ష్యాన్ని దాటిన ప్రజా స్పందనపై లభించందంటూ 'ఎక్స్', ఎఫ్‌బి సామాజిక మాధ్యమాల వేదిక హర్షం మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రజల్లో యోగాభ్యాసం పట్ల అవగాహనను పెంచడానికి ప్రభుత్వం చేపట్టిన నెల రోజుల యోగాంధ్ర కార్యక్రమం 10 రోజులు ముందుగానే నిర్దేశించిన టార్గెట్లను దాటి ముందుకు సాగుతోంది. జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో మే 31న యోగాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. జూన్ 21న విశాఖపట్నంలో జరిగే ప్రధాన కార్యక్రమంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా లక్షకు పైగా ఎంపిక చేసిన కేంద్రాల్లో 2 కోట్ల మంది యోగాభిలాషులు పాల్గొనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ మేరకు నెల రోజుల పాటు సాగే యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వీలు కల్పించారు. 2 కోట్ల రిజిస్ట్రేషన్ లక్ష్యాన్ని అధిగమించి జూన్ 10 రాత్రి వరకు 2,04,64,831 యోగాభిమానులు, యోగాసక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. యోగా శిక్షకుల రిజిస్ట్రేషన్ మరియు వారి శిక్షణ, యోగా పోటీల నిర్వహణ, స్థలాల ఎంపికలో కూడా నెల రోజుల యోగాంధ్ర కార్యక్రమ లక్ష్యాలను దాటి ప్రగతి నమోదైంది.

రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21న యోగా కార్యక్రమాల్ని చేపట్టేందుకు ఇప్పటికే 1,36,175 ప్రాంతాల రిజిస్ట్రేషన్ జరిగింది. రాష్ట్రంలో యోగా పట్ల వెల్లడవుతున్న భారీ ప్రజా స్పందనపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ హర్షాన్ని వ్యక్తం చేశారు. దేశంలో యోగా వ్యాప్తిని ఉద్యమంలా చేపట్టి ప్రజలందరూ యోగాభ్యాసం చేసే దిశగా ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పం సాకారమవడానికి, రాష్ట్రంలో ఈ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి యోగాంధ్ర పట్ల ప్రజా స్పందన అద్దం పడుతోందని మంత్రి తెలిపారు. జూన్ 10 రాత్రి వరకు జరిగిన యోగాంధ్ర కార్యక్రమ ప్రగతి వివరాల్ని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు యోగాంధ్ర రాష్ట్ర నోడల్ అధికారి శ్రీ ఎం.టి.కృష్ణబాబు మంత్రి శ్రీ నారా లోకేష్ నేతృత్వంలోని మంత్రుల కమిటీకి నివేదించారు. జిల్లాకొక ఇతివృత్తం ఆధారంగా చేపట్టిన యోగా కార్యక్రమాలు ఇప్పటి వరకు 16 జిల్లాల్లో జరిగాయి. గుర్తించబడిన 100 పర్యాటక కేంద్రాల్లో ఇప్పటివరకు 62 చోట్ల యోగా కార్యక్రమాల్ని నిర్వహించారు.

# 9500 కోట్లతో రైల్వే అభివృద్ధి పనులు

## ఎయిర్‌పోర్టును తలదన్నేలా తిరుపతి రైల్వేస్టేషన్ అభివృద్ధి: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**రాజంపేట అర్బన్, జూన్ 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైల్వేకు సంబంధించి 9500 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చురుకుగా జరుగుతున్నాయని రాష్ట్ర రవాణా క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశంలో రైల్వే రేఖలు మారిపోయాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవతో రైల్వే పరంగా అభివృద్ధి పనులు జోరుగా జరుగుతున్నాయన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రమైన రాజంపేటలో దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లే హజ్రత్ నిజాముద్దీన్ ఎపి సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌కు రాజంపేటలో స్టాపింగ్ ఏర్పాటు చేయడంతో బుధవారం మంత్రి రాంప్రసాద్ రెడ్డి జెండా ఊపి రైలు ప్రారంభించారు.

అనంతమైన ప్రజలు ఉద్దేశించి మాట్లాడుతూ తిరుపతి రైల్వే స్టేషన్ అభివృద్ధి ఎయిర్ పోర్టును తలదన్నే రీతిలో 500 కోట్ల పైబడి వ్యయంతో జరుగుతుందన్నారు. గతంలో ఉత్తరాది రాష్ట్రాలకే పరిమితమైన రైల్వే అభివృద్ధి, కొత్త లైన్లు ,కొత్త రైళ్లు నేడు దక్షిణ భారతదేశంలో కూడా ఊహించని రీతిలో అభివృద్ధి జరుగుతుందంటే అందుకు కారణం ప్రధాని మోడీ దార్శనికత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ ప్రధాన కారనమన్నారు . విజన్ ఉన్న నేతలు ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు .విజన్ ఉన్న వారికే ఓటు వేసి మరింత అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో గుంటూరు డిఆర్‌ఎమ్ సుధేష్ణ సింగ్, టిడిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్‌రాజు, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు, రాజంపేట రైల్వే స్టేషన్ ఎస్ఎస్ గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కృష్ణంరాజు అరెస్ట్

## అమరావతి రాజధాని మహిళలపై అభ్యంతర వ్యాఖ్యల కేసు



**విజయవాడ, జూన్11, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధానిమహిళలపై తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలుచేసిన జర్నలిస్టు కృష్ణంరాజును పోలీసులు అరెస్ట్ చేశారు. గత కొన్ని రోజులుగా పరారీలో ఉన్న అతన్ని భీమిలి గోస్తనీనది సమీపంలో సెల్ టవర్ లోకేషన్ ఆధారంగా పట్టుకున్నారు. కృష్ణంరాజు వెంట ఉన్న మరో ఇద్దరిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అమరావతి దేవతల రాజధానికాదు వేశ్యల రాజధాని అంటూ కృష్ణంరాజు మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలుచేసిన కేసులో ఏ1నిందితుడిగాఉన్న అతడిని ముందస్తు సమాచారాన్ని అనుసరించి గుంటూరుజిల్లా తుళ్లూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన్ని తుళ్లూరు పోలీసులు మంగళగిరి తీసుకు వస్తున్నారు. మరోవైపు ఇదే వ్యవహారంలో సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. ఆయనకు మంగళగిరి కోర్టు 14 రోజులు రిమాండ్ విధించారు. ఓ న్యూస్ ఛానల్‌లో కొమ్మినేని శ్రీనివాసరావు నిర్వహించిన చర్చ కార్యక్రమంలో జర్నలిస్ట్ కృష్ణంరాజుపాల్గొన్నారు. జర్నలిస్ట్ కృష్ణంరాజు మాట్లాడుతూ.. రాజధాని అమరావతి వేశ్యలరాజధాని అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తం ప్రజల్లో తీవ్రనిరసనవ్యక్తమైంది. ఆక్రమంలో కొమ్మినేని శ్రీనివాసరావు, జర్నలిస్ట్ కృష్ణంరాజుతోపాటు సాక్షియాజమాన్యం క్షమాపణలుచెప్పాలని ప్రజలు ఆందోళనలు చేపట్టారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-6-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 131 పేజీలు: 12 వెల: 6.50

భర్తను నేనే హత్య చేయించా: సోనమ్ 5లో

దిగ్విజయ్ సోదరునిపై కాంగ్రెస్ బహిష్కరణ వేటు 4లో

## కూటమి పాలనకు యేడాది పూర్తి

### నేడు భారీ బహిరంగ సభ

**విజయవాడ జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి సర్కార్ ఏర్పాటై రేపటికి ఏడాది పూర్తి అవుతుంది. స్వపరిపాలన స్వర్ణాంధ్ర ప్రదేశ్ పేరుతో అమరావతిలో రాష్ట్ర స్థాయి సభ ఏర్పాటుకు సన్నాహాలు కొనసాగుతున్నాయి. అమరావతిలో రేపు సాయంత్రం 5 గంటలకు భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారు. ఎపి సచివాలయం వెనక సభ ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎంపీలు హాజరుకానున్నారు.

అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవు తున్న సందర్భంగా అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు తప్పకుండా హాజరు కావాలని రాష్ట్ర సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఏడాది పాలనలో ప్రభుత్వం సాధించిన ప్రగతిపై సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రసంగాలు చేయనున్నారు. మరోవైపు, సభ జరిగే ప్రాంతంలో రాత్రి భారీ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో సభా ప్రాంగణం పూర్తిగా తడిసి పోయింది. దీంతో వేదిక మార్చాలా సచివాలయం వెనక ప్రాంతంలోనే సభా ఏర్పాట్లు చేయ్యాలా అనే ఆలోచనలో అధికారులు ఉన్నారు.



బుధవారం విజయవాడలో కృష్ణానది పడవలపై యోగాసనాలు చేస్తున్న అభ్యాసకులు

## 2 వేల మందితో 'కృష్ణా యోగా'

### ప్రపంచ రికార్డు సృష్టించిన విజయవాడ

### వివిధ రకాల పడవలపై రెండువేలమంది యోగాసనాలు

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని బెరం పార్క్ వద్ద కృష్ణా నదిలో నిర్వహించిన యోగా కార్యక్రమం వరల్డ్ రికార్డ్ సృష్టించింది. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా కృష్ణా నదిలో 2000 మంది వివిధ రకాల పడవలపై యోగాసనాలు వేసి వరల్డ్ రికార్డు నెలకొల్పారు. యోగాను ప్రతి ఇంటికి పరిచయం చేసేందుకు ఎన్టీఆర్ జిల్లా అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే అన్నీ ప్రముఖమైన ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరినీ ఇందులో భాగస్వామ్యంచేయాలనే ప్రభుత్వ ఉద్దేశాన్ని తూచాతప్పకుండా అధికార యంత్రాంగం పాటిస్తోంది. యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్స్ పేరిట కార్యక్రమం జరిగింది. బుధవారం తొలి జాము >>2

## నేటినుంచి 'తల్లికి వందనం'

### కూటమి పాలన యేడాది పూర్తి సందర్భంగా తల్లులకు సిఎం చంద్రబాబు మరో కానుక

### 67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపు

### ఈ నెలలోనే 'అన్నదాత సుఖీభవ'

### నేడు రాష్ట్రమంతా స్వర్ణాంధ్ర వేడుకలు



బుధవారం తల్లికి వందనం నివేదిక అంశాలను సిఎం చంద్రబాబుకు వివరిస్తున్న మంత్రి లోకేష్

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల్లో ప్రజలకుఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. రాక్షసపాలనకు వ్యతిరేకంగా ప్రజల ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజలు మంచిని కోరుకుని తమకు అధికారం ఇచ్చారన్నారు. ఎపి మహిళలు పూర్తిగా కూటమి పక్కన నిలిచారన్నారు. సూపర్ సిక్స్‌లో మరో ముఖ్యమైన హామీకి సిఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్‌ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా రేపు ఈ నెల 12న తల్లులకు కానుకగా తల్లికి వందనం అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. 'తల్లికి వందనం' నిధులు విడుదలకు కూటమి ప్రభుత్వ నిర్ణయం 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం నిధులు గురువారం ఖాతాల్లో జమ చేయనున్నదన్నారు. ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మేనిఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయం తీసుకుందన్నారు. 67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపుతల్లికి వందనం పథకం కింద రేపు తల్లుల ఖాతాల్లో రూ. 8745 కోట్లు జమ చేయనున్న ప్రభుత్వం 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరే విద్యార్థులకు కూడా తల్లికి వందనం అమలు చేస్తారు. అడ్మిషన్లు పూర్తయ్యి డేటా అందుబాటులోకి రాగానే ఆవిద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తారు. విధి విధానాలను ఖరారు చేస్తూ నేడు జీ.వో విడుదల చేస్తారు.

సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం2 పథకాలు ప్రభుత్వం అమలు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో రాష్ట్ర స్థాయిలో వేడుకలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం సాయంత్రం మంగళగిరిలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో ఏడాది ప్రభుత్వం అమలు చేసిన ఎన్నికల వాగ్దానాలు ఇతర అంశాలపై సిఎం చంద్ర >>2

## అభివృద్ధిలో భారత్ ముందంజ

### • కేంద్ర ప్రభుత్వ పథకాలతో కోట్లాదిమంది పేదలకు లబ్ధి • రాష్ట్రానికి కేంద్రం నుంచి పూర్తి సహకారం • నారీశక్తికి మరింత ప్రోత్సాహం: కేంద్రమంత్రి బండి సంజయ్



బుధవారం తిరుపతిలో మోడీ పాలనపై ఫోటోఎగ్జిబిషన్ వీక్షిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్

**తిరుపతి, జూన్ 11ప్రభాతవార్త ప్రతినిధి:** భారత ప్రధానిగా నరేంద్రమోడీ సత్తాఏంటో గత 11 సంవత్సరాలలో దేశప్రజలు గమనించారని, అభివృద్ధి, సంక్షేమం, దేశభక్తి మోడీ పాలనలో కనిపిస్తున్నాయని కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండిసంజయ్ తెలిపారు. మోడీ పాలనపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని, ప్రపంచంలోనే అభివృద్ధిచెందిన దేశాలలో భారత్ ప్రస్తుతం 4వ స్థానంలో ఉందని, త్వరలో అగ్రస్థానంలో నిలబడతామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వ పథకాలతో కోట్లాదిమంది నిరుపేదలు లబ్ధిపొందుతున్నారని, గరీబ్ కళ్యాణ్, అన్న యోజన, పిఎం ఆవాస్‌యోజన, జన్‌ధన్‌అకౌంట్స్, ఆయుష్మాన్ భారత్, స్వనిధి, ముద్రయోజన, స్టార్టప్ ఇండియా వంటి పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. కేంద్రంహోంశాఖ సహాయమంత్రి హోదాలో తొలి సారిగా బుధవారం ఉదయం తిరుపతికి విచ్చేసిన బండి సంజయ్ మధ్యాహ్నం ఓ సమావేశపు హాల్‌లో తిరుపతిజిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలసి సుదీర్ఘంగా మోడీ పాలనపై చర్చించారు. ఇక్కడ గత 11సంవత్సరాల ప్రధాని మోడీ పాలనలో దేశంలో జరిగిన అభివృద్ధి, పలు ప్రాజెక్టులు నిర్మాణం, రాష్ట్రానికి వచ్చిన నిధులు, కొత్త ప్రాజెక్టులుపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను బండి ఆసక్తికరంగా తిలకించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని, రాష్ట్రానికి అవసరమైన నిధులను కేటాయిస్తున్నామన్నారు. మోడీ పాలనలో దేశం స్వర్ణయుగంవైపు పరుగులు తీస్తోందన్నారు. పేదలకు సంక్షేమపాలన 11సంవత్సరాలు పూర్తిచేసుకుందన్నారు.

నారీశక్తికి మరింత ప్రోత్సాహం కల్పిస్తామని, పేదబడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలుచేస్తున్నారన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కోట్లాదిమంది పేదల కుటుంబాల్లో ,ప్రజల జీవితాల్లో వెలుగులునింపిన ఘనత నరేంద్రమోదీకి దక్కుతుందన్నారు. వికసిత్ భారత్‌తో అగ్రరాజ్యాలకు ధీటుగా పోటీపడుతూ భారతదేశంలో బిజెపి సుపరిపాలన అందిస్తున్నదని బండి ఉద్ఘాటించారు. అంతకుముంతు తిరుపతికి వచ్చిన ఆయనకు బిజెపి రాష్ట్రకార్యదర్శులు, టిటిడి బోర్డు మెంబర్ జి.భానుప్రకాశ్‌రెడ్డి, కోలా ఆనంద్, తిరుపతిజిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ >>2

## రూ. 80వేల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు

### సస్యశ్యామలం కానున్న 'సీమ'

### హంద్రీ నీవాకు నిధులివ్వని గత ప్రభుత్వం: మంత్రి నిమ్మల

**కర్నూలు, జూన్ 11, ప్రభాతవార్త :** రాయలసీమను రత్నాలసీమగా మార్చడానికి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని కర్నూలు జిల్లా ఇన్చార్జి మంత్రి, జల వనరుల మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. పోలవరం బనకచర్లను 80వేల కోట్ల రూపాయలతో నిర్మించబోతున్నట్లు ఆయన విశదీకరించారు. ఈ బృహత్తర కార్యక్రమం పూర్తయితే రాయలసీమ సస్యశ్యామలమవుతుందని, రతనాలసీమగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ కృషిని, జరుగుతున్న అభివృద్ధిని వైఎస్సార్సీ ఓర్వలేక పోతుందన్నారు. జరుగుతున్న అభివృద్ధికి వక్ర భాష్యాలు చెబుతోంది అన్నారు. మొసలి కన్నీరు కారుస్తూ అభివృద్ధి పనులకు అడ్డు తగులుతోందన్నారు. వైఎస్సార్సీ ఖాళీ చిల్లు కుండఇస్తే ఆ సవాళ్లను అధిగమించి చంద్రబాబు అభివృద్ధి



బుధవారం తడకనపల్లెలో మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు

సంక్షేమాన్ని సమర్థంగా ముందుకు తీసుకు వెళుతున్నారు అన్నారు. కర్నూలు జిల్లాలో బుధవారం ఆయన పర్యటించారు. అందులో >>2

## 23 నుంచి గ్రూప్-1 అభ్యరులకు ఇంటర్వ్యూలు

**విజయవాడ,జూన్ 11,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రూప్-1 (నోటిఫికేషన్ నంబర్ 12/2023) ప్రధాన జవాబుపత్రాల మూల్యాంకన ఫలితాలు వెలువడ్డాయి. ప్రకటించిన జాబితాలో ఉన్న అభ్యర్థులకు ఈ నెల 23 నుండి 30వ తేదీ వరకు ఇంటర్వ్యూలు జరుపుతామని ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యదర్శి పి.రాజబాబు వెల్లడించారు. 1:2 నిష్పత్తిలో సుమారు 182 మందికి రెండు బోర్డుల ద్వారా ఇంటర్వ్యూలు జరగనున్నాయి. మరో బోర్డు ఏర్పాటుకు కూడ అవకాశంఉంది. విజయవాడ లోని ఎపిపిఎస్సీ కార్యాలయంలోనే మౌఖిక పరీక్షలు జరగనున్నాయి. ఇంటర్వ్యూల నిర్వహణ తేదీల షెడ్యూలును విడిగావిడుదల చేయనుంది. ఇంటర్వ్యూలకు హాజ >>2

## పిఎస్ఆర్‌కు మధ్యంతర బెయిలు

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** వివిధ కేసుల్లో విజయవాడ జైలు రిమాండ్ ఖైదీగాఉన్న ఐపిఎస్ అధికారి పిఎస్ఆర్ ఆంజనేయులుకు ఊరట లభించింది. విజయవాడ కోర్టు ఈనెల 26 వరకు వైద్యం కోసం మధ్యంతర బెయిల్ మంజూరు చేసిందిజ ప్రస్తుతం విజయవాడ జిజిహెచ్‌లో చికిత్స పిఎస్ఆర్ పొందుతున్నారు. >>2



బుధవారం పొదిలిలో మీడియాతో మాట్లాడుతున్న మాజీ సిఎం వైఎస్ జగన్

## పొగాకు గిట్టుబాటు ధరకోసం పోరాటం

### గత నాలుగేళ్లు పొగాకు రైతులకు స్వర్ణయుగం: మాజీ సిఎం జగన్

**ఒంగోలు, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** పొగాకు రైతులకు గిట్టుబాటు గిట్టుబాటు ధర కల్పించే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని మాజీ ముఖ్యమంత్రి ఆ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పొగాకు రైతుల సమస్యలు తెలుసుకునేందుకు వారు పొదిలిలోని పొగాకు వేలం కేంద్రానికి బుధవారం విచ్చేశారు. దీనికి ముందుగా పొగాకు రైతులు తోటి, వేలం కేంద్రం అధికారులతోటి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడారు. మద్దతు ధర ఎందుకు రావడం లేదని విషయాలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయన రైతు సమస్యల గురించి మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వైవి సుబ్బారెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డి, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, దరిశి ఎమ్మెల్యే >>2

## పొదిలిలో వైసిపి రాళ్లదాడి ఘటనపై సిఎం చంద్రబాబు సీరియస్

### అలాంటి అరాచకాలను సహించబోమని హెచ్చరిక

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి :** రైతులకు పరామర్శపేరుతో ప్రకాశంజిల్లా పొదిలిలో వైఎస్సార్సీ అధ్యక్షుడు వైఎస్ జగన్... లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించడంపై సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేరుతో పర్యటనకు వెళ్లి ఈఅరాచకాలు ఏంటి? మహిళలపై, పోలీసులపై రాళ్లు వేస్తారా? దాడులకు పాల్పడిన వాళ్లపై ఆధారాలు సేకరించి.. చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిజిపి హరీష్ కుమార్ గుప్తాని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పొగాకు రైతులకు గిట్టుబాట ధర విషయంలో పరామర్శ పేరుతో జగన్ చేసిన రాజకీయ యాత్రలో వైఎస్సార్సీ శ్రేణులు దాడులకు దిగడంపై సిఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రైతుల పరామర్శకు వెళితే జిల్లా వ్యాప్తంగా జనసమీకరణ ఎందుకు? వెళ్లింది రైతుల కోసమా... దాడుల కోసమా? నా ప్రభుత్వంలో ఇలాంటి అరాచకాలకు తావులేదు. ప్రజా సమస్యల పేరుతో జనంలోకి వెళ్లి లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టిస్తున్నారు. ఆంక్షలు లేకుండా అనుమతులు ఇస్తుంటే... దాన్ని అలసత్వంగా భావిస్తున్నారా? దుర్వినియోగం చేస్తారా? జగన్ పర్యటనలు చూస్తుంటే... తన ఉద్దేశం రైతుల సమస్యలు కాదు... అలజడి సృష్టించి ఉనికి చాటుకునే ప్రయత్నమే అని అర్థం అవుతుంది. రాజకీయ అజెండాతో చేసే ఇలాంటి పోకడలను అంగీకరించేది లేదు' అని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సమస్య ఉంటే నిరసనలు తెలపడానికి, పరామర్శకు వెళ్లడానికి అభ్యంతరం లేదు. ప్రభుత్వం ఎక్కడా అనుమతులు నిరాకరించడం లేదు.

అయితే ప్రతి పర్యటనలో వాళ్లు వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరంగా ఉంది అని సిఎం అన్నారు. శాంతి భద్రతల సమస్య సృష్టించి, రాళ్ల దాడి చేసి... పోలీసులతో పాటు, పలువురు గాయపడడానికి కారణం అయిన వారిపై చట్టపరమైన చర్యలకు ఆదేశించారు. వాళ్లు ఎక్కడికివెళ్లాలి అంటే అక్కడికివెళ్లేందుకు అనుమతి ఇస్తున్నాం. అలాఅని రాజకీయ ముసుగులో నేరాలుచేస్తాను అంటే మాత్రం సహించేది లేదు. ఇలాంటి విషయాల్లో పోలీసులు మరింత కఠినంగా వ్యవహరించాలని సిఎం ఆదేశించారు. ఆత్మగౌరవంపై దెబ్బకొట్టి కనీసం క్షమాపణచెప్పరా? 'జగన్ సొంత ఛానల్‌లో మహిళల ఆత్మగౌరవం దెబ్బతినేలా నీచమైన వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలపై రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు భగ్గుమన్నారు. ఆ వికృత వ్యాఖ్యలను, ప్రచారాన్ని అన్ని వర్గాలు ఖండించాయి. అయితే జగన్ మాత్రం ఇప్పటికీ వాటికి క్షమాపణ చెప్పకపోగా ఎదురుదాడి చేస్తున్నారు. ఇలాంటివాళ్లు నాయకులుగా చలామణి అవుతానంటే ఎలా? ప్రజలు ఎలా అంగీక రిస్తారు? ఆడబిడ్డలు ఆవేదనతో నిరసన చేస్తే వారిపై దాడులు చేస్తారా?' అని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భారతీ సిమెంట్స్‌కు కేటాయించిన సున్నపురాయి లీజుల రద్దు

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** భారతి సిమెంట్‌కు కేటాయించిన సున్నపురాయి లీజుల రద్దుకు ప్రభుత్వపరంగా రంగం సిద్ధమవుతున్నట్లు కీలక సమాచారం ఇప్పటికే ప్రభుత్వం ఆ దిశలో కార్యచరణ చేపట్టింది.. వేలం విధానంలో లీజులు పొందాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా పాత దరఖాస్తులతో గత ఏడాది ఎన్నికల నోటిఫికేషన్‌కు కొద్దిరోజుల ముందుగా మొత్తం 744 ఎకరాల్లో రెండు సున్నపురాతి గనులను అప్పటి ప్రభుత్వం భారతి సిమెంట్‌కు కేటాయించింది. వీటిపై కేంద్ర గనులశాఖ వివరణ కోరడంతో ఇప్పుడు కూటమి ప్రభుత్వం చర్యలకు సిద్ధమైంది. న్యాయ విభాగం కూడా లీజుల రద్దుకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో గనులశాఖపై నేడు సిఎం చంద్రబాబు నిర్వహించే సమీక్ష సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

కడప జిల్లాలోని కమలాపురం, ఎర్రగుంట్ల మండలాల్లో సున్నపురాయి గనులను రఘురామ్ సిమెంట్స్ సేకరించింది. తర్వాత వైఎస్ హయాంలో 2009లో రఘురామ్ సిమెంట్‌ను భారతి సిమెంట్ కార్పొరేషన్ కొనుగోలు చేసింది. రఘురామ్ పేరిట 744 ఎకరాల్లో ఉన్న రెండు సున్నపు రాయి లీజులు తమకు కేటాయించాలని దరఖాస్తు చేసుకుంది. ఆ సంస్థకు అప్పట్లో ప్రభుత్వం లెటర్ ఆఫ్ ఇంటెంట్ మంజూరు చేసింది. ఎల్ఓఐ ఇచ్చాక అన్ని అనుమతులు తెచ్చుకుంటేనే లీజు మంజూరు చేస్తారు. అయితే ఆ కంపెనీ అనుమతులు పొందలేకపోయింది. 2015లో కేంద్రం ప్రధాన ఖనిజాల విషయంలో కీలక సవరణలు చేసింది. 2015 జనవరి నాటికి లివీలు పొందిన లీజులకు రెండేళ్లలో అన్ని అనుమతులు తెచ్చుకోవాలని, లేకపోతే అవి రద్దవుతాయని స్పష్టం చేసింది. >>2

## మాజీ సిఎం జగన్‌కు మహిళల నిరసన సెగ

6లో



గిరి ప్రదక్షణను కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తున్న ఇఓ

## అంగరంగవైభవంగా ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ

**ఇంద్రకీలాద్రి, జూన్ 11, ప్రభాతవార్త** బెజవాడ దుర్గమ్మవారు వేంచేసియున్న ఇంద్రకీలాద్రికి గిరి ప్రదక్షణ కార్యక్రమం అంగరంగ వైభవంగా బుధవారం జరిగింది. జేష్ఠమాసం పౌర్ణమి పర్వదినం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీ గంగాభవానీ సమేత దుర్గామల్లేశ్వర స్వామి వార్లను వర్ణమయ పుష్పాలంకరణతో రూపొందించిన ప్రత్యేక వాహనంపై వేంచేపు చేసి ఘాట్ రోడ్డు వద్ద వున్న శ్రీ కామధేను అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గిరి ప్రదక్షనను ప్రారంభించారు. ఇఓ వికె శీనానాయక్ కొబ్బరికాయ కొట్టి గిరి ప్రదక్షణను ప్రారంభించగా భక్తులు కోలాహలంగా శ్రీ స్వామి అమ్మవార్లకు జేజేలు పలుకుతూ గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు. కోలాట భజనలు, టక్కు, టమార, గజకర్ణ, గోకర్ణ, భూత, ప్రేత, పిశాచ వేషధారణలు, పలు రకాల భజన బృందాలు, మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్ర పఠనాల నడుమ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహిస్తూ ముందుకు సాగుతుండగా భక్తులు మంగళహారతులతో శ్రీ స్వామి అమ్మవార్లను ఎదురేగి కొలుచుకున్నారు.

## ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ సభ్యుల నియామకం

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఎపి)కు సభ్యులను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు క్రీడా శాఖ కార్యదర్శి వి వినరు చంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. శాప్ సభ్యులుగా ఇ రజిని, ఎ రమణారావు, ఎమ్‌డి రమేష్ కుమార్, పి రవీంద్రనాథ్, ఎస్ సంతోష్ కుమార్, కె జగదీశ్వరి, బి శివ, పిబివిఎస్ఎన్ రాజు (బుచ్చిరాజు)ను నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరు ఈ పదవిలో రెండేళ్లపాటు కొనసాగనున్నట్లు తెలిపారు. శాప్ విసి అండ్ ఎమ్‌డి ఎక్స్ అఫిసియో మెంబర్ కన్వీనర్‌గా కొనసాగుతారని పేర్కొన్నారు.

## రైల్వే డిపిఒ కో-ఆర్డినేషన్‌గా హెచ్ఎల్ఎన్ ప్రసాద్

**గుంతకల్లు రైల్వే,జూన్ 11,ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య గుంతకల్లు డివిజన్ డిపిఒ కో-ఆర్డినేషన్‌గా హెచ్ఎల్ఎన్ ప్రసాద్‌ను నియమిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గుంతకల్లు సీనియర్ డిపిఒగా పనిచేస్తున్న క్యాప్రిల్ అరోరా ఏప్రిల్ 22నుండి ప్రసూతి సెలవుపై వెళ్లిన విషయం తెలిసిందే. దీంతో ఆమె స్థానంలో డిపిఒగా పనిచేస్తున్న హెచ్ఎల్ఎన్ ప్రసాద్‌ను డిపిఒ కో-ఆర్డినేషన్‌గా నియమించారు. రైల్వే డివిజన్ పరిధిలోని అన్ని విభాగాలకు చెందిన కార్మికుల సమస్యలను ఆయన పరిష్కరించాల్సి ఉంటుంది.

## విజయవాడ కార్పొరేషన్‌కు వసీం బేగ్ ట్రాన్స్‌ఫర్

**విజయవాడ కార్పొరేషన్,జూన్ 11,ప్రభాతవార్త** ప్రస్తుతం నందిగామలో టిపిఒగా పనిచేస్తున్న వసీం బేగ్‌ను విజయవాడ కార్పొరేషన్‌కు బదిలీ చేస్తూ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఉత్తర్వులు జారీ చేసింది. నేడు ఆయన విజయవాడ కార్పొరేషన్‌లో టిపిఒగా పదవీ భాధ్యతలను స్వీకరించనున్నారు. సాధారణ బదిలీలలో భాగంగా ప్రభుత్వం ఈ బదిలీను చేసినట్లు తెలియవచ్చింది. వసీం బేగ్ తిరిగి విజయవాడ కార్పొరేషన్‌కు బదిలీ అవ్వడం పట్ల పలువురు ఉద్యోగులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## చెరుకూరు సమీపంలో బైక్ అదుపు తప్పి యువకుడు మృతి

**తోటపల్లిగూడూరు, జూన్ 11, ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు ( నెల్లూరు)మండలంలోని చిన్న చెరుకూరు సమీపంలో బైక్‌పై వెళ్తున్న ఒక వ్యక్తి అదుపు తప్పి కిందపడి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. బుధవారం ఉదయం ముత్తుకూరులో ఉన్న వారి బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి తమ గ్రామమైన ఇందుకూరుపేటకు బైక్‌పై సతీష్ అనే వ్యక్తి వెళ్తున్నారు. అయితే మార్గ మధ్యలో చిన్న చెరుకూరు సమీపంలోకి వచ్చే సరికి బైక్ అదుపు తప్పి కింద పడిపోవడంతో బైక్‌పై వస్తున్న సతీష్ అక్కడికక్కడే మృతి చెందాడు.

## 11బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

**జలదంకి,(నెల్లూరు)జూన్11,ప్రభాతవార్త:** జలదంకి మండలం చామదలనుంచి అక్రమంగ తరలుతున్న రేషన్ బియ్యాన్ని ఎస్ఐ లతీవున్నీష పట్టుకున్నారు. గ్రామంలనుంచి బియ్యం ఆటోలొ తరలుతున్నాయన్న స్థానికలు సమాచారంతో ఎస్ఐ తనసిబ్బందితో బుధవారం దాడులు చేశారు. ఈసందర్భంలో ఆటోలో 11బస్తాల బియ్యం వుండడాన్ని గమనించి డ్రైవర్‌ను ప్రశ్నించగ అక్రమ తరలింపు వివరాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో ఆటోను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసునమోదుచేసినట్లు ఎస్ఐ వివరించారు. బియ్యాన్ని మద్దూర ఎపాడులోని ఎంఎల్ఎస్ పయింటుకు తరలించారు. గ్రామానికి సంబందించిన 18,19 రేషన్ షాపులనుంచి బియ్యం తరలింపు అన్న ఆరోపణపై స్పందించిన డిప్యూటి తహసీల్దార్ జులియాబాయి, ఆర్ఐ, విఆర్ఒలు షాపులలో తనిఖీలు నిర్వహించారు.

## డైవర్షన్ పాలిటిక్స్‌కి మహిళలను వాడుకోవడం సిగ్గుచేటు

### - వైఎస్సార్సీ మహిళా అధ్యక్షురాలు ఎమ్మెల్సీ వరుదు కల్యాణి

**విజయవాడ జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వం తన డైవర్షన్ పాలిటిక్స్ కోసం మహిళలను పావులుగా వాడుకోవడం అత్యంత దారుణమని వైయస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలలను ఎత్తి చూపుతున్న మీడియా సంస్థలపై ఉసికొల్పి దాడులు చేయించే దిగజారుడు రాజకీయాలను సీఎం చంద్రబాబే పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రశ్నించే ప్రతి గొంతును నొక్కేయాలనే దుర్మార్గమైన పాలనలో భాగంగానే మహిళలను ముందు పెట్టి కుటిల రాజకీయానికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇంకా ఆమె ఎమన్నారంటే ప్రతి పక్ష నేత వైయస్ జగన్ ఎక్కడికెళ్లినా ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఆయనకు బ్రహ్మారథం పడవుతున్నారు. ఇది చూసి చంద్రబాబు లోకేష్ ఓర్వలేక మహిళలను అడ్డం పెట్టుకుని డైవర్షన్ పాలిటిక్స్‌కి తెగబడ్డారు. వారి దిగజారుడు రాయకీయాలకు నిరసన పేరిట టీడీపీ గుట్టువిప్పుతున్న మీడియా సంస్థలను టార్గెట్ చేసుకుని గడిచిన మూడు నాలుగు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అరాచకాలకు టీడీపీ కుట్ర చేసింది.

## పోలీసు శాఖ భద్రతా చర్యల దృష్ట్యా మరో సరికొత్త యాప్ !

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసు శాఖ భద్రతా చర్యల దృష్ట్యా మరో సరికొత్త యాప్ అమలులోకి తీసుకుని వస్తోంది. వీవీఐపీల సమావేశాలు, దసరా ఉత్సవాలు, భవానీ దీక్షల విరమణ, మహా శివరాత్రి వేడుకలు ఇలా ఒక్కటేమిటి రాజధాని అమరావతి ప్రాంతంలో జరిగే ప్రముఖ కార్యక్రమాలకు ప్రత్యేక పోలీసు బందోబస్తు కావాల్సిందే. వీటి కోసం ఏపీ నలుమూలల నుంచి సిబ్బందిని తీసుకొస్తారు. వారికి ఏయే ప్రాంతంలో ఏ సమయంలో డ్యూటీలుంటాయి? వసతి ఎక్కడ కేటాయించారు? ఏయే ప్రాంతాల నుంచి ఎంత మంది వస్తారు? తదితర విషయాలు నమోదు చేసుకోవాలి. సాంకేతిక వినియోగం, నేర నియంత్రణలో ఎన్టీఆర్ జిల్లా పోలీసులు ముందుంటున్నారు. అన్ని యూనిట్లలో కెల్లా పలు కొత్త విషయాలకు ఇక్కడే శ్రీకారం చుడుతున్నారు. ఆ తర్వాత ఏపీ వ్యాప్తంగా అమలు చేస్తున్నారు. ఈపహారా, డ్రోన్ పోలీసింగ్, సైబర్ నేరాల కట్టడి విధానాలు వంటివి ఈ కోవలోకే వస్తాయి. తాజాగా వీఐపీలు, ముఖ్యమైన ఉత్సవాల బందోబస్తుకు కొత్త యాప్‌ను సీపీ రాజశేఖర్‌బాబు రూపొందించారు.

ప్రస్తుతం ఇది టెస్టింగ్ స్టేజీలో ఉంది. సీఎం సభలు, దసరా ఉత్సవాలు, భవానీదీక్షల విరమణ తదితర వాటికి భారీగా బందోబస్తు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దీని కోసం రోజుల పాటు ఉన్నతాధికారులు కసరత్తు చేస్తారు. తాజాగా రూపొందిస్తున్న ఈ డిప్లాయిమెంట్ (ఈబందోబస్తు) యాప్‌తో సిబ్బందికి విధుల కేటాయింపు సులువు కానుంది. ఏయే పాయింట్ల వద్ద ఎంత మంది సిబ్బంది అవసరం? తమ వద్ద ఉన్న మానవ వనరులు? వంటి వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేసి డీజీపీ ఆఫీస్ కి పంపిస్తారు.

## 202 మందికి కోర్టులు కఠిన శిక్షలు విధించాయి: డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ, జూన్ 11,ప్రభాతవార్తప్రతినిధి: :** రాష్ట్రవ్యాప్తంగా గడిచిన ఏడాది కాలంలో మహిళలు, చిన్నారులపై జరిగిన అఘాయిత్యాలకు సంబంధించి ఇప్పటివరకు 202 మందికి కోర్టులు కఠిన శిక్షలు విధించాయి. ఈ మేరకు డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. ఇటీవలి కాలంలో మహిళలపై పెరుగుతున్న దాడులు, అఘాయిత్యాల నేపథ్యంలో పోలీసులు తీవ్రంగా స్పందిస్తున్నారు. తక్షణమే కేసులు నమోదు చేసి, ఆధారాలను సమకూర్చి, వేగంగా న్యాయ విచారణ జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర పోలీసు శాఖ తాజా సమాచారం ప్రకారం... గత ఏడాది జూన్ నుంచి ఇప్పటి వరకు మహిళలు, బాలికలపై జరిగిన అత్యాచారాలు, లైంగిక దాడులు, హత్యలు వంటి అఘాయిత్యాలలో నిందితులపై న్యాయస్థానాల్లో ఘోరమైన శిక్షలు ఖరారయ్యాయి. వీరిలో కొందరికి జీవిత ఖైదు, మరికొందరికి పదేళ్లకు పైగా జైలు శిక్షలు విధించినట్లు ఉన్నత పోలీసు అధికారులు వెల్లడించారు. కడప పరిధిలో చెన్నూరు అత్యాచారం కేసు ముద్దాయికి జీవిత ఖైదు పడింది.

కడప పరిధిలో నాలుగు సంవత్సరాల క్రితం జరిగిన అత్యాచార కేసులో ముద్దాయి బరకం వెంకటేష్‌కు జీవిత ఖైదుతోపాటు రూ.1.50 లక్షల జరిమానా విధిస్తూ 7వ అదనపు జిల్లా న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు. 2021 జూన్ 20న చెన్నూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఈ కేసులో ముద్దాయి బరకం వెంకటేష్ (28), ప్రకాశం జిల్లాకు చెందిన వ్యక్తి. బాధితురాలు చెన్నూరు మండలం శేషయ్యగారిపల్లికి చెందిన యువతి. గ్రామ సచివాలయంలో వాలంటీర్‌గా పనిచేస్తున్న సమయంలో సామాజిక మాధ్యమాల ద్వారా ముద్దాయితో పరిచయం ఏర్పడింది.

## స్విమ్స్‌ను ప్రపంచంలోనే అత్యున్నత సంస్థగా తీర్చిదిద్దుతాం : టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు

**తిరుపతి హెల్త్, జూన్ 11 ప్రభాతవార్త :** ప్రపంచంలోనే అత్యున్నత సంస్థగా స్విమ్స్‌ను తీర్చిదిద్దుతామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఉద్ఘాటించారు. స్విమ్స్ 13వ స్నాతకోత్సవాన్ని పురస్కరించుకుని టీటీడీ మహతి ఆడిటోరియంలో బుధవారం ఘనంగా స్నాతకోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈవో ఎయిమ్స్ మధురైకు చెందిన డాక్టర్



హనుమంతరావు, టీటీడీ కార్య నిర్వహక అధికారి జె. శ్యామలరావు, టీటీడీ పాలక మండలి సభ్యులు సుచిత్ర ఎల్లా, ఎన్. సదాశివరావు,ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, స్విమ్స్ అధికారులు, డాక్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఛైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ మాజీ సీఎం స్వర్గీయ నందమూరి తారక రామారావు దివ్య సంకల్పంతో మొదలైన స్విమ్స్ ఎదలకు మెరుగైన వైద్యం స్విమ్స్‌లో అందుతున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 501 మంది వైద్య విద్యార్థులకు పట్టాలు ప్రధానం చేశారు. ఇందులో 40 మందికి బంగారు పతకాలు, ఇద్దరికి మెరిట్ సర్టిఫికెట్లు మరో ఇద్దరికి నగదు పురస్కారాలను అందజేశారు. పట్టాలు అందుకున్న విద్యార్థులకు స్విమ్స్ డీన్ డాక్టర్ అల్లాడి మోహన్ ఆధ్వర్యంలో వేద పండితులచే వేద ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ వివిధ విభాగాధిపతులు, వైద్యులు, విద్యార్థిని, విద్యార్థులు, స్విమ్స్ సిబ్బందిపాల్గొన్నారు.

## నాలా చట్టం రద్దుకు చర్యలు - ముసాయిదా ప్రతిపాదనల రూపకల్పనకు ఆదేశాలు

### మంత్రివర్గ ఉపసంఘం భేటీలో నిర్ణయం

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూములుగా మార్పిడి చేసుకునేందుకు ఉద్దేశించిన ఏపీ అగ్రికల్చర్ ల్యాండ్(కన్వర్షన్ ఆఫ్ నాన్ అగ్రికల్చరల్ పర్పసెస్) యాక్ట్ 2006ను రద్దు చేసేందుకు విధివిధానాలు



రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. వ్యవసాయేతర అవసరాలకు భూములను మార్పిడి చేసుకునేందుకు నాలా చట్టం వల్ల ఇప్పటి వరకు అనేక రకాల కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉందని, దీన్ని గమనించే ముఖ్యమంత్రి చంద్రబాబు మూడో కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో నాలాను రద్దు చేస్తున్నట్లు ప్రకటించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు నాలా ను రద్దు చేసి ప్రజలు ట్యాక్స్ కట్టేస్తే ఆటోమేటిక్ గా భూ మార్పిడి జరిగేలా ముసాయిదా విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఎవరైనా ఏదైనా మున్సిపాల్టీలో వెంచర్ వేస్తే వారికి భూ మార్పిడి ఎలా చేయాలి, ఎవరైనా పరిశ్రమ పెడితే వారికి భూ మార్పిడి అత్యంత సులభంగా కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా ఎలా చేయాలో ప్రతిపాదనలు సిద్ధం చేయమని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

## విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ భవనాల నిర్మాణ పురోగతిపై సిఎం చంద్రబాబు సమీక్ష

**విజయవాడ,జూన్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. విజయవాడ, విశాఖ సహా రాష్ట్రంలోని వివిధ విమానాశ్రయాల నుంచి దేశంలోని వివిధ నగరాలకు, అంతర్జాతీయ నగరాలకు కనెక్టివిటీ విషయంలోనూ శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ భవనాల నిర్మాణ పురోగతిపై బుధవారం సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. సమీక్షకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుఉన్నారు.

## దిగ్విజయ్ సింగ్ సోదరుడు లక్ష్మణ్ సింగ్‌పై బహిష్కరణ వేటు

### పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడంతో చర్య తీసుకొన్న కాంగ్రెస్ అధిష్ఠానం



**న్యూఢిల్లీ, జూన్ 11:** మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ సోదరుడు లక్ష్మణ్ సింగ్‌పై కాంగ్రెస్ పార్టీ కఠిన చర్యలు తీసుకుంది. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ఆయన చేసిన తీవ్ర వ్యాఖ్యల నేపథ్యంలో లక్ష్మణ్ సింగ్‌ను పార్టీ నుంచి ఆరేళ్ల పాటు బహిష్కరిస్తున్నట్లు బుధ వారం ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. లక్ష్మణ్ సింగ్ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన ఆయన ఐదు సార్లు పార్లమెంట్ సభ్యుడిగా, మూడు సార్లు శాసన సభ్యుడిగా సేవలందించారు. అయితే,గత కొంత కాలంగా ఆయన పార్టీ నాయకత్వంపై తరచూ విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఈ క్రమంలో ఆయనకు ఇటీవలే షోకాజ్ నోటీసు కూడా జారీ చేశారు. ఆయనపై సస్పెన్షన్ వేటు వేయాలన్న నిర్ణయాన్ని ఏఐసిసి క్రమశిక్షణా సంఘం తీసుకుంది. ఈ ఏడాది ఏప్రిల్ 24న పహల్గామ్ బాధితులకనివాళులు అర్పించే కార్యక్రమంలో లక్ష్మణ్ సింగ్ మాట్లాడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ, రాబర్ట్ వాద్రాలకు పరిపక్వత లేదు. వారి అపరిపక్వ వైఖరి వల్లే దేశం పర్యవసానాలను ఎదుర్కోవాల్సి వస్తోంది. రాబర్ట్ వాద్రా స్వయంగా రాహుల్ గాంధీ బావమరిది. ఒక వర్గాన్ని రోడ్లపై ప్రార్థ నలు చేసుకోనివ్వకపోవడం వల్లే ఈ దాడి జరిగిందని అంటున్నారు. ఇలాంటి పిల్ల చేష్ట లను ఎంతకాలం భరించాలి. రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రతిపక్ష నేత. ఆయన మాట్లాడే ముందు ఆలోచించుకోవాలి. జమ్ముకశ్మీర్ ముఖ్య మంత్రి ఉగ్రవాదులతో కుమ్మక్కయ్యారని లక్ష్మణ్ సింగ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ క్రమశిక్షణ సంఘం కార్యదర్శి తారిక్ అన్వర్ తీవ్రంగా స్పందించారు. లక్ష్మణ్ సింగ్‌కు నోటీసులు జారీ చేస్తూ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు పార్టీ సీనియర్ నాయకత్వంపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసి ఆయన అన్ని హద్దులు దాటారని అందులో స్పష్టంచేసారు.



సహకారభూమి ఆవిష్కరణ దృశ్యం

## యువతను ప్రభావితం చేసేలా సహకారం పై ప్రచారం

### - మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్

**విజయవాడ జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** సహకార భావన నేటి యువతరంలోకి చొచ్చుకెళ్లి, వారిని ప్రభావితం చేసేలా విస్తృత ప్రచారం జరగాలని సి.రాఘవాచారి మీడియా అకాడమీ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ ఆలపాటి సురేశ్‌కుమార్ పిలుపునిచ్చారు. సహజమైన మానవ సంబంధాల్లోనే సహకారం ఇమిడి వుందని చెప్పారు. సహకారభూమి జర్నల్ సహకార సంఘం ఆధ్వర్యాన వెలువడుతున్న సహకారభూమి పక్ష పత్రిక రెండేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా 48వ సంచికను సురేశ్‌కుమార్ ఆవిష్కరించారు. విజయవాడ శ్యామ్ నగర్‌లోని సహకారభూమి సహకార సంఘ కార్యాలయంలో బుధవారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్ట్ సంఘం డైరెక్టర్ చావా రవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సభలో సురేశ్‌కుమార్ ప్రసంగిస్తూ సహకార వ్యవస్థ పట్ల నేటి తరం యువతకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నేటి కాలమాన పరిస్థితులకు అనుగుణంగా పత్రికను అందరికీ చేరువచేయడానికి డిజిటల్ రంగంలోకి ప్రవేశించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకించి సహకార శాఖను ఏర్పరిచి కార్య కలాపాలను వేగవంతం చేసినప్పటికీ సహకార రంగమనేది రాష్ట్రాల పరిధిలోని విభాగమనేది తన నిశ్చితాభిప్రాయమన్నారు.

## ఆత్రేయపురం పూతరేకులకు వాడింది కల్తీ నెయ్యి

### ల్యాబ్ పరిశీలనలో వెల్లడైన వాస్తవాలు: ఆహార భద్రత అధికారి బి. శ్రీనివాస్

**ఆత్రేయపురం, జూన్ 11,(ప్రభాత వార్త)** ఆత్రేయపురంలోని కొన్ని పూతరేకుల దుకాణాల్లో నాణ్యతలేని నెయ్యి వాడుతున్నట్లు ఆహార భద్రత అధికారుల బృందం గత నెలలో తనికీలు నిర్వహించిన సంగతి విదితమే. అప్పట్లో ఈ వార్త కలకలం రేపింది. కొందరు.. నకిలీ నెయ్యి, కల్తీ నెయ్యి వాడకంలో లేదని, ఇవన్నీ కట్టు కదలంటూ కథలు అల్లారు. ఆత్రేయపురం పూతరేకుల ప్రతిష్ట దెబ్బతియ్యడానికే అలాంటి రాతలంటూ పెదవి విరిచారు. అయితే.. అధికారుల ఆకస్మిక తనికీల్లోనే లూజు నెయ్యి పేకెట్లు,



బ్రాండ్ లేని నెయ్యి నమూనాలను అధికారులు గుర్తించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ పూతరేకుల లాభాలు ఆర్జించాలన్న అత్యాశతో కొందరు నాణ్యత లేని నెయ్యి వాడుతున్నట్లు అధికారులు ఒక నిర్ధారణకు వచ్చారు. మే నెల 22న రెవెన్యూ పోలీసులు పట్టుకుని ఆహార తనిఖీ అధికారికి స్వాధీనం చేశారు తనికీల్లో.. ఆత్రేయపురం రేవులోని ఓ ముడిసరకు దుకాణంలో ఎటువంటి ముద్రితం లేని 101 కిలోలు, శ్రీలక్ష్మి ్మ డ్రై ఫుడ్స్ దుకాణంలో నకిలీ నెయ్యి స్వాధీనం చేసుకున్నారు. అనుమానం రావడంతో నమూనాలు సేకరించారు. అయితే... అవికూడా నకిలీవో, కల్తీఓ నిగ్గుతేలాలంటే ల్యాబ్ రిపోర్ట్ ఆధారంగానే చెప్పగలమని ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీకాంత్ చౌదరి వెల్లడించారు. వాటిని.. పరీక్షల కోసం హైదరాబాద్ లోని ప్రయోగశాలకు పంపారు. ఈ ఫలితాలు మంగళవారం వెలువడ్డాయి. ఇందులో నమూనాల్లో కల్తీ జరిగినట్లు ల్యాబ్ పరీక్షల్లో గుర్తించారు. ఈ సందర్భంగా ఆహార భద్రత అధికారి బి. శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఆత్రేయ డ్రైఫ్రూట్స్, నెయ్యి విక్రయదారుడు, ముడిసరకు అమ్మకందారుడి నుంచి సేకరించిన నమూనాల్లో కల్తీ జరిగినట్లు తేలిందని ఆయన తెలిపారు.

## ఎస్వీయూలో దొంగల బీభత్సం

### - హెచ్ బ్లాక్ లో లక్షలు విలువ చేసే సామాగ్రి చోరి

**తిరుపతి విద్య జూన్ 11 ప్రభాత వార్త** ఎస్వీయూలో భద్రత డొల్లతనం మరో సారి తేటతెల్లమైంది. ఇప్పటికే వర్సిటీలో వరస చోరీలు జరుగుతున్నా అధికారులు పట్టించు కోవడం లేదంటూ విద్యార్థులు, ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వర్సిటీలోని వేంకటేశ్వర స్వామి ఆలయం ఎదుట శ్రీగంథం చెట్టును రాత్రికి రాత్రే మాయం చేశారు. అటవీ అధికారులు సైతం వర్సిటీలో పలు వృక్షాలు మాయమైట్లు ప్రాథమికంగా గుర్తించారు. గతంలోనూ స్వాప్న వర్సిటీ ఉద్యోగి చోరీ చేసిన దొరికిపోయిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి వర్సిటీలోని హెచ్ బ్లాక్ వసతిగృహంలో దుండగులు చొరబడి లక్షల విలువగల సామాగ్రిని ఎత్తుకెళ్లినట్లు విద్యార్థులు గుర్తించి అధికారులకు సమాచారం అందించారు. వసతి భవనం వెనుకవైపునున్న కిటికీలను తొలగించి స్టీలు టాప్లు, ఖరీదైన సింక్లు, ట్యూబ్ లైట్లు, కుర్చీలు వంటి పలు వస్తువులను దోచుకెళ్లారు. ఇంటి దొంగల పనేనంటూ విద్యార్థులు, ఉద్యోగులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## తోతాపురి రైతుల తిప్పలు - కేజీ ధర రూ.12 దక్కని వైనం

**చిత్తూరు, జూన్ 11 ప్రభాతవార్త:** తోతాపురి మామిడి రైతులు పల్ప్ ఫ్యాక్టరీల వద్ద కాయలు తీసుకువచ్చి తిప్పలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం తోతాపురి మామిడి కేజీకి రూ.12 గిట్టుబాటు ధర ప్రకటించి పల్ప్ ఫ్యాక్టరీల యాజమానులు రైతుకు కేజీ తోతాపురిపై రూ.8 చెల్లిస్తే ప్రభుత్వం అదనంగా కేజీకి రూ.4 చెల్లిస్తోందని ప్రకటించింది. అయితే పల్ప్ ఫ్యాక్టరీల యాజమానులు రైతుల నుండి తోతాపురి కేజీ రూ.8 చెల్లించి కొనుగోలు చేయడానికి ససేమిరా కుదరదని స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం కొన్ని పల్ప్ ఫ్యాక్టరీలో తోతాపురి కేజీపై రైతుకు రూ.5 నుండి రూ.6 చెల్లించి చేతులు దులుపుకుంటున్నారు. జిల్లాలో తోతాపురి మామిడి సీజన్ ప్రారంభం కావడంతో తోతాపురి రైతులు పక్వానికి వచ్చిన కాయలను ట్రాక్టర్లు, లారీల్లో పల్ప్ ఫ్యాక్టరీలకు తరలించి విక్రయిస్తారు. గత ఏడాది తోతాపురి మామిడి కేజీ రూ.25 నుండి రూ.30 వరకు పలకడంతో ఇదే ధర ఈ సీజన్‌లో సైతం లభిస్తుందని జిల్లాలోని తోతాపురి రైతులు భావించారు. అయితే జిల్లాలో ఈ సీజన్‌లో తోతాపురి మామిడి దిగుబడి ఎక్కువగా వుండటం, గత సీజన్‌లో పల్ప్ ఫ్యాక్టరీలు తయారు చేసిన పల్ప్ నిల్వలు అలాగే వుండిపోవడంతో ఈ సీజన్‌లో అత్యధిక పల్ప్ ఫ్యాక్టరీలు పల్ప్ తయారు చేయడానికి సిద్ధం కాలేదు. అదే సమయంలో చిత్తూరు జిల్లాకు సరిహద్దు రాష్ట్రమైన తమిళనాడులోని ధర్మపురి, కృష్ణగిరి ప్రాంతాల్లో తోతాపురి మామిడి దిగుబడి అత్యధికంగా వుండటం, అక్కడి ఫ్యాక్టరీలు రైతులకు కేజీపై రూ.4 నుండి రూ.5 చెల్లిస్తుండటంతో అక్కడి రైతులకు చిత్తూరు జిల్లాలోని పల్ప్ ఫ్యాక్టరీలు మార్కెట్ అయ్యాయి.

ఒక కేజీ తోతాపురి రూ.6 వచ్చినా ఫర్వాలేదని భావించి తమిళనాడు రాష్ట్ర రైతులు జిల్లాలోని మామిడి పల్ప్ ఫ్యాక్టరీలకు తోతాపురి మామిడిని తరలిస్తున్నారు. పల్ప్ ఫ్యాక్టరీల యాజమానులు సైతం తక్కువ ధరకు తోతాపురి మామిడి లభ్యం అవుతుండటంతో తమిళనాడు రాష్ట్రం నుండి వస్తున్న తోతాపురి మామిడి కొనుగోలుపై మక్కువ చూపుతున్నారు.

## వారాహి అమ్మవారి ఆలయంపై దాడి

### - రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన హిందూ నాయకులు

**తిరుచానూరు, జూన్ 11, ప్రభాతవార్త :** తిరుపతి గ్రామీణ మండలం తిరుచానూరులో గత రెండు రోజుల క్రితం వారాహి అమ్మవారి ఆలయంపై దాడి వివాదాస్పదంగా మారుతున్నది. అమ్మవారి ఆలయం ధ్వంసంపై పలు హిందూ సంఘాలు బుధవారం సంఘటన స్థలానికి చేరుకుని తీవ్రంగా ఖండిస్తూ భూమి వివాదాల్లో చట్టపరంగా,సామరస్యంగా పరిష్కరించుకోవాలి గాని ఆలయాలు విగ్రహాలు జోలికి వస్తే సహించబోమని, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తమ దైవాల విగ్రహాలను ధ్వంసానికి పాల్పడటం హేయమైన చర్య అని, తద్వారా హిందువుల మనోభావాలు తీవ్రంగా బాధిస్తున్నదని ఆక్రోశించారు.

## సచివాలయ ఉద్యోగులకు యోగా శిక్షణ కార్యక్రమాలు

**సచివాలయం,జూన్ 11,ప్రభాతవార్త:** రాష్ట్ర సచివాలయం సెంట్రల్ గార్డెన్లో ఆయూష్ శాఖ ఆధ్వర్యంలో యోగా శిక్షణా కార్యక్రమాలు బుధవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. మొదటి బ్యాచ్ లో 12 శాఖలకు చెందిన ఉద్యోగులు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. నేటి నుండి 13 వ తేదీ వరకు జరుగనున్న మొదటి బ్యాచ్ శిక్షణా కార్యక్రమాల్లో వ్యవసాయం మరియు మార్కెటింగ్ , సాధారణ పరిపాలన, ఆరోగ్యం, వైద్యం కుటుంబ సంక్షేమం, హోమ్ , పరిశ్రమలు వాణిజ్యం ,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ , ప్లానింగ్ , పంచాయత్ రాజ్ గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ, , జలవనరులు, ఆర్థిక మరియు న్యాయ శాఖల ఉద్యోగులు పాల్గొంటున్నారు. అదే విధంగా రెండో బ్యాచ్ లో దాదాపు 25 శాఖలకు చెందిన ఉద్యోగులకు ఈ నెల 17 నుండి 19 వ తేదీ వరకూ యోగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుచున్నది. ఈ శిక్షణా కార్యక్రమాల ప్రారంభంలో ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ప్రధాన వేదికగా విశాఖపట్నం, లక్ష కేంద్రాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు.

## బిఎలఒ లకు గౌరవవేతనం విడుదల చేసిన ప్రభుత్వం

**విజయవాడ, జూన్ 11, ప్రభాతవార్త :** బిఎల్ఓలకు గౌరవ వేతనం విడుదల చేసిన ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర ఎన్నికల అధికారి వివేక్ యాదవ్‌లకు ఏపి విఆర్ఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు, ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్టీజీఎస్ పనితీరు ప్రశంసనీయం

### - హిమాచల్ ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి ప్రబోధ్ సక్సేనా

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) పనితీరు ఆదర్శప్రాయంగా ఉందని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రబోధ్ సక్సేనా కొనియాడారు. బుధవారం ఆయన సచివాలయంలోని ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించారు. ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్ ఆయనకు సాదర స్వాగతం పలికి ఆర్టీజీఎస్ పనిచేస్తున్న తీరు గురించి వివరించారు. విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు వినూత్న ఆలోచనల నుంచి ఆర్టీజీఎస్ అనే వ్యవస్థ ఏర్పాటు అయిందన్నారు.

## రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలన్నింటికీ సౌర విద్యుత్: మంత్రి అచ్చెన్నాయుడు

**ఏలూరు, జూన్, 11 : ప్రభాతవార్త** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో 35 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన 50 కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్ సిస్టమ్ ను బుధవారం మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ సోలార్ విద్యుత్ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నదన్నారు. సోలార్ విద్యుత్ ను ఏర్పాటుచేసుకుని వారిలో షెడ్యూల్డ్ కులాలు, తెగల వారికి ఉచితంగాను, వెనుకబడిన తరగతుల వారికి అదనపు సబ్సిడీ అందిస్తున్నదన్నారు.

ప్రతీ శాసనసభ్యులు తన పరిధిలో 10 వేల ఇళ్లకు సోలార్ విద్యుత్ అందించేలా లక్ష్యాన్ని నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలోని వ్యవసాయ, అనుబంధ శాఖల కార్యాలయాలు, మార్కెట్ కమిటీలు, రైతుబజార్లకు దశలవారీగా సోలార్ పానెల్స్ ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు. ఏలూరు మార్కెట్ యార్డ్ గుంటూరులోని మిర్చి యార్డ్ లాగా పెద్ద మార్కెట్ యార్డ్ అని, నిమ్మకాయల పంట ఎక్కువగా వస్తుందన్నారు. ఏలూరు మార్కెట్ యార్డ్ లో 35 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన సోలార్ విద్యుత్ కారణంగా ప్రతీ నెలా 60 రూపాయల వరకు విద్యుత్ ఆదా కలుగుతుందన్నారు.

12-6Pg5fV.qxd:12-6Pg5fV.qxd 1/1/02 6:02 AM Page 1



# భర్తని నేనే హత్య చేయించా



## రఘువంశీ హత్యకేసు కీలకమలుపు

## నేరాన్ని అంగీకరించిన సోనమ్


## ప్రియునితో కలిసి కుట్రపన్నినట్లు వెల్లడి

**షిల్లాంగ్,జూన్ 11:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఇండోర్ వ్యాపారవేత్త రాజా రఘువంశీ హత్యకేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. హనీమూన్ కోసం మేఘాలయకు వెళ్లిన భర్తను అతి కిరాతకంగా హత్య చేయించిన కేసులో భార్య సోనమ్ రఘువంశీ తన ప్రమేయాన్ని అంగీకరించిందని మేఘాలయ పోలీసులు బుధవారం వెల్లడించారు. రోజుల తరబడి సాగిన విచారణ అనంతరం ఈ హత్య వెనుక ఉన్న షాకింగ్ కుట్రను సోనమ్ బయటపెట్టినట్లు అధికారులు తెలిపారు. జూన్ 2న ఓ లోయలో రాజా రఘువంశీ మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో లభించింది. ఇండోర్‌కు చెందిన వ్యాపారవేత్త రాజా రఘువంశీ, సోనమ్‌ల వివాహం మే 11న జరిగింది. పెళ్లయిన కొద్ది రోజులకే మే 23న ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల దర్యాప్తు ప్రకారం సోనమ్ తన ప్రియుడు రాజ్ కుష్వాహ్, మరో ముగ్గురు వ్యక్తులు ఆకాశ్ రాజ్‌పుత్, విశాల్ సింగ్ చౌహాన్, ఆనంద్ కుర్మిలతో కలిసి ఈ హత్యకు పక్కా ప్లాన్ వేసింది.రాజ్ కుష్వాహానే ఈ హత్యకు ప్రధాన కుట్రదారుడని పోలీసులు భావిస్తున్నారు. రాజాను వివాహం చేసుకోవడానికి ముందే సోనమ్‌కు రాజ్ కుష్వాహాతో సంబంధం ఉందని, కుటుంబ సభ్యుల ఒత్తిడి కారణంగానే ఆమె రాజాను పెళ్లి చేసుకుందని విచారణలో తేలింది. మే 23న దంపతులిద్దరూ నాంగ్రియాట్‌లోని తమ హోటల్ నుంచి ఉదయాన్నే చెక్‌అవుట్‌చేసి, చిరపుంజిలో ట్రెక్కింగ్‌కు బయలుదేరారు. అయితే, రాజాకు తెలియకుండానే సోనమ్ సహచరులు కూడా సమీపంలోని ఓ హోమ్‌స్టే నుంచి అదే సమయంలో చెక్‌అవుట్ చేసి వారిని అనుసరించారు. దాదాపు తొమ్మిది గంటల పాటు ఈ హత్యకు సంబంధించిన తతంగం నడిచిందని, చివరకు రాజా మృతదేహాన్ని ఓ లోతైనలోయలోకి విసిరేశారని పోలీసులు తెలిపారు. ఘటనా స్థలంనుంచి కత్తి, రెయిన్‌కోట్, రక్తపు మరకలతో కూడిన దుస్తులను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. డిజిటల్ ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్, సాక్షుల వాంగ్మూలాల సహాయంతో పోలీసులు ఈ కుట్రనుఛేదించగలిగారు. భారత్‌లోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాల్లో ఒకటైన మేఘాలయలో హనీమూన్ ముసుగులో జరిగిన ఈ దారుణ హత్య వెనుక రహస్య సంబంధం, నమ్మక ద్రోహం వెలుగులోకిరావడంతో దేశ వ్యాప్తంగా దిగ్భ్రాంతి వ్యక్తమవుతోంది. పోలీసులు కేసును మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## అది ఇష్టంలేని పెళ్లి

### ఒత్తిడితో చేసుకున్నా..పరిస్థితి తీవ్రంగా ఉంటుందన్న సోనమ్

**ఇండోర్, జూన్ 11:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఒక ఘటనలో, హనీమూన్‌కు వెళ్లిన భర్తను అతని భార్యే ప్రియుడితోకలిసి దారుణంగా హత్య చేయించిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. తనకు ఇష్టంలేని వ్యక్తితో వివాహం జరిపిస్తే తీవ్ర పరిణామాలుంటాయని ముందే తన కుటుంబాన్ని హెచ్చరించిన సోనమ్, పెళ్లయిన కొన్నిరోజులకే భర్త రాజా రఘువంశీని మేఘాలయలో హతమార్చినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఈ కేసులో సోనమ్‌తో పాటు ఆమె ప్రియుడు రాజ్ కుష్వాహ్, మరో ముగ్గురు నిందితులుగా ఉన్నారు. ఇండోర్‌కు చెందిన 24 ఏళ్ల సోనమ్, 29 ఏళ్ల రాజా రఘువంశీకి మే 11న వివాహం జరిగింది. అయితే, సోనమ్ అంతకుముందే తమ కుటుంబ వ్యాపార సంస్థలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న రాజ్ కుష్వాహాతో ప్రేమలో ఉందని రాజా అన్న విపిన్ పోలీసులకు ఇచ్చినవాంగ్మూలంలోతెలిపారు. సోనమ్ తనతల్లికి రాజ్‌తోఉన్న సంబంధం గురించి ముందే చెప్పిందని, రాజాను పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదని కూడా తెలిపిందని విపిన్ అన్నారు. ఒత్తిడికి తలొగ్గి రాజాను పెళ్లిచేసుకోవడానికి సోనమ్ అంగీకరించినప్పటికీ, తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించింది. ఆ వ్యక్తిని నేనేం చేస్తానో మీరే చూస్తారు. మీరందరూ పర్యవసానాలు అనుభవించాల్సి వస్తుంది అని ఆమె అన్నట్లు విపిన్ చెప్పారు.



# అమెరికా అధ్యక్షుడు సహా మంత్రులను కూడా మట్టుబెడతాం!

### అల్‌ఖైదా అరేబియన్ పెనిన్సులా చీఫ్ అల్ అవ్లాకీ వీడియో హెచ్చరికలు

**సనా(యెమెన్) ,జూన్ 11:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను హతమారుస్తామంటూ అల్ ఖైదా అనుబంధ సంస్థ అరేబియన్ పెనిన్సులా హెచ్చరించింది. ట్రంప్ తో పాటు ఎలాన్ మస్క్, అమెరికా మంత్రులనూ వదిలిపెట్టబోమని చెప్పింది. ఈ మేరకు అరేబియన్ పెనున్సులా చీఫ్ సాద్ బిన్ అతేఫ్ అల్ అవ్లాకీ ఓ వీడియో విడుదల చేశాడు. గాజాలో ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా ట్రంప్ సహా అతడి మంత్రులను, వైట్ హౌస్ సిబ్బందిని అంతమొందిస్తామని చెప్పాడు. ఈ ప్రతీకారం ప్రపంచంలోని ముస్లింలందరిదీనని అన్నాడు. ఏ దేశానికి చెందిన వారైనా, ఏ వర్గానికి చెందిన వారైనా సరే మహమ్మద్‌ను ప్రవక్తగా నమ్మే వారందరికీ ప్రతీకారం తీర్చుకోవాలంటూ పిలుపునిచ్చాడు.

ఈ సందర్భంగా ఒక్క అమెరికాలోనే 4.5 మిలియన్ల మంది ముస్లింలు ఉన్నారని సాద్ బిన్ గుర్తుచేశాడు. అల్‌ఖైదాలో అరేబియా పెనిన్సులా విభాగమే ప్రస్తుతం అత్యంత చురుగ్గా పనిచేస్తోంది. యెమెన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ ఉగ్రసంస్థ గతంలో ప్రమాదకర దాడులు నిర్వహించింది. బిన్ లాడెన్ మరణం తర్వాత అత్యంత ప్రమాదకర గ్రూపుగా అవతరించింది. 2024 మార్చిలో అరేబియన్ పెనిన్సులా అధిపతిగా సాద్ బిన్ బాధ్యతలు చేపట్టాడు.

# నా వ్యాఖ్యలు హద్దులు దాటాయి!

### ట్రంప్‌పై తన వ్యాఖ్యలకు మస్క్ పశ్చాత్తాపం

**వాషింగ్టన్, జూన్ 11 :** ప్రముఖ బిలియనీర్, వ్యాపారవేత్త ఎలాన్ మస్క్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై తాను చేసిన కొన్ని సోషల్ మీడియా పోస్టుల పట్ల విచారం వ్యక్తం చేశారు. ఇరువురి మధ్య ఆన్‌లైన్‌లో తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం జరిగిన కొద్ది రోజులకే మస్క్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. గత వారం ట్రంప్‌పై తాను చేసిన వ్యాఖ్యలు హద్దు మీరాయని మస్క్ అంగీకరించారు. గత వారం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురించి నేను చేసిన కొన్ని పోస్టుల పట్ల విచారిస్తు న్నాను. అవి హద్దు మీరాయి" అని మస్క్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పేర్కొన్నారు. రోజుల తరబడి సాగిన బహిరంగ వాగ్వాదం తర్వాత ఉద్రిక్తతలను తగ్గించే ప్రయత్నంగా మస్క్ ప్రకటన ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ వివాదం ఓ ప్రధాన ప్రభుత్వ వ్యయ ప్రతిపాదన బిల్లుపై మస్క్ చేసిన విమర్శలతో ప్రారంభమైంది.

# ప్రధానిమోడీని కలవాలంటే ఆర్టీపిసిఆర్ పరీక్షలు తప్పనిసరి


## సర్క్యులర్ జారీచేసిన పిఎంఒ అధికారులు

### రోజురోజుకూ పెరుగుతున్న కరోనా కేసులు

### 7121 మందికి నిర్ధారణ, 74 మంది మృతి

**న్యూఢిల్లీ, జూన్ 11:** దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి మరోసారి ఆందోళన కలిగిస్తోంది. పాజిటివ్ కేసుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపిసిఆర్ పరీక్ష చేయించుకోవాలని ప్రధానమంత్రి కార్యాలయం ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. తాజాగా నమోదవుతున్న కేసులతో దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 7 వేలు దాటింది. బుధవారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 306 కొత్త కరోనా కేసులు వెలుగుచూశాయి. దీంతో ప్రస్తుతం చికిత్స పొందుతున్నవారి సంఖ్య 7,121కి చేరింది. ఇప్పటివరకు దేశంలో కొవిడ్ కారణంగా మరణించిన వారి సంఖ్య 74కు పెరిగింది. ఈ పరిస్థితుల దృష్ట్యా, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, కొవిడ్ నిబంధనలు పాటించాలని ఆరోగ్య శాఖ సూచించింది.

ముఖ్యంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సమావేశమయ్యే కేంద్ర మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఇతర ముఖ్యమైన వ్యక్తులు తప్పనిసరిగా ఆర్టీపిసిఆర్ పరీక్ష చేయించుకోవాలని పిఎంఒ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను కూడా పిఎంఒ అధికారులు చేస్తున్నారని సమాచారం.



దేశవ్యాప్తంగా నమోదైన మొత్తం 7,121 యాక్టివ్ కేసుల్లో కేరళలో అత్యధికంగా 2,223 కేసులు ఉన్నాయి. ఆ తర్వాత స్థానాల్లో గుజరాత్ 1,223, ఢిల్లీ 757, పశ్చిమ బెంగాల్ 747, మహారాష్ట్ర 615, కర్ణాటక 459 రాష్ట్రాలు నిలిచాయి. ఆంధ్రప్రదేశ్‌లో 72 యాక్టివ్ కేసులు ఉండగా, తెలంగాణలో 11 కేసులు నమోదయ్యాయి. ఉత్తర ప్రదేశ్‌లో 229, తమిళనాడులో 204, రాజస్థాన్‌లో 138, హర్యానాలో 125, మధ్యప్రదేశ్‌లో 65, ఛత్తీస్‌గఢ్‌లో 48, బీహార్‌లో 47, ఒడిశాలో 41, సిక్కిం, పంజాబ్‌లలో ఒక్కో రాష్ట్రంలో 33 చొప్పున కేసులు ఉన్నాయి. పుదుచ్చేరి, ఝార్ఖండ్‌లలో చెరో 10, జమ్ము కశ్మీర్‌లో 9, అసోం, గోవాలలో 6 చొప్పున, చండీగఢ్, ఉత్తరాఖండ్‌లలో 3 చొప్పున, హిమాచల్ ప్రదేశ్‌లో 2, మణిపుర్, త్రిపుర రాష్ట్రాల్లో ఒక్కో కేసు చొప్పున నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

# సోషల్‌మీడియాలో ఆర్సీబి అతివల్లే ఈ అనర్థం

### చిన్నస్వామిస్టేడియం తొక్కిసలాటపై హైకోర్టులో సర్కారు వాదన

**బెంగళూరు,జూన్ 11 :** ఐపీఎల్ విజేతగా నిలిచిన ఆర్సీబీ జట్టు విజయోత్సవ ర్యాలీ సందర్భంగా చిన్నస్వామి స్టేడియంవద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై కర్ణాటక హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా కర్ణాటక ప్రభుత్వం ఆర్సీబీ యాజమాన్యం పైనా, బీసీసీఐ పైనా తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించింది. విజయోత్సవ కార్యక్రమానికి నిర్వాహకులు ఎలాంటి ముందస్తు అనుమతులు పొందలేదని, కేవలం సమాచారం మాత్రమే ఇచ్చారని ప్రభుత్వం కోర్టుకు నివేదించింది. అంతేకాకుండా, ఆర్సీబీ జట్టు తమ సామాజిక మాధ్యమ ఖాతాలద్వారా ఈవెంట్‌కు విపరీతమైన ప్రచారం కల్పించడం వల్లే ఈ విషాదం చోటుచేసుకుందని ప్రభుత్వం వాదించింది. ఈతొక్కిసలాట ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదుచేసి, ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సోసలేతో పాటు మరో ముగ్గురిని అరెస్టు చేసారని వివరించింది. తమ అరెస్టును సవాలు చేస్తూ వారు కర్ణాటకహైకోర్టులో పిటిషన్లు దాఖలుచేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్ జడ్జి ధర్మాసనం ముందు కర్ణాటక ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ శశికిరణ్ శెట్టి తమవాదనలు వినిపించారు. విజయోత్సవ ర్యాలీ నిర్వహణ కోసం వారు ముందుగా ఎటువంటి అనుమతులు తీసుకోలేదు. కేవలం ప్రభుత్వానికి సమాచారం మాత్రమే అందించారు. జూన్ 3వ తేదీన ఫైనల్ మ్యాచ్ జరగడానికి కేవలం గంట ముందు కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం నుంచి ఒక లేఖ అందింది. అందులో పరేడ్‌కు అనుమతి ఇవ్వాలన్న అభ్యర్థన ఏమీ లేదు. కేవలం ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మాత్రమే తెలిపారు. ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని అడ్వొకేట్ జనరల్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా ఈ విక్టరీ పరేడ్ గురించి ఆర్సీబీ జట్టు అర్ధరాత్రినుంచే సామాజికమాధ్యమాల్లో ప్రచారం చేసింది. టికెట్లు లేదా ప్రవేశానికి సంబంధించిన సరైన సమాచారం ఇవ్వకుండానే అభిమానులందరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చింది. దీని ఫలితంగానే సుమారు 3.5 లక్షల నుంచి 4 లక్షల మంది అభిమానులు స్టేడియం గేట్ల వద్దకు పోటెత్తారని ప్రభుత్వ తరఫు న్యాయవాది వివరించారు.మైదానం వద్ద భద్రత, గేట్ల నిర్వహణ, టికెట్ల జారీ వంటి అంశాలకు సంబంధించి ఆర్సీబీ మరియు బిసిసిఐమధ్య ఒప్పందం ఉంది. కాబట్టి, ఈ ఘటనకు బీసీసీఐ కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఈవెంట్ సమయంలో కనీస ఏర్పాట్లు కూడా సరిగా లేవు. సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదని కర్ణాటక ప్రభుత్వం కోర్టులో ఆరోపించింది.

# ఏకాదశిరోజున బీర్లు దానంచేసిన ఏడుగురి అరెస్టు!

**జైపూర్,జూన్ 11:** రాజస్థాన్‌లో ఏడుగురు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను అరెస్టు చేశారు. వాళ్లు నడి రోడ్డుపై బీర్లు పంపిణీచేశారు. ఇటీవల ఏకాదశి రోజున జైపూర్ నగరంలోబాటసారులకు, బైక్‌పై వెళ్తున్న వాళ్లకు, ఆటోడ్రైవర్లకు బీరు పోసి తాగమన్నారు. హిందువులు పవిత్రంగా భావించే రోజున ఈ ఘటన జరిగింది. దీనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను పట్టుకున్నారు. ఇన్‌ఫ్లుయెన్సర్ లప్పూ సచిన్ అలియాస్ సచిన్ సింగ్.. బీరును గ్లాసులో పోసి పంచాడు. అతనితో పాటు మరో ఆరు మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే ఇదంతా వీడియో తీశారు. దీంతో పోలీసులు ఏడుగురు ఇన్‌ఫ్లుయెన్సర్లను అరెస్టు చేశారు. వాళ్లు ఇచ్చిన ఆల్కాహాల్ పార్టీపై అనేక మంది విస్మయం వ్యక్తం చేశారు. బీరు దానానికి చెందిన విషయాన్ని ఓ వ్యక్తి జైపూర్ పోలీసులకు తెలియజేశాడు. మతపరమైన మనోభావాలను దెబ్బతీయాలన్న ఉద్దేశంతో వీడియోను తీయలేదని వాళ్లు పేర్కొన్నారు. సోషల్ మీడియా ఫాలోవర్లను పెంచుకునేందుకు ఆ వీడియోను తీసినట్లు చెప్పారు.




12-06Pg6exHMNWJQE.qxd OK:12-06Pg6exHMNWJQE.qxd 1/1/02 6:32 AM Page 1



# బిఎస్సీ నర్సింగ్ కోర్సులో అడ్మిషన్లకు ఎపిఎన్ సెట్2025 నిర్వహణ

**- ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ - జూలై 6న ఎపిఎన్ సెట్2025 ప్రవేశ పరీక్ష**



మీడియా సమావేశంలోవిశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్, రిజిస్ట్రార్ రాధికారెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సీహెచ్.శ్రీనివాసరావు

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచవ్యాప్తంగా నర్సింగ్ కు మంచి ఉపాధి అవకాశాలు, ఆదరణ ఉన్నాయని నర్సింగ్ కోర్సు చేసేవారికి ఇదొక మంచి అవకాశమని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ తెలియజేశారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజా..న విశ్వ విద్యాలయం ఆవరణలో ఉదయం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ నేను 12 వ వైస్ చాన్స్ లర్ గా డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజా..న విశ్వ విద్యాలయం కు వచ్చానన్నారు. బీఎస్సీ నర్సింగ్ కోర్సు లో అడ్మిషన్లకు ప్రత్యేక ఎంట్రన్స్ పరీక్ష (తిశివిదినిగి 2025) నిర్వహించాలని ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ తెలియజేసిందని అందుకు అనుగుణంగా మే 27, 2025 న నోటిపికేషన్ విడుదల చేసామన్నారు. జూలై 6, 2025 ఏపీఎన్ సెట్ - 2025 ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. బీఎస్సీ నర్సింగ్ కోర్సులో 202526 సంవత్సరం ప్రవేశాలకుగాను డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ధరఖాస్తులను 28. 05. 2025 నుండి 20.06.2025 వరకు స్వీకరిస్తున్నామన్నారు. చివరి రోజు 20.06. 2025 న ఆన్ లైన్ ధరఖాస్తులను సాయంత్రం 6 గంటల వరకు స్వీకరిస్తామన్నారు. గతంలో ఈఏపీఎమ్ సెట్ (నితిశిదినిగి) ఫలితాల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరిగేదన్నారు. రాష్ట్రంలో 13,710 నర్సింగ్ సీట్లు ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఉన్నాయన్నారు. ఇప్పటికే 5 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని, మున్ముందు ఇవి 15000 వరకు పెరుగుతాయని ఆశిస్తున్నామన్నారు. జూలై 1 న బీసీ రాయ్ దినోత్సవం సందర్భంగా పాటించే జాతీయ డాక్టర్ల దినోత్సవం నాడు పది మంది ఉత్తమ సేవలు అందించిన డాక్టర్లకు అవార్డులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా వస్తారన్నారు. యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాధికా రెడ్డి మాట్లాడుతూ నర్సింగ్ కు ప్రత్యేక ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో నర్సుల కొరత మనకు చాలా ఉందని,

ఇక్కడ నర్సింగ్ కోర్సు చేసి చాలామంది విదేశాల్లో ఉన్న డిమాండ్ దృష్ట్యా అక్కడ పనిచేయడానికి ముఖ్యంగా మిడిల్ ఈస్ట్ దేశాలకు, జర్మనీ దేశాలకు వెళ్లుతున్నారన్నారు. సంవత్సరానికి 3 లక్షల వరకు ఆదాయం వీరికి వస్తుందన్నారు. నర్సింగ్ లో ఇతర దేశాల్లో అధిక జీతాలకు మన విద్యార్థులు పని చేస్తున్నారన్నారు.. ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో ఇతర దేశాల భాషలు కూడా నేర్పిస్తున్నారన్నారు. నర్సింగ్ సెట్ లో 100 మార్కులకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఇంగ్లీషు, నర్సింగ్ ఆప్టిట్యూడ్ టెస్ట్, బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్ సబ్జెక్టులుగా ఎంట్రన్స్ పరీక్ష ఉంటుందన్నారు. ఇతర రాష్ట్రాల వారు కూడా దరఖాస్తు చేస్తారు కనుక 15 వేల వరకు అప్లికేషన్స్ వస్తాయన్నారు.

# 71 వేల మందికి నేడు స్పౌజ్ పింఛన్ల పంపిణీ

**- రూ.29.80 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం**

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా 71,340 మందికి కూటమి ప్రభుత్వం కొత్తగా స్పౌజ్ పింఛన్లు మంజూరు చేసింది. కుటుంబంలో పింఛను అందే భర్త చనిపోయిన తర్వాత ఆయన మరణ ధృవీకరణ పత్రం సమర్పించిన వెంటనే భార్యకు కొత్తగా పింఛను మంజూరు అయ్యే విధానాన్ని సర్కారు తీసుకువచ్చింది. దీనికి స్పౌజ్ కేటగిరీగా నామకరణం చేసింది. 2023 డిసెంబరు నుంచి ఈ కేటగిరీ కింద 71,340 మంది అర్హులున్నట్లు గుర్తించింది. వారికి ఈ నెల 12న నెలకు రూ.4వేల చొప్పున పింఛను అందించాలని నిర్ణయించినట్లు జూన్ నెలకు సంబంధించి రూ.28.60 కోటుల విడుదల చేసింది. 12న ఆయా లబ్ధిదారుల ఇంటికి గ్రామ,వార్డు, సచివాలయ సిబ్బంది వెళ్ళి నగదు అందించనున్నారు.

# యోగా పాటల పోటీలు, ఉత్తమ పాటకు రూ.లక్ష నగదు బహుమతి

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** యోగంధ్ర కార్యక్రమాల్లో భాగంగా యోగా పాటల పోటీలు నిర్వహించడానికి ప్రభుత్వ ఆయుష్ శాఖ ఏర్పాట్లు చేస్తోందని ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ టి. కృష్ణ బాబు గారు తెలియజేశారు. తెలుగు, ఇంగ్లీష్ మరియు హిందీ భాషలలో ఈ పాటలు పోటీలు నిర్వహిస్తారు. ఒకే దాత్రి,ఒకే ఆరోగ్యం,యోగా జీవన మార్గం, యోగాంధ్ర ప్రచారం అంశాలుగా ఈ పాటు రచించాల్సి ఉంటుంది.ఈ మూడు అంశాల్లో దేనికిదానిని ప్రత్యేకంగా తీసుకోవాల్సి ఉంటుంది.ఉత్తమ పాటకు ప్రభుత్వం నుండి లక్ష రూపాయల నగదు బహుమతి అందిస్తారు. ఔత్సాహిక గాయకులు తమ పాటలను యోగాంధ్ర వెబ్సైట్లో 15 జూన్ తేదీ లోపు అప్లోడ్ చేయవలెనని వారు తెలిపారు.

# తిరుమల సమాచారం

## యేడాదంతా స్వర్ణకవచంలోనే మలయప్ప ఉత్సవర్లు - ముగిసిన జ్యేష్టాభిషేకాలు



**తిరుమల, జూన్ 11ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామి ఉత్సవర్లు అరిగిపోకుండా జరిపించే జ్యేష్టాభిషేకాలు బుధవారం మధ్యాహ్నం వేడుకగా ముగిశాయి. చివరగా ఉత్సవర్లకు అలంకరించిన ముత్యపుకవచాన్ని తొలగించి స్వర్ణ కవచాలను తొడిగారు. ఏడాదిపూర్తిగా ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామి బంగారుకవచంలోనే సేవల్లో స్నపన తిరుమంజనాలు,నిత్యకైంకర్యాలు అందుకుంటారు. అభిదేయక అభిషేకం చివరిరోజు బుధవారం ఉదయం ఆలయంనుండి ఉత్సవమూర్తులను సంపంగిప్రాకారంలోని కల్యాణవేదిక ప్రాకారానికి వేంచేపు చేశారు. అక్కడ వేదపారాయణదారులు, అర్చకులు శాస్త్రోక్తంగా మహాశాంతిహోమం నిర్వహించారు. పాలు,పెరుగు, తేనె,చందనం, కొబ్బరిజలంతో అభిషేకించారు. అనంతరం స్వర్ణకవచాలకు ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు. సాయంత్రం సహస్రదీపాలంకారసేవలోనూ, మాఢవీధుల్లో ఊరేగింపులో శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి బంగారుకవచంలోనే భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో కల్యాణోత్సవం, ఊంజల్సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం రద్దయ్యాయి. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయర్స్వామి, చిన్నజీయర్స్వామి, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, బోర్డుసభ్యురాలు సుచిత్ర ఎల్ల, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్, ఆలయ అర్చకులు, అధికారులు, గృహస్థభక్తులు పాల్గొన్నారు.

## ఏడుకొండలవాడికి వార్షిక బ్రహ్మోత్సవాలే!

**- సెప్టెంబర్ 16నుండి మాడవీధుల్లో వాహనసేవలు**

**తిరుమల,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలు మాత్రమే జరగనున్నాయి. ప్రతి మూడేళ్ళకోసారి అధికమాసం సందర్భంలో రెండు సార్లు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 16నుండి 24వతేదీ వరకు జరిపించేలా టిటిడి నిర్ణయించింది. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, అలంకరణలు, భక్తులకు సకల సౌకర్యాల కల్పన పనులు రెండు నెలలు ముందు మొదలవుతాయి. ఏడుకొండలస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు జరుగుతుంటాయి. వీటిల్లో సంవత్సరానికోసారి జరిగే తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత వుంది. సాక్షాత్తు బ్రహ్మదేవుడే కలియుగానికి విచ్చేసి దేవదేవునికి ఉత్సవాలు నిర్వహిస్తాడని ప్రతీతి. భక్తులు కూడా లక్షలాదిమంది ఈ తొమ్మిదిరోజులు తిరుమలలోనే వుండి తమ ఇష్టదైవం వాహనసేవల్లో పాల్గొంటూ ముక్తికోసం తపిస్తుంటారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రుల దర్శనాలు రద్దుచేస్తారు. సెప్టెంబర్ 15వతేదీ సాయంత్రం అంకురార్పణ, 16వతేదీ సాయంత్రం ధ్వజారోహణం జరుగుతుంది. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు నిర్వహిస్తారు. తొలివాహనసేవగా సెప్టెంబర్ 16వతేదీ రాత్రి పెద్దశేషవాహన సేవ మొదలవుతుంది. ఐదవరోజు సెప్టెంబర్ 20నరాత్రి గరుడవాహనసేవ అత్యంత విశేషమైనది. సెప్టెంబర్ 23న ఉదయం రథోత్సవం, 24వతేదీ చక్రస్నాన మహోత్సవం ఉంటుంది. బ్రహ్మోత్సవాల సమయంలో ఆ తొమ్మిదిరోజులు అన్ని సేవలు కూడా రద్దవుతాయి.

## శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లకు మరింత డిమాండ్!

**- ఉదయం నుండే క్యూలైన్లలో బారులు**

**తిరుమల, జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడ వేంకటేశా... ఆపదమొక్కులవాడా గోవింద నామంతో ఎక్కడా ఎలాంటి సిఫార్సులు లేకుండా ఆ వేంకటేశ్వరస్వామిని మరింత దగ్గరగా వీక్షించే భాగ్యం కలిగే శ్రీవాణిబ్రేక్ దర్శనాల టిక్కెట్ల కోసం భక్తులనుండి డిమాండ్ విపరీతంగా ఉంది. ఆన్లైన్లో మూడునెలల ముందే జారీచేసిన టిక్కెట్లుగాక భక్తుల సౌలభ్యం కోసం ఆఫ్లైన్లో జారీచేస్తున్న వెయ్యి టిక్కెట్లులో 200 టిక్కెట్లు విమానాశ్రయం, 800టిక్కెట్లు తిరుమలలోని అదనపు ఇఒ కార్యాలయం వద్ద ప్రతిరోజూ భక్తులు రద్దీ కనిపిస్తుంది. ఈ దర్శన టిక్కెట్లకోసం 10వేల రూపాయలు ట్రస్ట్కు, 500 రూపాయలు బ్రేక్ దర్శనానికి రోజువారీగా జారీచేస్తారు. భక్తులకోసం సౌకర్యాలు మెరుగుపడినా ఈ టిక్కెట్లకోసం కూడా క్యూలైన్ బారులుతీరుతున్నారు. వేసవిసెలవుల్లో శ్రీవాణిబ్రేక్ దర్శనాలు టిక్కెట్లు కోసం తెలుగురాష్ట్రాల యాత్రికులేగాక కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర,కేరళ రాష్ట్రాల భక్తులు కూడా ఆసక్తిచూపుతున్నారు. ఈ టిక్కెట్లు అందుకున్న భక్తులను మరుసటిరోజు ఉదయం 10గంటలకు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ మీదుగా ఆనందనిలయంలో కొలువైన స్వామివారి దగ్గరగా (కులశేఖరపడి)వరకు అనుమతించి ప్రశాంతంగా దర్శించుకునే వెసలూబాటు కల్పిస్తారు. ఉదయం 8గంటల నుండి భక్తులు క్యూలైన్లోనికి చేరుకుంటున్నారు. మధ్యతరగతి యాత్రికులేగాక డబ్బున్న ధనవంతులు కూడా శ్రీవాణి బ్రేక్ దర్శనాలపైనే సుముఖత చూపుతున్నారు.

శ్రీవాణిట్రస్ట్ద్వారా సనాతన హిందూ ధర్మాన్ని మరింత విస్తృతంగా జనబాహుళ్యంలోనికి తీసుకెళ్ళడం, ఆలయాల నిర్మాణాలు, మరమ్మతులు, ధూపదీపనైవే ద్యా లకు నిధులు విడుదల జరుగుతుంది. శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు కూడా పార దర్శకంగా ఉండేలా ప్రతి భక్తుడు తమ ఆదార్ కార్డుతో చేరుకుని టిక్కెట్లు అందుకోవాల్సి ఉంది.

# పేద పిల్లలకు సన్న బియ్యంతో భోజనం

**- పక్కదారి పట్టకుండా సంచులపై క్యూ ఆర్ కోడ్**

**విజయవాడ,జూన్ 11,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలు,కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు,సంక్షేమ వసతి గృహాల్లోని విధ్యార్థులకు రుచికరమైన భోజనం అందించేందుకు ప్రభుత్వం సన్నబియ్యం సరఫరా చేస్తోంది. రాష్ట్రంలో మొదటిసారిగా 2025-26 విద్యా సంవత్సరం నుంచి పేద పిల్లలకు సన్న బియ్యంతో భోజనం వడ్డించనున్నారు. ఈ నెల 12న బడుల్లో సన్న బియ్యం అందచేత కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభిస్తారు. బియ్యాన్ని 25 కేజీల సంచిలో ప్యాకింగ్ చేసి పంపిణీ చేస్తారు. బస్తాపై రాజకీయ నేతల చిత్రాలు లేకుండా ఇద్దరు చిన్నారుల ఫొటో,పాఠశాల,దానిపై జాతీయ జెండా ఎగురుతున్నట్లు చిత్రం,ప్రభుత్వ లోగోను ముద్రించారు. ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, బడి బయట పిల్లల కోసం నిర్వహించే వసతి గృహాలకు సకాలంలో బియ్యం సరఫరా చేసే భాధ్యతలను మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ బి. శ్రీనివాసరావు పర్యవేక్షిస్తున్నారు. ఈ బియ్యంలో మైక్రోన్యూట్రియంటుల సమృద్ధిగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. బియ్యం పక్కదారి పట్టకుండా పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. బియ్యం నాణ్యతపై ప్రధానోపాధ్యాయుల నుంచి స్టార్ రేటింగ్ రూపంలో అభిప్రాయం స్వీకరిస్తారు. మండలస్థాయి గిడ్డంగుల నుంచి నేరుగా బడులకు చేరవేస్తారు. ప్రతి బస్తాపైన క్యూ ఆర్ కోడ్ ఉంటుంది. స్టాక్ తీసుకున్నప్పుడు ప్రధానోపాధ్యాయులు కోడ్ స్కాన్ చేయాల్సి ఉంటుంది. ఏ బస్తాను ఎక్కడ వినియోగించాలన్న వివరాలు మధ్యాహ్న భోజన పథకం డైరెక్టరేట్లో ఉంటాయి.

# రెరాలో రిజిస్టర్ కాని ప్లాట్లు, అపార్ట్మెంట్లు కొనుగోలు చేయొద్దు: ఛైర్పర్సన్ సురేష్కుమార్

**విజయవాడ జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రెరాలో రిజిస్టర్ కాని ప్లాట్లు ,అపార్ట్మెంట్లు కొనుగోలు చేయొద్దని ఎపి రెరా ఛైర్పర్సన్ సురేష్కుమార్ హెచ్చరించారు.రియల్ ఎస్టేట్ సంస్థలు బిల్డర్లు, ప్రమోటర్స్ డెవలపర్లు, ఇలా రియల్ ఎస్టేట్ పేరుతో కస్టమర్లను ఆకట్టుకుంటున్నారు. ప్రీ లాంచ్ పేరుతో కస్టమర్లను తమ బుట్టలో వేసుకుని క్యాష్ చేసుకుంటున్నారు. అయితే మీరు ప్లాట్ కొంటున్నారా? అపార్ట్మెంట్ ప్లాట్ కొనుగోలు చేస్తున్నారా? అయితే ఇది మీకోసమే! ఎందుకంటే ఏపీ రెరాలో రిజిస్టర్ కాని ప్లాట్లు అపార్ట్మెంట్లు కొనుగోలు చేయవద్దని సూచించారు ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ ఛైర్పర్సన సురేష్ కుమార్. ఏపీ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ లో నమోదు చేసుకోకుండా కస్టమర్ల వద్ద డిపాజిట్లు తీసుకోవడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. ప్రీ లాంచ్ పేరుతో కొనుగోలుదారుల నుంచి కొంతమంది డెవలపర్లు ప్రమోటర్ల బిల్డర్లు డిపాజిట్లు సేకరణ మా దృష్టికి వచ్చింది .అయితే రేరా ఆమోదంపొందక ముందే డిపాజిట్లు సేకరిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

బిల్డర్స్ ప్రమోటర్స్ డెవలపర్లు, ఎలాంటి ప్రకటనలు, మార్కెటింగ్ బుకింగ్ వంటివి చేయకూడదు. ప్రాజెక్టులలో జాప్యాలు, నిర్మాణ నాణ్యత సమ స్యలపై కొనుగోలు దారులు రేరాను సంప్ర దింవచ్చునని సురేష్కుమార్ తెలిపారు.

# సచివాలయం నుంచి పురపాలన కమిషనర్లుగా డిప్యుటేషన్పై నలుగురు అధికారులు

**- ఇతర ప్రభుత్వ శాఖల నుండి మరో ఆరుగురు**

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సచివాలయం లోని సాధారణ పరిపాలనా శాఖ నుంచి నలుగురు వ్యవసాయ,పశుసంవర్ధక, సహకార,ఇతర శాఖల్లో వివిధ హోదాల్లో పని చేస్తున్న మరో ఆరుగురు అధికారులను డిప్యుటేషన్పై పురపాలక సంఘాల కమీషనర్లుగా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మరో వైపు వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగుల బదిలీల్లో భాగంగా పురపాలక శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా 27 మంది కమీషనర్లకు బదిలీ, పోస్టింగ్లు ఇచ్చారు.డిప్యుటేషన్ నియామకాలు. సాధారణ/పరిపాలన శాఖ సెక్షన్ ఆఫీసర్ షేక్ నజీర్ను తాడిగడప పురపాలక కమీషనర్గా నియమించారు. అక్కడి కమీషనర్ పి.భవానీ ప్రసాద్ను రాష్ట్ర పురపాలక శాఖ కమీషన్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని చెప్పారు. మరో సెక్షన్ ఆఫీసర్ కోన శ్రీనివాస్ను కాకినాడ నగరపాలక సంస్థలో ఖాళీగా ఉన్న ఉపకమీషనర్ పోస్ట్లో నియమించారు.జీఏడీలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ టి.రవిని ఆముదాలవలస పురపాలక సంఘ కమీషనర్గా నియమించారు. అక్కడి కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ ఉద్యోగ విరమణ చేయడంతో ఆ స్థానం ఖాళీ అయ్యింది.జీఏడీ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ జి.వెంకటేశ్వర్లును దాచేపల్లి నగర పంచాయితీ కమీషనర్గా నియమించారు.వర్క్స్,ఎకౌంట్స్ డైరెక్టర్ కార్యాలయంలో స్పెషల్ గ్రేడ్-1 డీఏవో సి.రవిచంద్రారెడ్డిని ప్రొద్దుటూరు పురపాలక సంఘ కమీషనర్గా నియమించారు. అక్కడి కమీషనర్ మల్లికార్జునను హిందూపురం పురపాలక సంఘానికి బదిలీ చేశారు.కేంద్ర వ్య,నియంత్రణ జనరల్ ఎకౌంట్స్ శాఖ ఎకౌంట్స్ ఆఫీసర్ వి.నిర్మల కుమార్ను ఖాళీగా ఉన్న అమలాపురం కమీషనర్గా నియమించారు.వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు కె.చక్రవర్తిని మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ)లో అనకాపల్లి జోనల్ కమీషనర్గా నియమించారు. జిల్లా కో-ఆపరేటివ్ ఆడిట్ ఆఫీసర్ బి.సన్యాసి నాయుడ్ని జీవీఎంసీ ప్రాజెక్ట్ ఆఫీసర్గా నియమించారు. యువజన, పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల శాఖ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ పి.కృష్ణమోహనరెడ్డిని కదిరి పురపాలక కమీషనర్గా నియమించారు. అక్కడి కమీషనర్ డేనియల్ జోసెఫ్ పురపాలక శాఖ కమీషనర్ కార్యాలయంలో రిపోర్ట్ చేయనున్నారు.

పశుసంవర్ధక శాఖలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ఎస్.జయరాంను సాలూరు పురపాలక కమీషనర్గా నియమించారు. అక్కడి కమీషనర్ తులసీ వెంకటకృష్ణను జగ్గయ్యపేటకు బదిలీ చేశారు.

# తల్లికి వందనం పథకం అమలుపై మంత్రి సవిత హర్షం

**విజయవాడ జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** సూపర్సిక్స్లో మరో ఎన్నికల హామీని నెర వేర్చుతున్న సీఎం చంద్రబాబుకు మంత్రిసవిత ధన్యవాదాలు. ఇంట్లో ఎందరు పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం వర్తింపు. తల్లుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా రూ. 8745 కోట్ల నగదు జమ. త్వరలో అన్నదాత సుఖీభవ పథకం అమలు. జగన్ మాదిరిగా హామీలిచ్చి పారిపోయే నైజం సీఎం చంద్రబాబుది కాదు. మాట మీద నిలబడే వ్యక్తిత్వం సీఎం చంద్ర బాబుది. అన్నీ హామీలను నెరవేర్చి తీరుతాం. ప్రజల నమ్మకం నిలబెట్టుకునేలా సీఎం చంద్రబాబు పాలన.

# మీడియా, ఆరోగ్య సంస్థలకు సిఆర్డీఎ అవకాశం

**- అమరావతిలో కార్యకలాపాల ప్రారంభానికి ఆసక్తి వ్యక్తీకరణకు పిలుపు**

**విజయవాడ, జూన్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతికి వివిధ సంస్థలను రప్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. వీటికి భూములు కేటాయించడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుకావడంతో పాటు నగరంలో ఆర్థిక కార్యకలాపాలు కూడ పుంజుకుంటాయని భావిస్తోంది.ఇందులో భాగంగా అమరావతిలో మీడియా రంగంలో ప్రముఖ సంస్థల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ (ఈవోఐ)ను సీఆర్డీఏ ఆహ్వానించింది. ఫిల్మ్,టీవీ ప్రొడక్షన్ కంపెనీలు, మీడియా రంగంలో శిక్షణ ఇచ్చే,డిజిటల్ మీడియా సంస్థలు రాజధానిలో తమ కార్యకలాపాల నిర్వహణకు గాను బిడ్లను పిలిచింది.ఆరోగ్య సంబంధిత కార్యకలాపాలు నిర్వహించే ప్రముఖ సంస్థల నుంచి కూడ సీఆర్డీఏ ఆసక్తి వ్యక్తీకరణను ఆహ్వానించింది.

సమీకృత ఆరోగ్య రక్షణ సేవలు అందించే సంస్థలు,వైద్య కళాశాలలు, బయోటిక్ కంపెనీలు, వెల్నెస్ సెంటరుల తమ వ్యాపార కార్య కలాపాలను అమరావతిలో నిర్వహించుకునేందుకు బిడ్లను పిలిచారు.

# ఎన్టీఆర్ జిల్లాలో ఘనంగా ఏరువాక వేడుక

**విజయవాడ.జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయ ప్రధానమైన మన ఎన్ టి ఆర్ జిల్లా లో తొలకరిలో తొలిగా మరీ ముఖ్యంగా దుక్కికి శ్రీకారం చుట్టే ఎంతో ముఖ్యమైన ఏరు వాక పౌర్ణమి" పండుగను ఈ రోజు జిల్లా కలెక్టరు డాక్టర్ జి. లక్ష్మీశ ఆధ్వర్యములో ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామంలో అన్నదాతల మధ్య ఎంతో ఉత్సాహంగా, ఘనముగా, సాంప్రదాయబద్ధంగా జరపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ సౌభాగ్యానికి, ఆరోగ్య భాగ్యానికి పునాదిరాళ్ళు ఆరుగాలం శ్రమించే రైతన్నలు. అలాంటి రైతు కష్టమే మన కడుపులు నింపుతోంది. రైతులు ఎప్పటి కప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుంటూ, పశువుల ఎరువు లేదా పచ్చిరొట్ట ఎరువుల వాడకం ద్వారా నేల తల్లియొక్క ఉత్పత్తి సామర్ధ్యాన్ని పదిల పరచుకుంటూ, భూసార పరీక్షానుసారం అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడుకుంటూ మరియు పురుగు మందులు వాడకంలో విచక్షణ పాటిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ , ఆరోగ్యకరమైన ఉత్పత్తులను పొంద టంతో పాటు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చు అని సూచించారు. అదే విధంగా వైవిధ్యమైన పంటలతో పాటు, కూరగాయలు మరియు పండ్లకు ప్రాముఖ్యత ఇచ్చినట్లైతే వ్యవసాయం మరింత లాభసాటిగా ఉంటుంది అని తెలియజేశారు.



ఏరువాక వేడుకలో భాగంగా ట్రాక్టరు నడుపుతున్న కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ

వ్యవసాయంతో పాటు పశుపోషణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. ప్రధాన పంట వేసుకొనే ముందు నేల లో నవ ధాన్యాలు లేదా వైవిధ్యమైన అంతకన్నా ఎక్కువ రకాలు చల్లుకొంటే నేల ఆరోగ్యంతో పాటు రైతుకు కొంత లాభసాటిగా ఉంటుందని సూచించారు. వ్యవసాయకూలీల కొరతను ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో వ్యవసాయంలో డ్రోన్ల యొక్క అవసరాన్ని మరియు ఉపయోగాలను సవివరంగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మైసమ్మతల్లి ఆగ్రోఫామ్ , జక్కంపూడి మరియు అమరావతి కిసాన్ డ్రోన్ గ్రూపు, రాయనపాడు సభ్యులకు కలెక్టరు గారి చేతుల మీదుగా 80 రాయితీపై డ్రోన్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి డి. యమ్. ఎఫ్ విజయకుమారి,మాట్లాడుతూ రాబోవు ఖరీఫ్ సీజనుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలియజేశారు.

# ఎరువుల విక్రయాల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు : వ్యవసాయశాఖ కమిషనర్ ఢిల్లీరావు



**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎరువుల విక్రయాల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ కమిషనర్ ఢిల్లీరావు తెలిపారు. వ్యవసాయశాఖ కమిషనర్ కార్యాలయంలో ఎరువుల సరఫరా, పంపిణీపై మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖరీఫ్ సీజన్లో వరి నాట్లు మరికొద్ది రోజుల్లో ప్రారంభమవుతున్న నేపథ్యంలో డిఏపి ఎక్కువ మొత్తంలో అందుబాటులో ఉంచితే యూరియా వినియోగం తగ్గే అవకాశం ఉందన్నారు. వరి పంట పిలకలు తొడిగే దశలో, కంకులు పాలు పోసుకునే దశలో నానో యూరియా, డిఏపిలను యూరియాకు బదులుగా వాడాలని సూచించారు. 268 ప్రాంతాల్లో నానో ఎరువుల వినియోగం, దిగుబడుల ప్రభావంపై ప్రదర్శన క్షేత్రాలను ఖరీఫ్ సీజన్లో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నానో ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డైరెక్టర్ వి శ్రీధర్, డిడి వెంకటేశ్వరరావు, ఊర్మిళ, మార్క్ఫెడ్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఎరువుల వ్యాపారుల సంఘం నాయకులు నాగిరెడ్డి, శివాజీ, విజయకుమార్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కృష్ణంరాజు ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి రాజధానిపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లుగా తనపై గుంటూరు జిల్లా, తుళ్లూరు పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ జర్నలిస్టు వివిఆర్ కృష్ణంరాజు హైకోర్టును ఆశ్రయించారు. దర్యాప్తునకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నందున తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని దాఖలు చేసిన పిటిషన్లో హైకోర్టును కోరారు. పూచీకత్తులు సమర్పిస్తానని, తనకు విజయవాడ, అమరావతి చుట్టుపక్కల ఆస్తులు ఉన్నందున పారిపోనని చెప్పారు. పోలీసులు తన కోసం గాలిస్తున్నారని, తనను టార్గెట్ చేసుకుని ఇబ్బందులు పెట్టే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

ఒక ఛానల్లైవ్ షోలో చెప్పిన విషయాలన్నీ వేరే పత్రికల్లో వచ్చిన కథనాల సమాచారమని, కేంద్ర ప్రభుత్వ గణాంకాలని చెప్పారు. బెయిల్ పిటిషన్పై గురువారం హైకోర్టు విచారణ చేయనుంది.

# మాజీ సిఎం జగన్ కు మహిళల నిరసన సెగ..



**ఒంగోలు, ప్రభాతవార్త ప్రతినిధి :** అమరావతి రాజధాని మహిళలను కించపరిచేలా సాక్షి డిబేట్లో చేసిన వ్యాఖ్యల పట్ల నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. మహిళా లోకానికి సాక్షి యాజమాన్యం క్షమాపణ చెప్పాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న మహిళల ఆందోళన సెగ పొదిలి పర్యటనకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తగిలింది.మహిళలను కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలంటూ జగన్మోహన్ రెడ్డి పొగాకు కేంద్రానికి వెళ్లే మార్గమధ్యంలో మహిళలు ఆందోళన చేపట్టారు. పొదిలి పాత బస్టాండ్ సెంటర్ లో మహిళలు పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తూ ప్లే కార్లు ప్రదర్శించారు.పెద్ద ఎత్తున నిరసన చేస్తున్న మహిళలు సాక్షి యాజమాన్యం, జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యాజమాన్యంపై చర్యలు తీసుకునేంత వరకు కూడా ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు.జగన్ కాన్వాయ్ కి నిరసన మహిళలు అడ్డం రాకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిరసనకారులపై రాళ్ల దాడి.. పలువురు మహిళలకు.. పోలీస్ సిబ్బందికి గాయాలు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పొదిలి పర్యటనలో వైసిపి, టిడిపి వర్గాలపై రాళ్ల దాడులు జరిగాయి. రాజధాని మహిళలపై సాక్షి డిబేట్లో చేసిన వ్యాఖ్యలకు నిరసనగా పొదిలి పట్టణంలో బుధవారం మహిళలు నల్లబెలూన్లు, ప్లే కార్డ్తో నిసన వ్యక్తం చేశారు. అయితే అటుగా వెళుతున్న జగన్మోహన్ రెడ్డి కాన్వాయ్ కి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్న మహిళలపై ఒక్క సారిగా రాళ్లదాడులు జరిగాయి. దీంతో టిడిపి, వైసిపి వర్గాలు పరస్పర దాడులకు ఒకసారిగా ప్రాంతమంతా ఉద్రిక్తంగా మారడంతో పోలీసు వర్గాలు కూడా నిద్రపోయాయి. అటు జగన్ పర్యటన ఇటు మహిళల ఆందోళన నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించిన ఘటన చోటు చేసుకుంది.



## నర్సీపట్నం మున్సిపాలిటీ కార్మికుల సమస్యలపై స్పీకర్‌కు వినతి

వివరాలు 8లో..

## జగన్ పొదిలి పర్యటనలో అరాచకం చూపించారు



విశాఖపట్నం, జూన్ 11 ప్రభాతవార్త

జగన్ పొదిలి పర్యటనలో జగన్ మార్క్ అరాచకం చూపించారని హెూం మంత్రి వంగలపూడి అనిత దుయ్యబట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూపొదిలి లో మహిళలు మీద రాళ్ళు వేయించడం దుర్మార్గమని ఆమె అన్నారు. పోలీసులు మీద రాళ్ళు పోలీసుల మీద కూడా వేశారని చెప్పారు. గత నాలుగు రోజులు నుంచి రాష్ట్రంలో పరిస్థితి అందరికీ తెలుసునని వీటిని వైసిపి నాయకులు కప్పి తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆమె తెలిపారు. కొమ్మినేని, కృష్ణంరాజు వాఖ్యలు తరవాత మహిళలు తీవ్ర ఆవేదన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతి యుతంగా మహిళలు నిరసన చేస్తుంటే ...వైసిపి గుండాలు దాడి చేశారన్నారు. పొదిలి లో జగన్ వెళ్ళిపోయిన తరవాత వైసిపి గుండాలు మహిళలు మీద చెప్పులు, రాళ్ళు వేశారని ఒక వైపు సజ్జల రామకృష్ణ రెడ్డి నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని అని అన్నారు. గతంలో టిడిపి నేత పట్టాభి చిన్న మాట మాట్లాడితే మా టిడిపి కార్యాలయం పై దాడి చేశారు అని గుర్తు చేశారు. ఇప్పటికైనా జగన్ , భారతిలు అమరావతి మహిళలకు క్షమాపణ చెప్పాలి అని ఆమె డిమాండ్ చేశారు. సొంత చెల్లి తల్లి కోసం సోషల్ మీడియాలో తప్పుడు మాటలు వచ్చిన జగన్ స్పందించలేదు అని ఆమె ఎదవ చేశారు. గడిచిన ఐదేళ్లలో కనీసం సి సి కెమెరా నిర్వహణ చెయ్యలేదు కూటమి ప్రభుత్వంలో సీసీ కెమెరాలు నిర్వహణ మరమత్తులు చేస్తున్నాం అని తెలిపారు. పోలీసులకు సంబంధించి అనేక మార్పులు తిసుకొస్తున్నాం అని అన్నారు పోలీసులకు మౌలిక సదుపాయలు కనిపిస్తున్నామని తెలియజేశారు.

# విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు పరిశీలించండి..



- కేంద్ర పౌర విమానయాన శాఖకు సీఎం చంద్రబాబు సూచన
- విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవనం డిజైన్లు విభిన్నంగా ఉండాలి
- విజయవాడ విమానాశ్రయ పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- నిర్దేశిత గడువులోగా టెర్మినల్ భవనం పూర్తి చేయాలని ఆదేశం

తరువాయి 8లో..



## రాష్ట్ర స్పీకర్‌ను కలసిన సిఐటియు స్టేట్ జనరల్ సెక్రెటరీ



వివరాలు 8లో..

## 13 న విశాఖలో రెన్యూబుల్ ఎనర్జీ వర్కుషాప్

విశాఖపట్నం, జూన్ 11 ప్రభాతవార్త



మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ వారి ఆధ్వర్యంలో జూన్ 13 న నిర్వహించనున్న సౌత్ జోన్ రీజనల్ వర్క్ షాప్ కు విశాఖపట్నం వేదిక కానుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిధిగా హాజరు కానున్న ఈ సమావేశానికి కేంద్ర మంత్రివర్యులు ప్రహ్లాద వెంకటేష్ జోషి, తెలంగాణ, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, కర్ణాటక రాష్ట్రాల విద్యుత్ శాఖ మంత్రులు,


తరువాయి 8లో..

## ఎట్టకేలకు పోలీసులకు చిక్కిన జర్నలిస్టు కృష్ణంరాజు

- అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో అరెస్ట్
- భీమిలి గోస్తనీ నది టవర్ లోకేషన్ ఆధారంగా గుర్తింపు
- తుళ్లూరు పోలీసులకు సహాయంగా నిలిచిన టాస్క్ ఫోర్స్, భీమిలి పోలీసులు
- విశాఖ నుండి విజయవాడకు తరలింపు..?

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టు కృష్ణంరాజును పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. విశాఖపట్నంలో అతనిని అదుపులోకి తీసుకున్నారు. అమరావతి దేవతల రాజధాని కాదు..వేశ్యల రాజధాని' అంటూ మహిళల ఆత్మగౌరవన్ని దెబ్బతీసేలా, తీవ్ర అవమానాలకు గురిచేసేలా సాక్షి టీవీ ఛానల్లో జర్నలిస్టు కృష్ణంరాజు అత్యంత దారుణమైన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.. ఈ మేరకు గత కొన్ని రోజులుగా పరారీలో ఉన్న అతన్ని బుధవారం రాత్రి విశాఖ నగరంలోని భీమిలి పోలీస్ స్టేషన్



పరిధిలో పోలీసులు అరెస్ట్ చేశారు. తుళ్లూరు పోలీసులకు సహాయంగా విశాఖ సిటీ టాస్క్ ఫోర్స్, భీమిలి పోలీసులు సంయుక్తంగా కలిసి భీమిలి గోస్తనీనది సమీపంలో సెల్ టవర్ లోకేషన్ ఆధారంగా కృష్ణంరాజు ను గుర్తించారు..అతని వెంట ఉన్న మరో ఇద్దరిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముగ్గురినీ విశాఖ నుంచి విజయవాడకు తరలించినట్లు తెలిసింది..ఇప్పటికే ఈ కేసులో సాక్షి టీవీ వ్యాఖ్యాత కొమ్మినేని శ్రీనివాసరావు ను పోలీసులు అరెస్టు చేయగా మంగళగిరి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించిన విషయం తెలిసిందే.



## ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్..

సాంప్రదాయ బద్ధంగా నాగలి పట్టి పొలం దున్నిన ఎమ్మెల్యే

వార్త 8లో పేజీలో

## సాగర్ నగర్ - ఎండాడ రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన గంటా



మిగిలింది 2లో..

## ఏరువాక పౌర్ణమి ఆహారం భుజించే

# అందరి పండగ

విత్తనాలు ఇచ్చిపుచ్చుకునే సాంప్రదాయాన్ని కొనసాగిద్దాం

ప్రతి ఒక్కరూ ప్రకృతి ఆధారంగా పంటలు పండించాలి

మన పొట్ట చెత్త బుట్ట కాదు - జెవి రత్నం వ్యవస్థాపక కార్యదర్శి గ్రీన్ క్లైమేట్ టీం



వివరాలు 8లో..



## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లును పరిశీలించిన జిల్లా కలెక్టర్

8 లో..

## సమగ్రమైన గిరిజనాభివృద్ధికి

# పీఎం .. జుగా

కేంద్ర ప్రభుత్వ పథకాలతో గిరిజన సాధికారిత

518 గ్రామాలలో పీ ఎం జుగాపై అవగాహన

జిల్లా, మండల స్థాయిలో కమిటీలు:

ఈనెల 15 నుండి 30 వరకు గ్రామ సభలు

జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



వివరాలు 8లో..



## పల్లాను పలువురు పరామర్శ

విశాఖపట్నం, జూన్ 11 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పర్యటన లో భాగంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎస్.సి కమిషన్ చైర్మన్.కె.ఎస్ జవహర్ రాష్ట్ర టీడీపీ ప్రెసిడెంట్ పల్లా శ్రీనివాసు ను మంగళవారం ఆయన నివాసం వద్ద పరామసించడం జరిగినది . 2021 సం లో (కోవిడ్ –19) లో మృతి చెందిన డాక్టర్ . సుధాకర్ ఇంటి దగ్గర కు వెళ్లి వారికీ రావలిసిన బెనిఫిట్స్ అడిగి తెసిలికున్నారు ప్రభుత్వం నుండి వారి కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. అనంతరం ఎస్.సి అక్టీవిట్స్ మీద రివ్యూ చేశారు. ఈ కార్యక్రమంలో ఈడి ఎస్.సి కార్పొరేషన్ ఎం.సత్య పద్మ , డిడి.సోషల్ వెల్ఫేర్ కె.రామారావు టీడీపీ స్టేట్ సెక్టరేటరీ అండ్ నర్సీపట్నం అడ్వైజర్ పి. విజయకుమార్ , జిల్లా ఎస్.సి సెల్ కార్యదర్శి .రావడ సీతారాం హాజరు అయ్యారు

## నాగలి పట్టిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి" అనిత ".!


### రైతులకు మేలు చేయడమే కూటమి లక్ష్యం.

నక్కపల్లి, జూన్ 11 ప్రభాతవార్త

ఏరువాక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత ఎస్. రాయవరం మండలం గెడ్డ పాలెం గ్రామంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు అమలుకంటి అబద్ధం, రాష్ట్ర యువ నాయకులు గుర్రం రామకృష్ణ, మాజీ పార్టీ అధ్యక్షులు ఎరకయ్య లతోపాటు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏరు పూసి నాగలి పట్టి దుక్కుతున్న సన్నివేశం రైతాంగంలో ఆశ్చర్యాన్ని కలిగించింది. కొంతసేపు దుక్కు దున్ని విత్తనాలు జల్లి ఈ సంవత్సరం పాయకరావుపేట నియోజకవర్గంలో రైతులకు మేలు చేకూరు విధంగా పంటలు పండాలని దేవుడికి ప్రార్థించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగానికి

తరువాయి 8లో..





## విశాఖపట్నం నుండి అబుదాబికి విమాన సేవలు

- వార్త 8లో..

## రాష్ట్ర స్పీకర్‌ను కలసిన సిఐటియు స్టేట్ జనరల్ సెక్రెటరీ

విశాఖపట్నం, జూన్ 11 ప్రభాతవార్త

సిఐటీయూ స్టేట్ జనరల్ సెక్రెటరీ సి.హెచ్. నర్సింగరావు బుధవారం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కార్మికుల పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా విశాఖ డైరీ కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఆయన స్పీకర్ కి వివరించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి కుమార్, కార్మిక నాయకులు లోకనాథం, డైరీ యూనియన్ లీడర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ నగర్ - ఎండాడ రోడ్డు విస్తరణ
# పనులు పరిశీలించిన గంటా

విశాఖపట్నం, జూన్ 11 ప్రభాతవార్త

సాగర్ నగర్ సన్ క్యాంపస్ నుంచి ఎండాడ మెయిన్ రోడ్డు వరకు 60 అడుగుల రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. సీసీపీ ప్రభాకర్, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మితో కలిసి రోడ్డు పనుల ప్రగతిని బుధవారం ఆయన పరిశీలించారు. సాగర్ నగర్ నుంచి రుషికొండ వరకు బీచ్ రోడ్డు పై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గించే 1.9 కిలో మీటర్ల పొడవున ఇంటర్ కనెక్టింగ్ రోడ్డును 60 అడుగులకు విస్తరించడానికి రూ.7 కోట్లు ఖర్చు చేయనున్నారు. నాలుగు ప్యాకేజీలుగా నిర్మించనున్న రోడ్డు విస్తరణకు మధ్యలో ప్రైవేట్ వ్యక్తుల నుంచి భూమిని సేకరించనున్నారు. సాగర్ నగర్ సన్ క్యాంపస్ దగ్గర సేకరించాల్సిన భూమి గురించి అక్కడే ఉన్న ఇద్దరు స్థల యజమానులతో గంటా శ్రీనివాసరావు మాట్లాడారు. నష్టపోయే స్థలానికి నిబంధనల ప్రకారం త్వరితగతిన టీడీఆర్ లు ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. అభివృద్ధి కోసం స్థల సేకరణ అనివార్యమని, ఎవరినీ ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం లేదన్నారు. రోడ్డు విస్తరణ వల్ల ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని, ప్రజలందరూ సహకరించాలని కోరారు. రాడిసన్ బ్లూ ఎదురు రోడ్డు నుంచి ఎండాడ మెయిన్ రోడ్డు వరకు ప్రతిపాదించిన వి.ఎం.ఆర్.డి.ఎ. మాస్టర్ ప్లాన్ రోడ్డును కూడా గంటా పరిశీలించారు. జీవీఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు, కార్పొరేటర్ లొడగల అప్పారావు, సారిపల్లి శ్రీనివాస్, మంగాదేవి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం మున్సిపాలిటీ కార్మికుల సమస్యలపై స్పీకర్ కు వినతి

నర్సీపట్నం, జూన్ 11 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె మేరకు నర్సీపట్నం మున్సిపాలిటీకి చెందిన వాటర్ సప్లై మరియి మహాలక్ష్మి యూనియన్ తరఫున గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కి వినతిపత్రం బుధవారం అందజేశారు. తమ సమస్యలపై దృష్టి సారించి, పరిష్కారం చూపాలని వారు కోరారు. నర్సీపట్నం మున్సిపాలిటీలోని వాటర్ సప్లై మరియు ఎలక్ట్రికల్ విభాగాల్లో పని చేస్తున్న కార్మికులు నెలకు కేవలం రూ.13,087 జీతంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. శానిటేషన్ విభాగంలోని పారిశుధ్య కార్మికులు, డ్రైవర్లకు గత ఐదు సంవత్సరాలుగా జీతాలు పెంచినప్పటికీ, ఇంజనీరింగ్, వాటర్ సప్లై, ఎలక్ట్రికల్ విభాగాల్లో పనిచేస్తున్న వారికి మౌలిక జీతం పెంపు కల్పించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పీఎఫ్ పథకం ఇప్పటికీ ఐదు కటింగులు పోయిన అనంతరం వారికి చేతికి మిగిలే జీతం తక్కువగా ఉండటంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందన్నారు. పైగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా తమకు అందడం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఏరువాక పౌర్ణమి ఆహారం భుజించే అందరి పండగ

**విత్తనాలు ఇచ్చిపుచ్చుకునే సాంప్రదాయాన్ని కొనసాగిద్దాం**

**ప్రతి ఒక్కరూ ప్రకృతి ఆధారంగా పంటలు పండించాలి**

**మన పొట్ట చెత్త బుట్ట కాదు - జెవి రత్నం వ్యవస్థాపక కార్యదర్శి గ్రీన్ క్లైమేట్ టీం**

విశాఖపట్నం, జూన్ 11 ప్రభాతవార్త

ఏరువాక పౌర్ణమి ఆహారం భుజించే అందరి పండగ అని గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం అన్నారు. బుధవారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా విశాఖపట్నంలోని రైల్వే స్టేషన్ కు చేరువలో ఉన్న 150 సంవత్సరాల చరిత్రలు గల గ్రీన్ క్లైమేట్ టీం, వనమాలి, సిటిజి, మన కూరగాయల తోట తదితర సంస్థలు ఏరువాక పౌర్ణమి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా పండిన పంటల ద్వారా పండిన దేశీయ విత్తనాలు ఇచ్చిపుచ్చుకునే సాంప్రదాయాన్ని కొనసాగిద్దాం అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి ఆధారంగా పంటలు పండించాలి, ఆ పంటలనే ఆహారంగా భుజించాలని కోరారు. మన పొట్ట చెత్త బుట్ట కాదని ప్రతి ఒక్కరు గ్రహించాలి, ప్యాకెట్ లో వచ్చే ఆహారం భుజించ రాదన్నారు. వనమాలి సిటిజి గ్రూపుల అడ్మిన్ మళ్ళ సరిత మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని వివరించారు. ఎవరి ఇంటి దగ్గర వాళ్ళు ప్రకృతి ఆధారంగా కూరగాయలు పండించు కోవాలని కోరారు. అలా ఇంటి దగ్గర కూరగాయలు పెంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని, శీతోష్ణస్థితి బయట కన్నా రెండు నుంచి నాలుగు డిగ్రీల టెంపరేచర్ తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కె ప్రసాదు, పెందుర్తి హాస్టల్ వార్డెన్ సత్య, యాక్షన్ ఎయిడ్ సంస్థ ప్రతినిధి ఐ కృష్ణకుమారి, వనమాలి సిటిజిల అడ్మిన్ అరవల అరుణ, గ్రీన్ క్లైమేట్ టీం కోఆర్డినేటర్ జె రాజేశ్వరి, విశ్రాంత ఉపాధ్యాయిని పంతుల లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న
# ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్..

**సాంప్రదాయ బద్ధంగా నాగలి పట్టి పొలం దున్నిన ఎమ్మెల్యే**

ఎలమంచిలి, జూన్ 11 ప్రభాతవార్త

ప్రభాతవార్త:నియోజకవర్గం రాంబిల్లి మండలం పంచదార్ల పంచాయతీ దారపాలెం గ్రామంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఏరువాక పౌర్ణమి సందర్భంగా భూమిపూజచేసి పొలం దున్ని, అనంతరం రైతులకు సబ్సిడి పై విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్న ఈ సంవత్సర కాలం అంతా సిరులు పండించాలని, కాలం కలిసి వచ్చి పంట అభివృద్ధి చెంది ప్రతి రైతు కుటుంబం సంతోషంగా ఉండాలని, రైతుకు ఎటువంటి కష్టం వచ్చినా ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సబ్సిడీపై విత్తనాలను, పంట నష్టపరిహారం ఎప్పటికప్పుడు కూటమి ప్రభుత్వం విడుదల చేస్తూ, భూమి ఆరోగ్య దృశ్య మట్టి నమూనా కార్డులు కూడా రైతులకు జారీ చేస్తున్నామని రైతులను ప్రోత్సహిస్తుందని, అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా ఈ నెలలోనే రైతు ఖాతాలలో 20,000 జమ చేయడానికి సిద్ధంగా ఉందని ఇది రైతు ప్రభుత్వం అని ఈ రైతు ప్రభుత్వం లో ప్రతి రైతు కుటుంబం ఆనందంతో వెల్లి విరియాలని, నియోజకవర్గంలోని రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వసంతవాడ దిన్ బాబు, నాలుగు మండలాల అగ్రికల్చర్ డిపార్ట్ మెంట్ నుండి రాంబిల్లి , ఎలమంచిలి, అచ్యుతాపురం మరియు మునగపాక మండల వ్యవసాయ అధికారులు సుమంత, మోహనరావు, శంకర్ గోవింద , జోత్స్నకుమారి కూటమి నాయకులు వ్యవసాయ సిబ్బంది రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ
# ఏర్పాటు పరిశీలించండి

విశాఖపట్నం, జూన్ 11 ప్రభాతవార్త

విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. విజయవాడ, విశాఖ సహా రాష్ట్రంలోని వివిధ విమానాశ్రయాల నుంచి దేశంలోని వివిధ నగరాలకు, అంతర్జాతీయ నగరాలకు కనెక్టివిటీ విషయంలోనూ శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ భవనాల నిర్మాణ పురోగతిపై బుధవారం సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ వర్చువల్‌గా హాజరయ్యారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవన నిర్మాణం డిజైన్లు అత్యంత ఆకర్షణీయంగా, విభిన్నంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సమీక్షలో ఆయన ఈ అంశాలపై ఎయిర్ పోర్టు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, జాతీయ రహదారిని అనుసంధానించేలా ర్యాంప్ నిర్మాణం తదితర అంశాలపై ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. టెర్మినల్ భవనం ఎలివేషన్, డిపార్చర్, అరైవల్ బ్లాక్ లు, ప్రయాణికుల లాంజ్‌లు ఇలా వేర్వేరు ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా డిజైన్లు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మన సంప్రదాయ నృత్యకళ కూచిపూడి, కొండపల్లి బొమ్మలు, అమరావతి చిహ్నాలు, లేపాక్షి కళాకృతులతో డిజైన్లు రూపొందించాల్సిందిగా సీఎం చెప్పారు. మరోవైపు రాష్ట్రంలో కడప, రాజమహేంద్రవరం టెర్మినల్ భవన నిర్మాణాలకు సంబంధించిన పురోగతిని కూడా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు సీఎంకు వివరించారు. దగదర్తి, కుప్పం, శ్రీకాకుళం జిల్లా పలాస విమానాశ్రయాల టెక్నికల్ ఫీజిబిలిటి రిపోర్టు పై పనిచేస్తున్నామని తెలిపారు. అమరావతిలో విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి భూ పరిశీలన జరుగుతోందని.. దీనికి సంబంధించి రైట్స్ బృందం త్వరలో నివేదిక ఇస్తుందని కేంద్ర మంత్రి సీఎంకు వివరించారు. ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ పూర్తి చేస్తే రెండేళ్లలో ప్రాజెక్టును చేపడతామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విజయవాడ, విశాఖ విమానాశ్రయాల నుంచి 40 శాతం మేర ఆపరేషన్స్ పెరిగాయని వివరించారు. విజయవాడ , తిరుపతి, రాజమహేంద్రవరం, కర్నూలు విమానాశ్రయాల నుంచి దేశీయంగా వివిధ నగరాలకు కనెక్టివిటి పెంచేందుకు ఆపరేటర్లు ముందుకు వస్తున్నారని తెలిపారు. ట్రూజెట్ సంస్థ విశాఖ నుంచి వివిధ ప్రాంతాలకు అక్టోబరు నుంచి సర్వీసులు నడిపేందుకు ముందుకు వచ్చిందన్నారు. మరోవైపు విజయవాడ- సింగపూర్, తిరుపతి - మస్కట్ ల మధ్య కూడా త్వరలోనే ఫ్లైట్ సర్వీసు కూడా మొదలు కానున్నట్టు కేంద్ర మంత్రి వివరించారు. సెప్టెంబరు తర్వాత సీ ప్లేన్ ఆపరేషన్స్ కూడా ప్రారంభమవుతాయన్నారు. ఖతార్ ఏవియేషన్ ఫండ్... భోగాపురం విమానాశ్రయం వద్ద పెట్టుబడులకు ఆసక్తి కనపరుస్తోందని తెలిపారు.

## 13 న విశాఖలో రెన్యూబుల్ ఎనర్జీ వర్క్‌షాప్

(7వ పేజీ నుంచి తరువాయి)

ఉన్నతాధికారులు, ఎంఎన్ఆర్ఈ విద్యుత్ పంపిణీ సంస్థల ప్రతినిధులు, నేషనల్ సోలార్ ఎనర్జీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సభ్యులు పాల్గొనున్నారు. మన రాష్ట్రం తరపున విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, నెడ్ క్యాప్ విసి, ఎండి ఎం కమలాకర్ బాబు, ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి, ఏపీఎస్ పీడీసీఎల్ సీఎండి కె సంతోషరావు, ఏపీసీపీడీసీఎల్ సీఎండి పి పుల్లారెడ్డి, తదితరులు పాల్గొనున్నారు. ఈ వర్క్ షాప్ లో పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి ప్రభుత్వ పథకాల అమలు తీరు, విండ్ ఎనర్జీ, సోలార్ ఎనర్జీ, హైడ్రో పవర్ ఎనర్జీ వంటి పునరుత్పాదక ఇంధన వనరుల ఆవశ్యకతపైనా ప్రధానంగా చర్చించనున్నారు. శుక్రవారం విశాఖపట్నం నోవాటెల్ హోటల్ లో జరగనున్న ఈ వర్క్ షాప్ నిర్వహణ బాధ్యత రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చూడనుంది.

## నాగలి పట్టిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి" అనిత ".!

(7వ పేజీ నుంచి తరువాయి)

మేలు చేసే విషయంలో కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. బుధవారం ఉదయం మండలంలోని గెడ్డపాలెం రహదారి మార్గంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా ఏరువాక కార్యక్రమంలో భాగంగా హోం మంత్రి అనిత భూమి పూజ చేశారు. సాంప్రదాప బద్ధంగా కాడెడ్లతో నాగలి పట్టుకొని పొలం దున్ని, రైతులకు రాయితీ పై విత్తనాలు పంపిణి చేశారు.వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 80 శాతం రాయితీ పై వ్యవసాయశాఖ అందిస్తున్న డ్రోన్ లను లాంఛనంగా ప్రారంభించారు. రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. రైతు దేశానికి వెన్నుముక అని, రైతులకు ఎన్డీయే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతాంగానికి, టెక్నాలజీకి అనుగుణంగా ఆధునీకరణ పరికరాలు కూడా రైతులకు అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యవసాయరంగంలో ప్రస్తుతం డ్రోన్ ఉపయోగించి,రైతులు వ్యవసాయం చేసే స్థాయికి ఎదగడం ఆనందదాయకమన్నారు. 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్ లు అందిస్తున్నామని, రైతు కూలీలు దొరకని పరిస్థితి నుండి యాంత్రీకరణ ద్వారా లాభసాటి వ్యవసాయం దిశగా రైతాంగం ముందుకు సాగాలన్నారు. పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులతో పాటు, రాష్ట్ర పౌరసరఫరాలశాఖ డైరెక్టర్ బోడపాటి శివదత్, మాజీ ఎంపిపి యేజర్ల వినోద్ రాజు, కోన అప్పలరాజు, నల్లపరాజు వెంకటరాజు, పాయకరావుపేట నియోజకవర్గం పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం నుండి అబుదాబికి విమాన సేవలు

విశాఖపట్నం, జూన్ 11 ప్రభాతవార్త

ఈనెల 13 నుండి విశాఖపట్నం నుండి అబుదాబికి అంతర్జాతీయ విమాన సేవలు ప్రారంభించినట్లు ఇండిగో విమాన సంస్థ ప్రతినిధులు తెలిపారు. వారానికి నాలుగు రోజులు సోమ, బుధ, శుక్ర, ఆదివారాల్లో ఈ సేవలు ఉంటాయని చెప్పారు. ఉదయం9.45 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 2.35 గంటలకు అబుదాబి చేరుకుంటుందని చెప్పారు.

# దైవదర్శనానికి వెళ్లొస్తూ మృత్యువాత

**రోడ్డు ప్రమాదానికి గురైన దివ్యాంగులైన భార్యాభర్తలు**

**భార్య దుర్మరణం.. భర్తకు తీవ్ర గాయాలు**

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త):

దైవ దర్శనానికి వెళ్ళొస్తుండగా దివ్యాంగులైన భార్యాభర్తలు ప్రమాదానికి గురయ్యారు..వీరిలో భార్య మృతి చెందగా, భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషాద ఘటన వన్ టౌన్ పరిధిలో బుదవారన్ చోటు చేసుకుంది. జిల్లాలోని బుచ్చయ్యపేట మండలం, ఆర్ శివపురం ప్రాంతానికి చెందిన దేవర చిలుక నాయుడు (41), భార్య కృష్ణకుమారి, రెండేళ్ల పాపతో వన్ టౌన్ సమీపంలోని పూర్ణ మార్కెట్ దగ్గర గల సత్యనారాయణ స్వామి ఆలయానికి బుధవారం ఉదయం వెళ్లారు. దైవ దర్శనం చేసుకుని తాము తెచ్చుకున్న ట్రై సైకిల్ పై కొండమీద నుంచి కిందికి వస్తుండగా అదుపుతప్పి టర్నింగ్ లో గోడని వేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో అక్కడికక్కడే కృష్ణకుమారి దుర్మరణం పాలు కాగా, భర్త చిలుక నాయుడు తీవ్ర గాయాలయ్యారు. వారితో పాటు ఉన్న రెండేళ్ల పాపకు తృటిలో ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న స్థానిక ట్రాఫిక్ సీఐ షణ్ముఖరావు, ఎస్ఐ విశ్వనాథం, పి ఎన్ మూర్తి, సిబ్బంది అక్కడికి చేరుకొని తీవ్ర గాయాలైన నాయుడుని కేజీహెచ్ కి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన కుమారి మృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ట్రాఫిక్ సిఐ షణ్ముఖరావు నేతృతంలో ఒకటో పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ విశ్వనాథం కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె. ఎస్. జవహర్ ను కలిసిన టిడిపి శ్రేణులు



ఆరిలోవ, జూన్ 11, ప్రభాతవార్త

విశాఖపట్నం పర్యటనలో భాగంగా మాజీ మంత్రివర్యులు రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె. ఎస్. జవహర్ ను బుధవారం విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్ , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి విజయకుమార్, 12వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం, జాన్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు.

## మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కెల్లా సత్యనారాయణ



ఆరిలోవ జూన్ 11 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తూర్పు నియోజకవర్గం 13వ వార్డు తెదేపా నాయకులు కెల్లా సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వార్డులో ఉన్నటువంటి సమస్యలను తెలియజేశారు.

## భక్తులతో పోటెత్తిన సత్యదేవుని ఆలయం



విశాఖపట్నం జూన్ 11 ప్రభాతవార్త

జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా ఇసుక కొండపై ఉన్న శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం భక్తులతో పోటెత్తింది.బుధవారం తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాన్ని సందర్శించి స్వామివారి వ్రతాల్లోనూ విశేష పూజల్లోనూ పాల్గొన్నారు. ముందుగా ధ్వజస్తంభం చుట్టూ ఐదు ప్రదక్షిణ లు నిర్వహించి శ్రీ సత్య దేవుని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి. రాజగోపాల్ రెడ్డి భక్తులకు మెరుగైన వసతులు కల్పించగా ఆలయ ప్రధాన అర్చకులు ఫణి హారం నరసింహాచార్యులు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించి భక్తులకు ఆశీర్వచనం చేసారు శ్రీ సత్యదేవుని పూజల్లో శ్రీ కరక చెట్టు పోలమాంబ ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.గాయత్రి కూడా పాల్గొన్నారు.బుధవారం పూర్ణా హుతి, ధ్వజా రోహనం, చక్ర స్నానం జరిగింది. స్వామి వారి కళ్యాణం లో భాగంగా మధ్యాహ్నం 1500మందికి నారాయణ సేవ,ప్రసాద వితరణ జరిగింది.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను
# పరిశీలించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్టణం, జూన్ 11 ప్రభాతవార్త

ఈ నెల 13వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖలో పర్యటించనున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. నోవోటెల్, వీఎంఆర్డీఏ డెక్ భవనం, వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాను పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, డీసీపీ అజిత ఇతర అధికారులతో కలిసి బుధవారం సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. ప్రాథమిక సమాచారం మేరకు ఆ రోజు ఉదయం మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ (%వీచీ=జు%) ఆధ్వర్యంలో నోవాటెల్ హోటల్లో రెన్యువబుల్ ఎనర్జీ వర్క్ షాప్ జరగనుండగా, మధ్యాహ్నం అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరగనుంది. అనంతరం వీఎంఆర్డీఏ పరిధిలో నూతనంగా నిర్మించిన డెక్ భవనం, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవాలు జరగనున్నాయి. అక్కడే కొన్ని పారిశ్రామిక సంస్థలు, ఐటీ సంస్థలతో ఒప్పందాలు (ఎంవోయూ) జరగనున్నాయి. తదుపరి వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాకు చేరుకొని వివిధ పరిశ్రమలకు సంబంధించి శంకుస్థాపనలు, పారిశ్రామిక వేత్తలతో ముఖాముఖి నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి వివిధ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కానున్న వేదికలను పరిశీలించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## పల్లా సింహాచలం సేవలు మరువ లేనివి



గాజువాక,జూన్ 11,ప్రభాతవార్త:

మాజీ ఎమ్మెల్యే,కార్మిక నేత స్వర్గీయ పల్లా సింహాచలం విశాఖ ప్రజలకు,కార్మిక లోకానికి చేసిన సేవలు మరువలేనివని ఏపీ వెల్డింగ్ ఇన్స్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు. బుధవారం ఏపీ వెల్డింగ్ ఇన్స్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కరణం కనకరావు, ప్రధాన కార్యదర్శి చట్టి వెంకట రమణ, సలహా దారు మురళికృష్ణ, సహాయ కార్యదర్శి ఎస్ ఎస్ ఎస్ ఆర్ రమణ , సభ్యులు,ఆర్ వి రమణ,ఆర్ టి నాయుడు,సి హెచ్ సత్యనారాయణ, రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 59వ వార్డ్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక,జూన్ 11,ప్రభాతవార్త:

జీవీఎంసీ59వ వార్డ్ గణపతి నగర్ కొండ ప్రాంతం లో రూ 19.90 లక్షలతో నూతనంగా రోడ్డు, వీధి కాలువలు నిర్మాణం కొరకు, ములగాడా కాలనీ రైతుబజార్ వద్ద 15.40 లక్షల జీవీఎంసీ నిధులతో వీధి రోడ్డు కాలువ నిర్మాణం కొరకు వార్డు జనసేన ఇంచార్జి పుర్రె సురేష్ యాదవ్ చేతులు మీదుగా బుధవారం భూమిపూజా చేసారు. ఈ సందర్భంగా పుర్రె పూర్ణ శ్రీ సురేష్ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గణబాబు ఆదేశాల మేరకు,మేయర్ పీలా శ్రీనివాస్ చొరవతో వార్డ్ ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని,ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నామని అన్నారు. గ్రామస్తులు జీవీఎంసీ ఎన్నికలు సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నందుకు పూర్ణ శ్రీ సురేష్ ను శాలువా తో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన తెదేపా నాయకులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లను
# పర్యవేక్షించిన పోలీస్ ఉన్నతాధికారులు



( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త):

ప్రధాని మోడీ పాల్గొనే అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లను పోలీస్ ఉన్నతాధికారులు బుధవారం ఉదయం పర్యవేక్షించారు. ఈ నెల 21న ప్రతిష్టాత్మకంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విశాఖలో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు డీఐజీలు ఫకీరప్ప, సత్య ఏసుబాబు, పోలీస్ సిబ్బంది ముఖ్య కూడళ్లను సందర్శించారు. ముఖ్యంగా ప్రధాని మోడీ పాల్గొనే ఆర్కే బీచ్ జంక్షన్, పార్క్ హోటల్ జంక్షన్, ఆంధ్ర యూనివర్సిటీ ఫుట్బాల్ గ్రౌండ్, సిరిపురం తదితర ప్రాంతాలను సందర్శించి ట్రాఫిక్ నియంత్రణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. డీఐజీ లతో పాటు ఏసిపి కె లక్ష్మణ్ మూర్తి, సిఐలు పైడయ్య, అమ్మి నాయుడు, సిబ్బంది ఆయా ప్రాంతాలను పర్యవేక్షిస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలంకు ఘన నివాళులు



గాజువాక,జూన్ 11,ప్రభాతవార్త:

మాజీ ఎమ్మెల్యే దివంగత నేత పల్లా సింహాచలం చిత్రపటానికి 87వ వార్డ్ వైకాపా సీనియర్ నాయకులు ఇల్లపు రాము పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా 87వ వార్డ్ వైకాపా సీనియర్ నాయకులు ఇల్లపు రాము మాట్లాడుతూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం ప్రజలకు అనేక సేవలను అందించారని అన్నారు. ముఖ్యంగా గాజువాకలో అనేక మందికి పునరావాసం కల్పించారని,కార్మికసమస్యలు పరిష్కరించి వారికి అండగా ఉన్నారని కొనియాడారు.

## ఉక్కు రిటైర్డ్ ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్ అమలకు కృషి చేయాలని ఎంపి లక్ష్మణ్ కి వినతి



గాజువాక,జూన్ 11,ప్రభాతవార్త:

ఉక్కు కర్మాగార రిటైర్డ్ ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్ అమలు చేయాలని కోరుతూ బిజేపి రాజ్యసభ సభ్యులు ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె లక్ష్మణ్ ని బుధవారం గాజువాక బిజేపి నాయకులు కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంపి లక్ష్మణ్ సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని కె ఎన్ ఆర్ తెలిపారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగలి గోపిశ్రీనివాస్ ఆధ్వర్యంలో జనగణనతో కుల గణన కార్యక్రమం విశాఖ జిల్లాలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరవై ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశంలో వున్న బీసీలకు తీవ్ర ద్రోహం నమ్మక చేసిందని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ వ్యాప్తంగా అట్టడుగున ఉన్న పేదల కోసం కులగణన చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెల్లవారు జామున ఘోర ప్రమాదం

**వ్యక్తికి తీవ్ర గాయాలు - స్టీల్ ప్లాంట్ వద్ద ఘటన**



( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

స్టీల్ ప్లాంట్ వద్ద తెల్లవారు జామున ఘోర ప్రమాదం చోటుచేసుకుంది వడ్లపూడి నుంచి ఉదయం విధులకు సత్తిబాబుతో పాటుగా మరొక ఎంప్లాయి విధులకు హాజరవుతున్న సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది.. కోకో వైన్స్ నుంచి వస్తున్న సిఐఎస్ఎఫ్ వాహనం వీరిని డబుల్ ఆర్ ఎం బస్టాప్ దగ్గర ఢీ కొట్టింది.. ఈ ఘటనలో టూ వీలర్ తో ప్రయాణిస్తున్న ఇద్దరు ఉద్యోగులు ఘోర ప్రమాదానికి గురయ్యారు.. వారిలో సత్తిబాబు తీవ్రంగా గాయపడడంతో అతని పరిస్థితి విషమంగా ఉంది.. గాయపడిన వారిని విశాఖ స్టీల్ ప్లాంట్ ఆస్పత్రికి తరలించారు .. స్టీల్ ప్లాంట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

# కేంద్ర ప్రభుత్వ పథకాలతో గిరిజన సాధికారిత

**518 గ్రామాలలో పీ ఎం జుగాపై అవగాహన**

**జిల్లా, మండల స్థాయిలో కమిటీలు:**

**ఈనెల 15 నుండి 30 వరకు గ్రామ సభలు**

**జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్**

పాడేరు,జూన్11 ప్రభాతవార్త

సమగ్రగిరిజనాభివృద్ధే లక్ష్యంగా ప్రధాన మంత్రి దర్తీ అభా జన్ జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ (పీ ఎం జుగా) జనజాతీ ఆదివాసీ న్యా మహా అభియాన్ (పి ఎం జన్మన్) పీ ఎం జన్మన్ పై ఈనెల 15 నుండి 30 వ తేదీ వరకు గిరిజనులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. సమగ్రమైన గిరిజనాభివృద్ధికి పీ ఎం జుగా దోహద పడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలతో గిరిజన సాధికారతకు కృషి చేస్తామని చెప్పారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలులో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అముల చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్య క్రమాలపై చైతన్యవంతం చేస్తామన్నారు. గిరిజన ప్రాంతంలో అత్యంత వెనుకబడిన గ్రామాలను గుర్తించి ప్రత్యేక సదస్సులు నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పిస్తామన్నారు. అర్హులైన లబ్దిదారులను గుర్తించి ప్రభత్వ పథకాలను అందిస్తామని స్పష్టం చేసారు. పాడేరు మండలంలో 260 గ్రామాలు, రంపచోడవరం లో 211 గ్రామాలు, చింతూరు డివిజన్లో 57 గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తామన్నారు. 60 వేల గృహాల నుండి సుమారు 2 లక్షల మందికి లబ్ది పొందుతారని అన్నారు.

**జిల్లా స్థాయిలో పరిపాలనా కమిటీలు ఏర్పాటు**

అర్హులైన లబ్దిదారులను గుర్తించిన ప్రాధాన్యతా క్రమంలో ప్రభుత్వ పథకాలను అమలు తీరును పర్యవేక్షించడానికి జిల్లా స్థాయిలో పరిపాలనా కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షులు, కన్వీనర్లుగా పాడేరు, రంపచోడవరం, చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు సభ్యులుగా గిరిజన సంక్షేమం, వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, డి ఆర్ డి ఏ, ద్వమా, పంచాయతీరాజ్, పి ఐయు, గ్రామీణ నీటి సరఫరా విభాగం, వ్యవహరిస్తారన్నారు. ఎపి ఇపిడి ని యల్ అధికారులు సభ్యులుగా

మండల స్థాయిలో కమిటీ ఎంపిడిఓ (చైర్మన్ ) కన్వీనర్లుగా సహాగిరిజన సంక్షేమాధికారులు, ఎం ఇ ఓలు, వెలుగు, ఉపాధిహామీ ఎపిఓలు, సిడిపి ఓలు, మండల ఇంజనీరింగ్ అధికారులు, అన్ని శాఖ ల ఇంజనీరింగ్ అధికారులను సభ్యులుగా నియమించడం జరిగిందన్నారు.

**లబ్దిదారాలకు అందిస్తున్న సేవలు**

లబ్దిదారులకు ఆధార్కార్డులు రిజిస్ట్రేన్లు, పి ఎం జన్ ధన్ బ్యాంకు ఖాతాలు తెరవడం, కొత్త గ్యాస్ కనెక్షన్లు, ఆయుష్మాన్ హెల్త్ కార్డులు, రేషన్ కార్డులు, కిసాన్ కార్డులు, కులధృవీకరణ పత్రాలు, ఉపాధి హామీ జాబ్ కార్డులు, పోషన్ అభియాన్ నమోదు, 123 రకాలు కార్యక్రమాలు అమలు చేసి గిరిజనులకు లబ్ది కూరుస్తామన్నారు.

రూ. 6896 లక్షల వ్యంతో 22 వసతి గృహాలు మంజూరు పాఠశాలలకు దూరంగా ఉన్న గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య భోజన సదుపాయాలు వసతి సౌకర్యాలు కల్పించడానికి జిల్లాకు 22 హాస్టల్సు మంజూరయ్యాయన్నారు. సర్వ శిక్షా అభియాన్ కింద 11, గిరిజన సంక్షేమ శాఖ నుండి 22 హాస్టల్సు మంజూరయ్యాయని చెప్పారు. 50 నుండి 100 విద్యార్థులకు వసతి సౌకర్యం కలుగుతుందన్నారు. హాస్టళ్ల ఏర్పాటుకు ఎస్ ఎస్ ఏ కింద రూ.6896 లక్షలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. 84 గ్రామాలలో 3863 విద్యార్థులకు లబ్ది చేకూరు తుందన్నారు.

**రూ. 2 కోట్లతో గిరిజన మల్టీపర్పస్ మార్కెటింగ్ కేంద్రాలు**

పాడేరు డివిజన్లో రూ.1కోటి వ్యయంతో, రంపచోడవంర డివిజన్ మారేడుమిల్లి మండలం అకుమామిడి కోట గ్రామంలో రూ. 1 కోటి వ్యయంతో గిరిజన మల్టీపర్పష్ మార్కెటింగ్ కేంద్రాలు మంజూరయ్యాయన్నారు.అటవీ హక్కులు కల్పన పాడేరు డివిజన్ లో 189103 ఎకరాల అటవీ భూములను 112873 మందికి పట్టాలు పంపిణీ చేసామని చెప్పారు. రంపచోడవరం డివిజన్లో 25,145 మంది హక్కుదారులకు పట్టాలు పంపిణీ చేసామన్నారు. పాడేరు డివిజన్లో 2 వేల మందికి రంపచోడవరం డివిజన్ 1496 మందికి పట్టాలు పంపిణీ చేయవలసి ఉందన్నారు. 1550 మొబైల్ టవర్లు ఏర్పాటు చేసి కమ్యూనికేషన్ సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. గ్రామాలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించి వీడియో, ఆడియోల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తామన్నారు. అన్ని సామాజిక వర్గాలను, స్థానిక ప్రజా ప్రతినిధులను, గ్రామైఖ్య సంఘాల సభ్యులను భాగస్వామ్యం చేస్తామన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## నామవరం గ్రామస్థులతో హోం మంత్రి అనిత ముఖాముఖీ

పాయకరావుపేట రూరల్, జూన్ 11, ప్రభాతవార్త



మండలంలోని నామ వరం గ్రామస్థులతో బుధ వారం హోంమంత్రి వంగల పూడి అనిత ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ ఒక్కరి నీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హోం మంత్రి అనిత ప్రజలతో మమేకం అవ్వడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధిం త అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించారు. ఈ సంధర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శిం చారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. జల్లూరు, పందూరు బ్రిడ్జిల నిర్మాణం పనులు త్వరలోనే పూర్తి కానున్నాయన్నారు. రేవు పోలవరాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పాయకరావుపేట పట్టణంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా త్వరలోనే మారుస్తున్నామని అన్నారు. బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీ, స్టీల్ ప్లాంట్ రాకతో పెద్ద సంఖ్యలో స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు రానున్నాయని అన్నారు. త్వరలో పూర్తి స్థాయిలో ఇంటింటికీ కుళాయిల ద్వారా త్రాగు నీరు సరఫరా చేస్తామని తెలిపారు. నామవరం గెడ్డకాలువను వెంటనే శుభ్రం చేయించాలని అధికారులను హోం మంత్రి అనిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ కురందాసు శివ, ఎంపిపి ఇసరపు పార్వతి, తెలుగుదేశం పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ , పార్టీ మండల ప్రెసిడెంట్ చింతలపు ప్రదీప్ (పద్దు), పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గొర్ల లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ పల్లా బాబూరావు, వార్డు మెంబరు షేక్ వెంకా సాహెబ్, తహశీల్దారు గారా ఆనందరావు, మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్ చింతలపాటి రవికుమార్ వర్మ, పంచాయతీ కార్యదర్శి ఎం.మల్లిఖార్జునాచారి, మండలం లోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార దిశగా జనవాణి భరోసా కార్యక్రమం : ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

ఎలమంచిలి, జూన్ 11 ,ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కార దిశగా జన వాణి భరోసా కార్యక్రమం ప్రజల పక్షాన ఉం టుందని ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ అన్నారు. బుధవారం వెంకటాపురం జనసేన పార్టీ కార్యాలయంలో జనవాని కార్యక్రమా న్ని నిర్వహించారు. ప్రజల నుంచి వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించారు. ప్రజల సమస్యల కు జనవాని అండగా ఉంటుందని అన్నారు. ప్రజల ఇబ్బందులు తెలుసుకుని తక్షణమే పరిష్కరిం చాలని వివిధ శాఖ అధికారులకు ఎమ్మెల్యే ఆదర్శించారు. అప్పటికప్పుడు పరిష్కారమయ్యే సమస్యలను తక్షణం పరిష్కరించారు. బయలపూడి రాందాసు, మాజీ జడ్పిటిసి సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు, ప్రకాష్, కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## నూతన సచివాలయ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

ఎలమంచిలి, జూన్ 11, ప్రభాతవార్త



పట్టణంలోని పౌరపాలక సంఘ పరిధి లోని పివి కాంప్లెక్స్ మొదటి అంతస్తులు తులసీ నగర్, పాతవీధి వార్డు సచివాలయా లను నూతన భవనాలను నిర్మించారు. వీటిని బుధవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ లారెన్స్ కంపెనీ హెచ్ఆర్, మెహర్ కుమార్ ప్రారంభిం చారు. లారీస్ కంపెనీ రూ.17.50 లక్షల సిఎస్ఆర్ నిధులతో ఈ నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, మున్సిపల్ డిఈ, మున్సిపల్ ఏఈ నానాజీ, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఉటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, లైన్ కొత్తూరు మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు, కృష్ణ, మైదానం రమేష్, సతీష్, కర్రీ శ్రీను, మెప్మా అధికారి పద్మావతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గిన్నీస్ రికార్డు కోసం ఏపీ కృషికి అంతా సహకరించాలి

అనకాపల్లి, జూన్ 11, ప్రభాతవార్త



విశాఖ వేదికగా యోగా డే..గిన్నీస్ రికార్డు కోసం ఏపీ సర్కార్ కృషి జయప్రదం చేయాలని బీజేపీ మీడియా ప్రతినిధి వెన్నాశ్రీరామమూర్తి పిలుపు నిచ్చారు. విశాఖ వేదికగా ఈ నెల 21న ఎంతో ప్రతిష్టాత్మకం గా నిర్వహించ నున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం అత్యంత కీలకమైందని, ఆ రోజు మనం సాధించబోయే ప్రపంచ గిన్నీస్ రికార్డు కోసం ప్రపంచమంతా ఎదురు చూస్తోందని, ఈ సందర్భంగా విశాఖ పట్నం నగరంలో నిర్వహించనున్న యోగా మహోత్సవంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణ కానుందని ఏపీ రాష్ట్ర బీజేపీ మీడియా కో-ఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి తెలిపారు. కనుక నగర ప్రజలంతా పెద్దసంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహా కార్యక్రమం విశాఖ బీచ్ రోడ్ పరిసరాల్లో ఉదయం 5గంటల నుంచి ప్రారంభం కానుందన్నారు. ఆర్ కే బీచ్ కాళీ మాత గుడి దగ్గర నుండి భీమిలి బీచ్ వరకు 26 కి.మీ పొడవు 247 కంపార్టుమెంట్‌లలో యోగా నిర్వహిస్తారన్నారు. జూన్ 20 రాత్రి 2గంటల నుంచి యోగా కేంద్రాలకు అను మతిస్తారని తెలియ జేసారు. ప్రధాని సమక్షంలో ఈ యోగా మహోత్సవం జాతీయ స్థాయిలో ప్రాధాన్యతను సంతరించుకున్నదని ఆయన పేర్కొన్నారు. కాగా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రపంచ స్థాయిలో రికార్డు సృష్టించే విధంగా నిర్వహించాలని అధికారులకు, నిర్వాహ కులకు, కూటమి నాయ కులకు సూచించినట్లు వెన్నా శ్రీరామమూర్తి తెలిపారు. యోగాను భారతీయుల ఆరోగ్యానికి ఓ విలువైన సంపదగా పేర్కొంటూ, ప్రజల్లో ఆరోగ్యవంతమైన జీవనశైలిని పెంపొందించేందుకు ఇది గొప్ప వేదిక అవు తుందని వివరించారు. ప్రధానమంత్రి మోదీ స్వయంగా యోగా చేయడం ప్రజలకు ఒక ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అన్ని వయస్సుల వారు పాల్గొనవచ్చుని, పాల్గొనదలచిన వారు తమతో పాటు యోగా మెట్, తాగునీటి బాటిల్, సౌకర్యవంతమైన దుస్తులు తీసుకురావాలన్నారు. "ఈ విశేష సందర్భంలో విశాఖపట్నం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, తమ ప్రేమాభిమానాలను ప్రధాన మంత్రికి వ్యక్తపరచాలని, ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం" అని వెన్నా శ్రీరామమూర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలు ట్రాఫిక్ నియంత్రణలు, పార్కింగ్ ఏర్పాట్లు ఇతర కార్యకలాపాలపై అధికారిక సమాచారం త్వరలో విడుదల కానున్నదని శ్రీరామమూర్తి తెలిపారు.

## ఏరువాక కార్యక్రమంలో జనసేన నేత 'బోడపాటి'

నక్కపల్లి, జూన్ 11, ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండలం గడ్డ పాలెం గ్రామంలో బుధవారం జరిగిన ఏరువాక పౌర్ణమి ఖరీఫ్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర హోం మంత్రి వంగల పూడి అనిత ఏరు పూసి దుక్కు దున్ని విత్తనాలు జల్లే కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు పాల్గొన్నారు.

## గురుకుల ప్రిన్సిపాల్‌గా సత్యవేణి

రాజవొమ్మంగి, జూన్ 11, ప్రభాతవార్త



రాజవొమ్మంగి ఏ.పి.గిరిజన సంక్షేమ గురుకుల బాలికొన్నత పాఠశాల ప్రిన్సిపాల్‌గా సత్యవేణి బుధవారం విధుల్లోకి చేరారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం నుండి ఆమె భాధ్యతలను స్వీకరిం చారు. మారేడుమిల్లి నుండి సత్యవేణి బదిలీపై రాజవొమ్మంగి వచ్చారు. ఇప్పటివరకూ పనిచేసిన ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం అన్నమయ్య జిల్లా పీలేరు బదిలీ అయ్యారు. గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ సంతోషకుమారికి బాధ్యతలను అప్పగించడం జరిగిందని సుబ్రమణ్యం అన్నారు.

## గ్రామాల్లో ధార్మిక జట్లు బలపరచాలి : ఉత్తరాంధ్ర ధర్మ ప్రచారక్ ఆడారి గంగాధర్

ఎలమంచిలి, జూన్ 11, ప్రభాతవార్త



సమరసత సేవా ఫౌండేషన్ ద్వారా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ధార్మిక జట్లుకు తరచూ సమావేశాలు నిర్వహిస్తూ జట్టు సభ్యులుకు కార్యక్రమాలపై అవగాహన కల్పించడం ద్వారా అధిక సంఖ్యతో కార్యక్రమాలు జరుగుతాయని ఉత్తరాంధ్ర జోనల్ ధర్మ ప్రచారక్ ఆడారి గంగాధర్ అన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో సాయి బాబా గుడి వద్ద మండల కమిటీ సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆడారి గంగాధర్ మాట్లాడుతూ గ్రామాల్లో దేవాలయ కేంద్రంగా జరుగుతున్న వారం వారం భజన, రెండవ శనివారం సత్సంగం, ఏకాదశి నగర సంకీర్తన, పౌర్ణమి హారతి చేయిస్తూ ప్రజలను దేవాలయ కేంద్రంగా రప్పించే విధంగా భక్తి భావం పెంపొందిస్తూ ధార్మిక జట్లు ద్వారా ఈ నాలుగు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాలు నిర్వహించేందుకు ధార్మిక జట్లు వేయాల్సి ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజాన సత్యనారాయణ, సహ కన్వీనర్ నర్సింగరావు, కమిటీ సభ్యులు చీపురుపల్లి అప్పలనాయుడు, రాఘవ, సత్యనారాయణ, సంజీవ్, అంకిరెడ్డి నర్సింగరావు, ఎలమంచిలి సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ చింతకాయల అమ్మోరియా పాల్గొన్నారు.

## నాగలి పట్టి పొలం దున్నిన ఎమ్మెల్యే

కశింకోట, జూన్ 11, ప్రభాతవార్త

ఏరువాక కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని సోమవరం గ్రామంలో పల్లె నిద్రలో భాగంగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఎడ్లకు పూజ చేసి నాగలితో పొలం దున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావుతో కలిసి కొణతాల మాట్లాడారు. ప్రతీ సంవత్సరం జ్యేష్ఠ పూర్ణిమనాడు ఏరువాక పున్నమినీ రైతులందరూ జరుపుకొంటారని తెలిపారు. రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ ఏడాది కూడా వర్షాలు సమృద్ధిగా కురిసి వ్యవసాయం రైతులకు పండుగగా మారాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్తమ రైతులను శాలువాతో సన్మానించారు. నాగలితో పొలం దున్నడమే కాకుండా, ట్రాక్టర్‌తో కూడా పొలాన్ని దుక్కి దున్నిన తరువాత నవధాన్యాలు జల్లారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహనరావు, డి.అర్.సి ఎడి శ్రీధర్, సుబ్రమణ్యం, అనకాపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు సరితా, శిరీష, బి.సి.టీ కే.వీ.కే కోఆర్డినేటర్ శైలజా, శాస్త్రవేత్తలు విజయ్ రాగిణి, శ్రీహరి, అనకాపల్లి పశుసంవర్ధక శాఖ సహాయ సంచలకులు సౌజన్య, పశు వైద్యులు ఆల్ఫన్ జార్జ్, మండల వ్యవసాయ శాఖ అధికారి స్వప్న వివిధ శాఖల అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగును కలిసిన 'తోట'

నక్కపల్లి, జూన్ 11, ప్రభాతవార్త



ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ లను జనసేన పార్టీ నాయకులు, ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ గ్రంధాల సంస్థ చైర్మన్ తోట నగేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ సంద ర్భంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీకి సంబంధించిన పలు విషయాలు హరి ప్రసాద్‌తో తోట నగేష్ మాట్లాడారు. ఆవిర్భావం జనసేన పార్టీకి సంబంధించిన పలు విషయాలు హరిప్రసాద్ తోట నగేష్ మాట్లాడారు.

## కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా నేడు సంబరాలు..

ఎలమంచిలి, జూన్ 11, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా నేడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో సాయంత్రం నాలుగు గంటలకు సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్ల శివ నారాయణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్న నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : అనకాపల్లి డి.ఎస్.పి. శ్రావణి

కసింకోట, జోన్ 11, ప్రభాతవార్త

నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, కశింకోట మండలంలోని సోమవారం గ్రామంలో ఈ రోజు ప్రజలలో, యువతలో మత్తుపదార్థాల వినియోగం, సైబర్ మోసాలు, ఆన్లైన్ బెట్టింగ్, పోక్సో చట్టం తదితర విషయాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎస్డీపిఓ ఎం.శ్రావణి, సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లు స్వామి నాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. వారు గ్రామస్తులకు, యువతకు మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన పరిణామాలు మరియు సైబర్ నేరాలపై వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి శాసనసభ్యులు కొనతాల రామకృష్ణ హాజరై, పోలీస్ శాఖ చేపట్టిన చైతన్య కార్యక్రమాలను అభినందించారు. సోమవారం గ్రామ సర్పంచ్ గొంతిన శ్రీను, కశింకోట మండలానికి చెందిన ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పోలీసు అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండమని, మత్తుపదార్థాల నుండి దూరంగా ఉండమని, మరియు మత్తుబాధిత సమాజ నిర్మాణంలో పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## పేట అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.400 కోట్లతో పలు అభివృద్ధి పనులు

### రాష్ట్ర హోం శాఖామంత్రి వంగలపూడి అనిత -పేట ప్రజలకు సేవ చేయడం నా పూర్వజన్మ సుకృతం -పేట పట్టణంలో టీడీపి కార్యాలయాన్ని ప్రారంభించిన హోం మంత్రి -నియోజకవర్గ కేంద్రం పేట పట్టణంలో పార్టీ కార్యాలయం ప్రారంభం ఒక శుభపరిణామం -ప్రజా ప్రతినిధులు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

పాయకరావుపేట, జూన్ 11, ప్రభాతవార్త



ఏడాది కాలంలో నియోజకవర్గంలో రూ.400 కోట్లటీ పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు రాష్ట్ర హోం వ్యవహారాలు, విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మండల టిడిపి నూతన అధ్యక్షులు చింతలపు ప్రదీప్ (పద్దు), పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ళ వరహాలు బాబుల ఆధ్వర్యంలో కూటమి పార్టీల నాయకులు, అధిక సంఖ్యలో హాజరైన కార్యకర్తలు, అభిమాన గణం సమక్షంలో పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన టిడిపి కార్యాలయాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆమె టిడిపి అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త కొప్పిశెట్టి వెంకటేష్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్, ఆ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు,టిడిపి నాయకులు లాలం కాసినాయుడు, కొప్పిసెట్టి కొండబాబు, బుజ్జి, పెదిరెడ్డి శ్రీను, చింతకాయల రాంబాబు, విలియం కేరి, రమా కుమారి, వేములపూడి అప్పారావు సహా పార్టీ శ్రేణులతో కలిసి ఆమె వేద పండితుల మంత్రో శ్చరణల నడుమ ప్రత్యేక పూజల అనంతరం పార్టీ కార్యాలయంలోకి వేశించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ పాయకరావుపేటలో పార్టీ కార్యాలయం ప్రారంభం ఒక శుభపరిణామన్నారు. పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడం తన పూర్వజన్మ సుకృతమని అన్నారు. నాయకులు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. 2024 ఎన్నికల్లో 44 వేల ఓట్ల మెజార్టీతో ఈ నియోజకవర్గ వాసులు తనను ఆశ్వీరదించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు.నియోజకవర్గంలో గత సంవత్సర కాలంలో 400 కోట్ల రూపాయల విలువ కాగల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయన్నారు. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్, స్టీల్ ప్లాంట్ తదితర పరిశ్రమలు త్వరలో ఏర్పాటు కాబోతున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులతో పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం మరో విశాఖపట్నంలా అభివృద్ధి చెందబోతుందన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నట్లు రాష్ట్ర హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు సహా పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, అభిమానులు పలువురు పాల్గొన్నారు.

## జడ్డంగి పి.హెచ్.సిలో చేతిపంపు నూతన నిర్మాణ పనులు

రాజవొమ్మంగి, జూన్ 11, ప్రభాతవార్త

వార్త ప్రభావం



ఈనెల 10 తేదీన 'నలభై గ్రామాల కు వైద్యుడు ఒక్కడే... కనీస సౌకర్యాల కొరత దారుణ పరిస్థితి' అంటూ వార్త వెలువడింది. బుధవారం రాజవొమ్మం గి ఎంపిపి గోము వెంకటలక్ష్మి నిధులు తో జడ్డంగి పి.హెచ్.సి ఆవరణలో నూతన చేతి పంపు నిర్మాణ పనులకు సర్పంచ్ కొంగర మురళీ కృష్ణ, ఎంపి టిసి కానెం అచ్చియ్యమ్మ డా. నాగార్జున పూజలను చేసారు. డ్రిల్లింగ్ పనులు పూర్తి అయ్యాయి. రోగులకు నీటి సమస్యను తీర్చాలంటూ వార్తలో వివరించడం జరిగింది. డా.నాగార్జున, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, ఎంపిటిసి కానెం అచ్చియ్యమ్మ, కానెం బాబ్జి, వైద్య సిబ్బంది నూకాలమ్మ, కుమారి, వరలక్ష్మి, లీలావతి, పాప, రమణమ్మ, ఆశ వర్కర్ వసంత. కుమారి పాల్గొన్నారు.

## కళాకారుల బకాయి సొమ్ము చెల్లించాలి : కళాకారుల సంఘం అధ్యక్షులు అప్పలరాజు డిమాండ్

డుంబ్రిగుడరూరల్, జూన్ 11ప్రభాతవార్త

కళాకారుల బకాయి సొమ్ము చెల్లించాలని మన్య సీమ కళాకారుల మండల అధ్యక్షులు ఎం. అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2018 సంవత్సరంలో జన్మభూమి, గ్రామదర్శిని కార్యక్రమాలపై కళాజాత ద్వారా అరకు నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతి పంచాయతీ గ్రామాలలో గిరిజనులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. 2019 సంవత్సరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతో కళాకారులకు రావలసిన సొమ్ము నిలిచిపోవడంతో పలు ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి సుమారు ఏడాది గడుస్తున్న ఇప్పటివరకు కూడా కళాకారులకు బకాయి సొమ్ము చెల్లించకపోవడం బాధాకరమన్నారు. జన్మభూమి, గ్రామదర్శిని వంటి కార్యక్రమాలపై ప్రభుత్వం తరపున గిరిజనులకు అవగాహన పరుస్తూ కళారూపంలో చూపించడం జరిగిందన్నారు. కళాకారులు కేవలం కలనే నమ్ముకుని కుటుంబమంతా జీవనం సాగిస్తున్నామని చెప్పారు. ఈ విషయంపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గత బకాయి సొమ్ము కళాకారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది కూటమి ప్రభుత్వం పాలనలో అభివృద్ధి..సంక్షేమం

### రెండు కళ్లుగా సిఎం చంద్రబాబు పాలన -రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, అల్లూరి జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి.. వీడియో సందేశం

పాడేరు,జూన్11, ప్రభాతవార్త



అందరికీ నమస్కారం. అల్లూరు సీతారామరాజు జిల్లా ప్రజా ప్రతినిధులకు.. అధికారులకు ప్రజలకీఅందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు.. మన కూటమి ప్రభుత్వం వచ్చి ఇప్పటికి సంవత్సరం పూర్తయిందనీ రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, అల్లూరి జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు. బుధవారం మంత్రి సంధ్యారాణి వీడియో ద్వారా ఏడాది కూటమి పాలనపై జిల్లా ప్రజలకు సందేశాన్ని పంపించారు.మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో మీ అందరికీ తెలుసు, సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకెళ్లడం మీ అందరికీ తెలుసన్నారు. ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గిరిజనులకు డోలీ మోతలు ఉండకూడదనీ.. గిరిజనులందరికీ త్రాగునీరు అందాలని, విద్యా ,వైద్యం అందరికీ అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల కంటే మన అల్లూరి జిల్లాకే ఎక్కువగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో, మన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చొరవతో మన అల్లూరి జిల్లాలో దాదాపుగా 495 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసుకుంటున్నామన్నారు. అలాగే ఈ సంవత్సరకాలం పాటు మనం చాలా వరకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసుకున్నామని. ఈరోజు 40 కోట్ల వరకు అభివృద్ధి పనులకు కూడా ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నామన్నారు. మొన్ననే మన గిరిజన పిల్లలంతా కూడా 21,000 మంది పిల్లలు యోగా చేసి ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారనీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో మన గిరిజన పిల్లలు శబాష్, చాలా బాగా చేశారు. 108 సార్లు వల్ సూర్య నమస్కారాలు చేయటం అందరికీ కూడా చాలా ఆనందంగా అనిపించిందన్నారు. ముఖ్యంగా సిఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేకంగా అభినందించడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా భద్రతా కారణాల దృష్ట్యా నేను అల్లూరి జిల్లారాలేకపోతున్నాను. అల్లూరు సీతారామరాజు జిల్లా, త్వరలో మళ్ళీ నేను రావడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సర కాలం పాటు సహకరించి నటువంటి అందరు అధికారులు, ప్రజలందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసుకుంటూ, మీ అందరికీ ఎప్పుడూ కూడా అందుబాటులో ఉంటూ, మీ అందరికీ కూడా ఏ కార్యక్రమం కావాలన్నా కూటమి ప్రభుత్వం లోనే ఖచ్చితంగా జరుగుతుంది. ఏ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమం కావాలన్నా కూటమి ప్రభుత్వం లోనే జరుగుతుంది కాబట్టి మీ సోదరిగా మీకు ఎప్పుడూ అందుబాటులో ఉంటాననీ.. థాంక్యూ.. నమస్తే అంటూ మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు.

## లబ్బర్తి దుర్గాదేవి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం

రాజవొమ్మంగి, జూన్ 11, ప్రభాతవార్త



బుధవారం లబ్బర్తి శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి ఆలయంలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సూచనలతో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు తాము సూరిబాబు ఆధ్వ ర్యంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం జరిగింది. లబ్బర్తి, నెల్లిమెట్ల, లాగరాయి గ్రామాలకు చెంది పాఠశా లకు సిద్ధమైన, 25 మంది పిల్లలు వారి తల్లిదండ్రులతో జరిగిన కార్యక్రమానికి ఎం.ఇ.ఓ టి.సూరయ్యరెడ్డి, పంచాయితీ కార్యదర్శి సన్నీ వరయ్య ముఖ్య అతిధులుగా ఆశీర్వదించారు. పురోహితులు పుల్లభట్ల ఆంజనేయ శర్మ, రవితేజ శర్మలు చిన్నారులతో సాంప్రదాయంగా పూజ కార్యక్రమలను చేయించారు. దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వారు పంపిణి చేసిన పలకలు, బలపాలతో అక్షరాభ్యాసాన్ని చేయించారు. ఈక ఆదినారాయణ, ఈక చిన్న నాగరాజు, ఈక శ్రీను, ఈక స్వర్ణలత సుర్ల రమణ, రెడ్డి అప్పలనాయుడు, మాడెం కళ్యాణం, ఈక శ్రీరామ్ కుమార్, తాము మనోహర్ బాబు, అంగన్వాడీ వర్కర్స్. మంగయమ్మ,, పల్లెటి విశ్రాంతి, లబ్బర్తి అంగన్వాడీ 1,2.టీచర్స్ పాల్గొన్నారు.

## బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో ప్రవేశ దరఖాస్తులు స్వీకరణ : హెచ్.ఎం.నాగసుశీల

రాజవొమ్మంగి, జూన్ 11, ప్రభాతవార్త



రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో మూడోతరగతి నుండి పదోతరగతి వరకూ విద్యాభ్యాసం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు నాగసుశీల తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో చేరే విద్యార్థినులు స్టడీ సర్టిఫికెట్లు, కుల ధ్రువపత్రం, ఆధార్, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువపత్రం, తల్లితో కలిపి బ్యాంకు జాయింట్ ఖాతా పుస్తక జిరాక్స్ కాపీలతో బాటు రెండు పాస్ ఫోటోలు కూడా తీసుకొని పాఠశాల పనిచేసే వేళల్లో సంప్రదించాలన్నారు. ఎస్టీలు 17, ఓ.సి.. 10, ఎస్.సి.. 8 సీట్లు ఉన్నాయని అన్నారు. విశాలమైన ఆటస్థలం, చక్కటి విద్యా బోధన, మెనో ప్రకారం భోజనం, వసతి సౌకర్యం ఉందని అన్నారు. తల్లిదండ్రులకు మాత్రమే సెలవు రోజుల్లో తమ పిల్లలను కలిసే అవకాశమని తెలిపారు. వారానికి ఒకసారి ప్రభుత్వ వైద్య పరీక్షలను చేయించడం జరుగుతుందన్నారు. 2024-2025 సంవత్సర పదవ తరగతి పరీక్షలలో మండలంలో రెండో స్థానాన్ని మేరీ దాన్యశ్రీ 549/ 600 మార్కులు సాధించి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతులు మీదుగా పురస్కారాన్ని అందుకోవడం జరిగిందని హెచ్.ఎం.నాగసుశీల వెల్లడించారు. ఇదే కాకుండా 18 ప్రధమ స్థానం, 5 ద్వితీయ స్థానం, 2 తృతీయ స్థానాలను సాధించారన్నారు. ఈకార్యక్రమంలో ఎన్.వి.ఎల్ దేవి, ఎం.చంద్రావతి, ఎం.అలీషారాణి, డి.శ్రీదేవి, ఎం.శిరోమణి, కె.వనిత, సి.హెచ్.స్వర్ణలత పాల్గొన్నారు.

## సింగంపల్లి ఏడూళ్ళమ్మ ఆలయం వద్ద అన్నదానం

రాజవొమ్మంగి, జూన్ 11, ప్రభాతవార్త



బుధవారం తంటికొండ పంచాయితీ సింగంపల్లి జాతీయ రహదారి ప్రక్కనే గల గాంధీనగర్‌లో గల ఏడూళ్లమ్మ తల్లి ఆలయం వద్ద గ్రామస్తులు ఐక్యంగా అన్నదాన కార్యక్రమాన్ని చేశారు. 500 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు అనంతరం భోజనాలను చేశారు. ఈనెల 8, 9, 10 తేదీల్లో అమ్మవారి ఆలయం వద్ద పండుగలను చేశారు. వెలిశెట్టి నాగేంద్ర ప్రసాద్, వెలిశెట్టి రాంబాబు, ఆలయ కమిటీ పున్నపు వెంకటేశ్వరరావు, పున్నపు తమ్మారావు, ఆవూరి పెదకాపు, ఆవూరి లోవరాజు, సత్తిబాబు, ప్రసాద్, ఎల్లం సత్యనారాయణ, స్థానికులు, భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## కాజ్ వే కూలింది... రెండు గ్రామాలకు ఇబ్బందులు



రాజవొమ్మంగి, జూన్ 11, ప్రభాతవార్త

మారేడుబాక పంచాయితీ ఊర్లకులపాడు గ్రామం నుండి కోసూరివారి వీధి, జి.శరభవరం గ్రామాలకు బి.టి రహదారి మధ్యలో కల్వర్టు కూలి పోయిందని సర్పంచ్ తొంటా ఆదిరాజు తెలిపారు. భారీ వాహనాలు రాక పోకలు కారణంగా కూలిపోయినట్లు అయన అన్నారు. రెండు గిరిజన గ్రామాలకు రాకపోకలు ఇబ్బందులు కారణంగా సమస్యను జిల్లాకలెక్టర్, ఐ.టి.డి.ఓ పి.ఓ దృష్టికి తీసుకొని వెళ్లడం జరుగుతుందన్నారు.

## పాడేరు డివిజన్‌లో 13న విద్యుత్ సరఫరా అంతరాయం

పాడేరు,జూన్11, ప్రభాతవార్త

ఈ నెల 13వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు పాడేరు డివిజన్‌లోని జి.మాడుగుల సబ్స్టేషన్‌లో సొలభం ఫీడర్ మరమ్మతులు నిమిత్తం సొలభం, వంతల, పెదలోచలి, గడతూరు గ్రామాలకు, కొయ్యూరు సెక్షన్‌లోని చీడిగుమ్మల ఫీడర్ మరమ్మతులు నిమిత్తం రామన్నపాలెం, గోపవరం, లింగాపురం, నిమ్మలగెడ్డ గ్రామాలకు, హుకుంపేట సబ్ స్టేషన్‌లో సంతారి ఫీడర్ మరమత్తులు నిమిత్తం సంతారి,ఉప్పా రాష్ట్ర, పెదగరువు, మత్స్యపురం గ్రామాలకు చింతపల్లి సబ్స్టేషన్ లో పెదవలస ఫీడర్ మరమత్తులు నిమిత్తం పెదవలస, సంకాడ, నిమ్మలపాలెం గ్రామాలకు మరియు అనంతగిరి సెక్షన్ లో 33 కేవీ భీమవరం పీడర్ మరమత్తులు నిమిత్తం భీమవరం, భీంపోల్, గరుగుబిల్లి గ్రామాలకు అంతరాయం ఉండును వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఇన్చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్.సి హెచ్ పాత్రుడు పేర్కొన్నారు.

## ఏజెన్సీ ఏటిడబ్బులకు బదిలీలు.. పాడేరు ఏటిడబ్బుగా జి.అఖిల

పాడేరు,జూన్11, ప్రభాతవార్త

పాడేరు డివిజన్‌లో పనిచేస్తున్న పలువురు మండల గిరిజన సంక్షేమ శాఖ అధికారులను(ఏటిడబ్బు) బదిలీ చేస్తూ గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎస్.భార్గవి ఉత్తర్వులు జారీ చేసారు. పాడేరు ఏటిడబ్బుగా ఇంచార్జ్ డీడీగా విధులు నిర్వహిస్తున్న ఎల్.రజనీని మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం ఏటిడబ్బుగా బదిలీ చేసారు. పాడేరు ఏటిడబ్బుగా జి.అఖిలను నియమించారు. ఈమె విశాఖ నుంచి బదిలీపై వస్తున్నారు. అలాగే అనంతగిరి ఏటిడబ్బుగా ఎం.శ్రీనివాసరావు నియమించగా అరకు ఏటిడబ్బుగా విధులు నిర్వహించిన ఎం.మల్లికార్జున రావును శ్రీకాకుళం జిల్లా మందస బదిలీ కాగా జి.మాడుగుల ఏటిడబ్బుగా వి.నాగశిరీష నియమించగా, కే.వెంకటరమణ అరకు ఏటిడబ్బుగా నియమితులయ్యారు. పాడేరు ఆర్‌డబ్బు ఎస్‌ఈఈగా బివివి నాగేశ్వరరావును ఆ శాఖ ఉన్నతాధికారులు నియమించారు.పాడేరు ఈఈగా విధులు నిర్వహించిన జవహర్ కుమార్ పదవీ విరమణ కావడంతో ఈఈగా నాగేశ్వరరావును నియమించారు.

## సాయి మెరైన్ యాజమాన్యంతో చర్చలు సఫలం.. ఆందోళన విరమణ!

నక్కపల్లి, జూన్ 11, ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండలం గుడివాడ గ్రామపంచాయతీ పరిధిలో గల సాయి మెరైన్ కంపెనీ వద్ద గుడివాడ గ్రామ పంచాయతీ ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సాయి మెరైన్ యాజమాన్యంతో గ్రామ పెద్దలు చర్చలు నిర్వహించారు. ఈ చర్చలు సందర్భంగా గుడివాడ గ్రామపంచాయతీ కి సాయి మెరైన్ యాజమాన్యం ఇచ్చినటువంటి హామీలన్నిటిని అమలు చేయడం కోసం యాజమాన్యం అంగీకరించడం జరిగింది. సి.ఎస్.ఆర్ నిధులు గ్రామ అభివృద్ధికి ఖర్చు చేయడానికి, స్థానికులకు ఉద్యోగాలు ,ఉపాధి అవకాశాలు కల్పించడానికి కంపెనీలో వాడుతున్నటువంటి వ్యర్థ రసాయన జలాలను శుద్ధి చేసి కంపెనీ వాడుకోవడానికి, కంపెనీ బయటికి చుక్క నీరు కూడా రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని యాజమాన్యం అంగీకారానికి వచ్చారు. గ్రామ ప్రజలు అవసరాల కొరకు అంబులెన్స్ అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు కంపెనీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేసి ఆందోళన విరమించారు. ఏ సమస్య వచ్చినా సామరస్యంగా పరిష్కారం చేయడానికి యాజమాన్యం ఎప్పుడు ముందుంటుందని యాజమాన్యం తరపున ఎండి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమారి శ్రీనుబాబు, మాజీ సర్పంచ్ పి.శ్రీపతి రాజు, ఎస్.వెంకటరాజు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం సత్యనారాయణ, నాయకులు ఎం రాజేష్, బి రాంబాబు, డి.నానాజీ, ఎం.రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం అమలులో జిల్లా అగ్రస్థానంలో నిలిచింది

### రూ.728 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు : జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్





పాడేరు, జూన్ 11, ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకం అమలులో జిల్లా అగ్ర స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. బుధవారం కళాశాల మైదానంలో నిర్వహించిన ద్వామా ఆధ్వర్యంలో జూనియర్ సుపరిపాలన స్వర్ణాంధ్ర ప్రదేశ్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గిరిజన సంక్షేమం, ఎస్ ఎం ఐ, రహదారులు భవనాల శాఖ, ద్వమా విభాగాలలో రూ.728 కోట్ల పనులకు శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో రూ.600 కోట్ల ఉపాధి హామీ పనుల షెల్ఫ్ సిద్ధం చేసామని చెప్పారు. 5.250 కోట్లతో భూములను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఆయా భూముల్లో కాఫీ, మిరియాలు, రాజ్మా పంటలను సాగు చేయాలన్నారు. గత ఏడాది ఉపాధి శ్రామికులకు 65 శాతం పనులను కల్పించామన్నారు. ఈ ఏడాది జాబ్ కార్డుదారులకు 100 రోజులు పనిదినాలు కల్పించడానికి అన్ని విధాలు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రాష్ట్రాభివృద్ధికి విజన్ స్వర్ణాంధ్ర 2047 అమలు చేస్తున్నారని చెప్పారు. సచివాయలం, మండల స్థాయి, జిల్లా స్థాయిలో విజన్ డాక్యుమెంటు తయారు చేయడం జరిగిందన్నారు పర్యాటకం, సేవా రంగాలలో 15 శాతం వృద్ధి రేటు సాధించడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. రూ.14480 కోట్ల జిడిపి సాధించామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతీ సమావేశంలోను అరకు కాఫీ గురించి చర్చిస్తారన్నారు. రానున్న మూడేళ్లలో లక్ష ఎకరాలలో కాఫీ విస్తరణకు ముఖ్య మంత్రి ఆదేశాలు జారీ చేసారని చెప్పారు. ఈ ఏడాది 30 ఎకరాలలో కాఫీ సాగును విస్తరిస్తున్నామని అన్నారు. కిలో కాఫీని రూ.525 లకు విక్రయించడం జరిగిందన్నారు. కాఫీ రైతులకు సుమారు రూ.4 లక్షల వరకు ఆదాయం సమకూరిందన్నారు. పాడేరులో గత ఏడాది కొనుగోలు దారులు విక్రయదారుల సమావేశం నిర్వహించామని చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖలో రూ.40 కోట్ల పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రోడ్లు, భవన నిర్మాణాలు మంజూరు చేసామన్నారు. ఆర్టికల్ 275 కింద పనులు మంజూరు చేసామన్నారు. పంచాయతీ రాజ్ కింద శంకుస్థాపనలు చేసామన్నారు. రూ.9 కోట్లతో 7 పనులు 5.325 కోట్ల పనులను ఉపముఖ్యమంత్రి మంజూరు చేసారన్నారు. నీటి పారుదల కింద చిన్న నీటి పారుదల కింద్ర రూ.12 కోట్లు ఖర్చు చేసి 4 వేల ఎకరాలకు సాగునీరందించామన్నారు. అర్హులైన గిరిజన కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్తు ఉచితంగా అందిస్తున్నామన్నారు. పాడేరు మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్వినయోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ్, ఆర్టీసి చైర్మన్ దొన్ను దొర, ఎస్డీని ఎం వి లోకేశ్వరరావు, ఎన్ ఎం ఐ ఇ ఇ రాజేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ కె. వేణుగోపాల్, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందరబాబు, ఉపాధి హామీ శ్రామికులు, గ్రామైఖ్య సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ఐటిడిఎలో ఫుల్ టైం పీ.ఓ, ఫుల్ టైం డి.డిని నియమించాలి

### దండకారణ్య విమోచన సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్రామార్క్ రాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపల్లి కాంతరావు



పాడేరు,జూన్11, ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలన్ని గాడిలో నడవలంటే పూర్తి స్థాయి డి.డి (గిరిజన సంక్షేమ), పూర్తి స్థాయి పాడేరు ఐటీడిఏ ప్రాజెక్టు అధికారిని నియమించాలని దండకారణ్య ఉద్యోగ సమితి (డి.ఎల్.ఓ) రాష్ట్ర అధ్యక్షులు కొర్ర మార్క్ రాజ్, ప్రధాన కార్యదర్శి కొండపల్లి కాంతారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గత రెండు సంవత్సరాలుగా ఇంచార్జ్ ప్రాజెక్టు ఆఫీసర్స్‌తో నడుస్తున్న పాడేరు ఐటీడిఏ ఆదివాసుల సమస్యలపై సరిగ్గా స్పందించక పోవడమే కాకుండా, ఆదివాసి విద్యార్థుల మరణాలను అరికట్టుటకు చర్యలు తీసుకోకుండా విద్యార్థుల ప్రాణాలను సహితం గాలికి వదిలేసారని, అంతే కాకుండా ఇంచార్జ్ డి.డి రజని అనుసరిస్తున్న తీరుతో పాడేరు ఐటీడిఏ పరిధి ఆశ్రమ పాఠశాలలో అనేక మంది ఆదివాసీ విద్యార్థులు పాఠశాల్లోనే ప్రాణాలు విడిచారని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. ఈ విషయంపై విద్యార్థి, ఉద్యోగ,ప్రజా సంఘాలు, ఎన్నిసార్లు ఉన్నతాధికారులకు విజ్ఞాప్తి చేసిన అధికారులు కూడా విద్యార్థి మరణాలు ఆపడానికి సరైన చర్యలు తీసుకోకుండా ఇంచార్జ్ డి.డి రజనికే వత్తాసు పలికారని ఫలితం రోజు రోజుకు విద్యార్థుల ఉనికి భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారయ్యిందని వారు ఆరోపించారు. విద్యావ్యవస్థపై బాధ్యత యుతంగా వ్యవహరించాల్సిన పాడేరు గిరిజన సంక్షేమ ఇంచార్జ్ డి.డి రజని పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతూ గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆదేశాలను బేఖతార్ చేసి ఆశ్రమ పాఠశాలల్లో యాభై శాతం(50%) పై బడి సబ్జెక్టు టీచర్లను స్కూల్ అసిస్టెంట్స్ ను డిప్యూటీ వార్డున్లు గా నియమించి అవినీతికి పాల్పడటం వలనే,ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల ఫలితాలు రాష్ట్రంలో నలభై ఏడు (47%) శాతం తో (లీస్ట్) చిట్టచివరి స్థాయికి పడిపో యిందని, ఫెయిల్ ఐనా 53% యాభై మూడు శాతం మంది విద్యార్థుల భవిష్యత్‌కు ఎవరు బాధ్యత వహిస్తారని వారు ప్రశ్నించారు. కేవలం ఈమే సబ్జెక్ట్ టీచర్స్‌ను డిప్యూటీ వార్డున్లుగా నియమించడం వలనే ఆయా టీచర్స్ బోధనవైపు దృష్టి కేంద్రికరించ లేకపోయారని వారు అన్నారు. పదవ తరగతి ఫలితాలు విఫలమవ్వడాన్ని స్థానిక హెచ్ఎం మరియు సబ్జెక్ట్ టీచర్స్‌పై నెపం మోపడం డిప్యూటీ వార్డెన్ల ను నియమించుకునే బాధ్యత హెడ్ మాస్టర్‌లదేనని డి.డి రజని దిగజారుడు తనానికి నిదర్శనమని వారు విమర్శించారు. సదరు ఇంచార్జ్ డి.డి రజని వైఖరికి నిరసనగా ఏజెన్సీ నుండి భర్తరఫ్ చెయ్యాలని ఆదివాసీ ప్రజా సంఘాలు ఒకవైపు డిమాండ్ చేస్తుంటే మరో వైపు ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో అవకతవకలకు పాల్పడి బదిలీల తీరు అస్తవ్యస్తం చేసారనీ, జువేనైల్ జస్టిస్ కమిటీ ఆదేశాలను, ఆదేశాలుగా కాకుండా తనకు నచ్చినట్టు చేసారని అన్నారు. బాలికల పాఠశాలల కు సంబంధించి జువేనైల్ జస్టిస్ కమిటీ ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహారించారనీ వారు ఆరోపించారు. ఇదిలా మళ్లి పాడేరులోనే ఇంచార్జ్ డిడిగా తిష్టవేయడానికి ప్రయత్నం చేస్తున్నట్టు తెలిసిందని, ఇదే జరిగితే పరిణామలు తీవ్రంగా ఉంటాయని వారు హెచ్చరించారు. పాడేరు ఐటీడిఏకు పూర్తిస్తాయి ప్రాజెక్టు అధికారి, పూర్తిస్తాయి డిడిని నియమించాలని కొర్రా మార్క్ రాజ్ కొండపల్లి, కాంతరావు డిమాండ్ చేశారు.

## 11ఏళ్ల ప్రధాన మంత్రి పాలన స్వర్ణ యుగం

### బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథ రాజు



పాడేరు, జూన్11, ప్రభాతవార్త

ప్రధాన నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలన స్వర్ణయుగం అని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథ రాజు అన్నారు,బుధవారం బీజేపీ 11 ఏళ్ల సేవ సుపరిపాలన పేదల సంక్షేమ వికసిత భారత్ 2027 కార్యక్రమం బీజేపీ 11 ఏళ్ళ సేవ సుపరిపాలన ప్రోగ్రాం ఇంచార్జ్ మైనారిటీ మోర్చా రాష్ట్ర సహప్రభారీ రవికుమార్ పెనుమాక అధ్యక్షతన జరిగిన సదస్సులో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథ రాజు ,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్, జిల్లా అధ్యక్షు రాలు మఠం శాంతకుమారి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభిచారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథ రాజు,అధికార ప్రతినిధి వారు మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాన నరేంద్రమోదీ ప్రధాని అయ్యి 11 ఏళ్ళు జూన్ 9కి పూర్తి అయ్యిన సందర్భంగా దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రచారం చేయడానికి ప్రతి కార్యకర్త నాయకులు జిల్లాలో మండలాల్లో ప్రచారం చెయ్యాలి అని పిలుపునిచ్చారు,గిరిజన ప్రాంతాల్లో వందన్ వికాస కేంద్రాలు (విడివికె) లు మహిళలు కు ఎంతో ఉపయోగపడుతుంది అని తెలిపారు. అదేవిధంగా గిరిజన ప్రాంతాల్లో ఏకలవ్య పాఠశాలలు, లమ్మసింగిలో గిరిజన మ్యూజియం, జాతీయ రహదారి, పాడేరులో మెడికల్ కళాశాల, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా మౌలిక సదుపాయాల కోసం కోట్ల రూపాయల నిధులు కేంద్రం ఇస్తుందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులకు పివిటిజిలకు జన్మన్ పథకం ద్వారా ప్రధాన మంత్రి అవాస్ యోజన గృహ నిర్మాణం జరుగుతుంది, జలజీవన్ మిషన్ ద్వారా త్రాగునీరు అందించారు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అని, దేశవ్యాప్తంగా గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా కోవిడ్ నుండి ఇప్పటి వరకు 80 కోట్ల మందికి ఐదు కేజి ల బియ్యాన్ని ఉచితం గా ఇస్తున్నారు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అని వారు అన్నారు,బీజేపీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి నిధులు, పోలవరం ప్రాజెక్టును పూర్తి స్థాయిలో నిర్మాణం చెయ్యాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో పునర్నిర్మాణం పనులు వేగవంతం అయ్యాయి అని తెలిపారు, అరకు కాఫీకి ఆర్గానిక్ బ్రాండ్ ప్రపంచ స్థాయిలో గుర్తింపు వచ్చిందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధి చేసి గిరిజన ప్రాంతాల్లో యువత కు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్టు వారు తెలిపారు,11 ఏళ్ల ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పాలన స్వర్ణయుగంల ముందుకు సాగుతోంది అని అన్నారు. దేశంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశానికి ప్రజలకు రక్షణ కోసం నరేంద్రమోదీ పాకిస్తాన్ గుండెల్లో సింహ స్వప్నంగా ఉన్నారని అన్నారు,ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా భారత దేశంలో మేటి ప్రధానమంత్రి నరేంద్రమోదీ గా ఉన్నారని వక్ఫ్ చట్టం సవరణ, త్రిబుల్ తాలక్, జమ్మూ-కాశ్మీర్‌లో 370 రద్దు ద్వారా దేశంలో శాంతి స్థాపనకు బీజం వేశారని అన్నారు. దేశంలో సాహసోపేత మైన నిర్ణయాలు తెసుకుని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశంలో ప్రజలు మనసులో మాట ద్వారా ప్రజలు కు చేరువైన ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఇంచార్జ్ పుట్టా గంగయ్య, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రభావరి రవికుమార్ పెనుమాక, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రోగ్రాం సహ ప్రభారీ సల్లా రామకృష్ణ, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు, ట్రైలర్ డైరెక్టర్ కూడా కృష్ణా రావు,అరకు వేలి అసెంబ్లీ మాజీ కన్వీనర్ వంతాల, కదుల్ల శ్రీనివాసరావు, బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పాపిడీ రాజు, లకే అబ్బాయి దొర, కుడుముల వెంకట రమణ, మినుముల గోపాల పాత్రుడు,బాలకృష్ణ, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేసి చూపిస్తా

### కుమ్మరిపుట్టు తారు రోడ్డు శంకుస్థాపనలో దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి



పాడేరు, జూన్11, ప్రభాతవార్త

దారెలపంచాయితీలో కుమార్ పుదు గ్రామంలో బీట్ రోడ్డుకు స్థానిక సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాంగ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని గత ఐదేళ్లలో ఏ అభివృద్ధి జరగలేదని కూటమి ప్రభుత్వం వచ్చిన నుండి ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ పంచాయతీల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తుందని కూటమి ప్రభుత్వ హాయంలో పంచాయతీల్లో ఉన్న అన్ని రోడ్లను బీటు రోడ్లుగా మార్చే ప్రయత్నం చేస్తున్నానని దాంట్లో భాగంగానే కుమ్మరిపోటు గ్రామానికి రూ.75 లక్షలతో బీట్ రోడ్డుకి ఈరోజు శంకుస్థాపన చేశామని ఐదేళ్లలో పంచాయతీ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో తారు రోడ్లు నిర్మిస్తామని కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని గత వైసిపి ప్రభుత్వంలో ఎన్ని పోరాటాలు చేసిన నిధులు ఇచ్చేవారు కాదని ఇప్పుడు కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి చేసి చూపిస్తానని ఈ సందర్భంగా దారేలా సర్పంచ్ టీడీపీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి అన్నారు రోడ్లను ప్రజలు దగ్గరుండి వేయించుకొని సద్వినియోగం చేసుకోవాలని పంచాయితీ రాజ్ ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం జరుగుతుందని, అన్నారు ఈ సందర్భంగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గిరీష్ దొర, టిడిపి నాయకులు మాణిక్యం గోపాలం నాగేష్ కుమ్మరిపుట్టు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం-I, విశాఖపట్నం
9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. పైల వెంకట సత్య అప్పల స్వామి నాయుడు, C/o పి తాతబ్బాయి, ఫ్లాట్ నెం. 304, శ్రీ సూర్య ఫ్లీజెంట్ వ్యాలీ, హనుమంతవాక దగ్గర, విశాలాక్షినగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530043.
2. పైల సాయి లిఖిత్, C/o పైల వెంకట సత్య అప్పల స్వామి నాయుడు, ఫ్లాట్ నెం. 304, శ్రీ సూర్య ఫ్లీజెంట్ వ్యాలీ, హనుమంతవాక దగ్గర, విశాలాక్షినగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530043.
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటిజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, నర్సీపట్నం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

1) పైల వెంకట సత్య అప్పల స్వామి నాయుడు, 2) పైల సాయి లిఖిత్, తనఖాదారులు మరియు హామీదారులు వారిని బకాయి రూ.16,39,627.00/- (అక్షరాల పదహారు లక్షల ముప్పై తొమ్మిది వేల ఆరు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూర్డ్ క్రెడిటార్ గారు చట్టం నందలి సెక్షన్ 13(2) ప్రకారం తేది 02-01-2025న పైన తెలిపిన మీ అందరికీ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో తనఖాదారులు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి సెక్షన్ 13(4) ప్రకారం తేది. 10-03-2025న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & డెక్కన్ క్రానికల్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.13-03-2025 న ప్రచురించడమైనది.

మీరు చెల్లించవలసిన బకాయి రూ.16,39,627.00/- (అక్షరాల పదహారు లక్షల ముప్పై తొమ్మిది వేల ఆరు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002, నందలి రూల్ 8(6) ప్రకారం మీకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

స్థిరాస్థి వివరములు
పూర్వం విశాఖపట్నం జిల్లా, ప్రస్తుతం అనకాపల్లి జిల్లా, కోటవురట్ల ఎస్ఆర్‌ఓ, కోటవురట్ల మండలం, పాములవాక గ్రామం మరియు గ్రామపంచాయతీ, సర్వే నెం. 122 నందు మొత్తం ఎ. 2.58 సెంట్లలో నున్న 215.40 చ॥గ॥ లేదా 180.0959 చ॥మీ॥ ఖాళీ స్థలంతో అందులో అమోదించబడిన ప్లాన్‌తో నిర్మించబడుచున్న ప్రతిపాదిత క్రొత్త ఇల్లు యావత్తు అస్తి. హద్దులు: తూర్పు: 12 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ఎగ్రిక్యూటింట్ యొక్క స్థలం, పడమర: 6 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఎగ్రిక్యూటింట్ యొక్క స్థలం. టైటిల్ హోల్డర్: పైల వెంకట సత్య అప్పల స్వామి నాయుడు.

తేది : 03-06-2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి
కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం-I, విశాఖపట్నం
9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
ఋణగ్రహీత : శ్రీ పొప్పర్తి కెడిపిఆర్ఎం ప్రసాద్, తండ్రి: కాశీరావు, డి.నెం.1-7, హెచ్‌బి కాలనీ, లా కాలేజీ దగ్గర, మధురవాడ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530041 మరియు హామీదారు : శ్రీ పొప్పర్తి సూర్యనారాయణ, తండ్రి: కాశీరావు, డి.నెం. 1-7, హెచ్‌బి కాలనీ, లా కాలేజీ దగ్గర, మధురవాడ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530041.
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.

కెనరా బ్యాంక్, కొమ్మాది బ్రాంచ్ (13594) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై 'సెక్యూర్డ్ క్రెడిటార్' గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ ఋణగ్రహీత/హామీదారు శ్రీ పొప్పర్తి కెడిపిఆర్ఎం ప్రసాద్ మరియు శ్రీ పొప్పర్తి సూర్యనారాయణ వారిని బకాయి రూ.8,20,452.15/- (అక్షరాల ఎనిమిది లక్షల ఇరవై వేల నాలుగు వందల యాభై రెండు రూపాయల పదిహేను పైసలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద కెనరా బ్యాంక్ అధీకృత అధికారి తేది 03.03.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 08.05.2025 న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & డెక్కన్ క్రానికల్ (ఇంగ్లీషు) వార్తాపత్రికలలో తేది.13.05.2025 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 03.03.2025 నాటికి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ.8,20,452.15/- (అక్షరాల ఎనిమిది లక్షల ఇరవై వేల నాలుగు వందల యాభై రెండు రూపాయల పదిహేను పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు/అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

స్థిరాస్తి వివరములు:
ASSET ID: 200017163356 : విశాఖపట్నం, మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మధురవాడ గ్రామంలో డి.నెం.1-1/5, అసెస్‌మెంట్ నెం.100008/77695, ఎలక్ట్రిసిటీ కనెక్షన్ నెంబర్: 116597-PO17-004437, సర్వే నెం.363/1, APHB లేఅవుట్ డివలప్ ఫ్లాట్ నెం: MIG-II-242 నందు మొత్తం విస్తీర్ణం 233.33 చ॥గ॥లలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు స్థలం 77.77 చ॥గ॥ లేదా 65.01 చ॥మీ॥ల వాటాతో 3 అంతస్తుల బిల్డింగ్‌లోని 1340 చ॥అ॥ ప్లింత్ ఏరియాతో మొదటి అంతస్తు పోర్షన్. హద్దులు: తూర్పు: ఇంటి నెం. SFS-MIG-160, దక్షిణం: ఇంటి నెం. MIG-II-243, పడమర: 33' అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఇంటి నెం. MIG-II-241. టైటిల్ హోల్డర్: శ్రీ పొప్పర్తి కెడిపిఆర్ఎం ప్రసాద్.

తేది : 05-06-2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి
కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం-I, విశాఖపట్నం
9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. శ్రీమతి జుబేదా బేగం, భర్త: మస్తాన్ వలీ, డి.నెం. 31-17-7/5, సూర్య అపార్ట్‌మెంట్స్, ముస్తాఫా సెంటర్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046 (ఋణగ్రహీత).
2. శ్రీ మస్తాన్ వలీ షేక్, తండ్రి: షేక్ మస్తాన్, డి.నెం. 31-17-7/5, సూర్య అపార్ట్‌మెంట్స్, ముస్తాఫా సెంటర్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046 (ఋణగ్రహీత).
3. శ్రీ సత్తి సోమి రెడ్డి, తండ్రి: సత్తి వీరా రెడ్డి, డి.నెం. 31-25-48/1, శ్రీ కృష్ణానగర్, రోడ్డు నెం.3, కూర్మన్నపాలెం, వడ్లపూడి, విశాఖపట్నం-530046 మరియు డి.నెం. 31-58-4, ఫేజ్-7, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046 (హామీదారు).
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటిజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, కూర్మన్నపాలెం బ్రాంచ్ (2991) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

1) శ్రీమతి జుబేదా బేగం, భర్త: మస్తాన్ వలీ, మరియు 2) శ్రీ మస్తాన్ వలీ షేక్, తండ్రి: షేక్ మస్తాన్, 3) శ్రీ సత్తి సోమి రెడ్డి, తండ్రి: సత్తి వీరా రెడ్డి తనఖాదారులు మరియు హామీదారులు వారిని బకాయి రూ.12,19,000/- (అక్షరాల పన్నెండు లక్షల పంతొమ్మిది వేలు రూపాయలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూర్డ్ క్రెడిటార్ గారు చట్టం నందలి సెక్షన్ 13(2) ప్రకారం తేది 27.03.2025న పైన తెలిపిన మీ అందరికీ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో తనఖాదారులు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి సెక్షన్ 13(4) ప్రకారం తేది. 29.05.2025న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & డెక్కన్ క్రానికల్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.01.06.2025 న ప్రచురించడమైనది.

మీరు చెల్లించవలసిన బకాయి రూ. 12,19,000/- (అక్షరాల పన్నెండు లక్షల పంతొమ్మిది వేలు రూపాయలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002, నందలి రూల్ 8(6) ప్రకారం మీకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

స్థిరాస్తి వివరములు:
విశాఖపట్నం, గాజువాక ఎస్ఆర్‌ఓ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, కూర్మన్నపాలెం రెవెన్యూ గ్రామం, డోర్ నెం: 31-17-7/5, జిరాయతీ పట్టా నెం. 2515, ఎస్.నెం. 118/2, ప్లాట్ నెం 30 నందు మొత్తం 257.27 చ॥గ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 1/6వ వాటా 42.87 చ॥గ॥ లేదా 35.844 చ॥మీ॥ స్థలంతో "శ్రీ సూర్య నిలయం" రెండవ అంతస్తులో 900 చ॥అ॥ ప్లింత్ ఏరియా గల ఫ్లాట్ నెం.S-1. హద్దులు: తూర్పు: షేక్ ఇమామ్‌కు చెందిన ఆస్తి, దక్షిణం: తోలేటి వీరాచారికు చెందిన ఆస్తి, పడమర: 15 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం. 29.

తేది : 06-06-2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి
కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం-I, విశాఖపట్నం
9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. M/s గౌతమ్ ఎంటర్‌ప్రైజెస్, డి నెం.39-17-2/4, మాధవధార, విశాఖపట్నం.
2. శ్రీ బి రమణ మూర్తి, ఫ్లాట్ నెం.202, లతా రెసిడెన్సీ, MNR పార్క్ దగ్గర, మాధవధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
3. శ్రీ బి. సురేష్ కుమార్, ఫ్లాట్ నెం.202, లతా రెసిడెన్సీ, MNR పార్క్ దగ్గర, మాధవధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
4. శ్రీ బలగ సూర్య నారాయణ, 39-17-2/27, మాధవ స్వామి కళ్యాణమండపం దగ్గర, మాధవధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటిజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, మురళీ నగర్ బ్రాంచ్ (2958) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

1) M/s గౌతమ్ ఎంటర్‌ప్రైజెస్, 2) శ్రీ బి రమణ మూర్తి, 3) శ్రీ బి సురేష్ కుమార్, 4) శ్రీ బలగ సూర్య నారాయణ, తనఖాదారులు మరియు హామీదారులు (పైన తెలుపబడిన పేర్లు) వారిని బకాయి రూ.10,51,326.62/- (అక్షరాల పది లక్షల యాభై ఒక్క వేల మూడు వందల ఇరవై ఆరు రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూర్డ్ క్రెడిటార్ గారు చట్టం నందలి సెక్షన్ 13(2) ప్రకారం తేది 24.03.2025 న పైన తెలిపిన మీ అందరికీ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో తనఖాదారులు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి సెక్షన్ 13(4) ప్రకారం తేది. 29.05.2025న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును వార్త (తెలుగు) & ది హిన్స్ ఇండియా (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.01.06.2025 న ప్రచురించడమైనది.

మీరు చెల్లించవలసిన బకాయి రూ.10,51,326.62/- (అక్షరాల పది లక్షల యాభై ఒక్క వేల మూడు వందల ఇరవై ఆరు రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002, నందలి రూల్ 8(6) ప్రకారం మీకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.


స్థిరాస్తి వివరములు:
అసెట్ ఐడి: 400008226856: విశాఖపట్నం జిల్లా, ద్వారకానగర్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధి, మాధవధార గ్రామం, యస్.నెం. 28/1A1/1C లో మొత్తం 226 చ॥గ॥ లేదా 188.965 చ॥మీ॥ల విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 37.66 చ॥గ॥ లేదా 31.48 చ॥మీ॥ల స్థలం వాటాతో "లత రెసిడెన్సీ" రెండవ అంతస్తులో 925 చ॥అ॥ ప్లింత్ ఏరియా (ఉమ్మడి ఏరియా మరియు బాల్కనీలు కలుపుకొని) మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లోని 60 చ॥అ॥ కారు పార్కింగ్ ఏరియా కలిగిన ఫ్లాట్ నెం. 202. మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు: ఆస్తికి మరియు టి. సూర్యనారాయణ ఆస్తి కి మధ్య ఉమ్మడి గోడ, దక్షిణం: 30 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: వై. లక్ష్మి యొక్క ఇల్లు, ఉత్తరం: ససపల సీతారామయ్య యొక్క ఆస్తి. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.202 హద్దులు: తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: మెట్లు & లిఫ్ట్ & ఉమ్మడి వరండా మరియు ఫ్లాట్ నెం. 201.

తేది : 06-06-2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి
కెనరా బ్యాంక్

12-6-25 TERA PAGE 8.qxd:12-6-25 TERA PAGE 8.qxd 1/1/02 6:56 AM Page 1



# 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్‌లో పవన్ కల్యాణ్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, డైరెక్టర్ హరీష్ శంకర్, మైత్రి మూవీ మేకర్స్ సెన్సేషనల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా కొత్త షూటింగ్ షెడ్యూల్ ప్రారంభమైంది. బుధవారం పవన్ కళ్యాణ్ హైదరాబాద్ లో అఫీషియల్‌గా షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. పవన్ కళ్యాణ్ ఎంట్రీతో సెట్స్ లో జోష్ నెలకొంది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. పవన్ కళ్యాణ్‌తో పాటు, సినిమాలోని ప్రముఖ తారాగణం కూడా షూటింగ్‌లో పాల్గొంటోంది. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఆయనంక బోస్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్. రామ్‌లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సీక్వెన్స్‌లను కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఆనంద్ సాయి ప్రొడక్షన్ డిజైనర్. స్క్రీన్ ప్లే కె. దశరథ్ రాశారు, అడిషినల్ రైటింగ్ సి చంద్ర మోహన్. తారాగణం: పవన్‌కళ్యాణ్, శ్రీలీల, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: హరీష్ శంకర్. ఎస్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, స్క్రీన్ ప్లే: కె దశరథ్, రచన సహకారం: సి చంద్ర మోహన్, సినిమాటోగ్రఫీ: ఆయనంక బోస్, ఎడిటింగ్: ఉజ్వల్ కులకర్ణి, ప్రొడక్షన్ డిజైనర్: ఆనంద్ సాయి, సిఇఒ: చెర్రీ, ఫైట్స్: రామ్ లక్ష్మణ్ మార్కెటింగ్: ఫస్ట్ షో, పీఆర్వో: వంశీ శేఖర్.

# 'కుబేర' నుంచి సాంగ్ రిలీజ్

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మికమందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్‌ఇండియా మూవీ శేఖర్ కమ్ముల కుబేర. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్‌ఛేంజర్‌గా నిలవబోతోంది. ఇప్పటికే విడుదలైన కుబేర ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోయిరా మామ, ట్రాన్స్ ఆఫ్ కుబేర్ధ చార్ట్ బస్టర్ రెస్పాన్స్‌తో మ్యూజిక్ చార్ట్స్‌లో టాప్ ట్రెండింగ్ లో వున్నాయి. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. కుబేర తెలుగు, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలోని పీ పీ డుమ్ డుమ్ పాటని ముంబయిలో గ్రాండ్‌గా లాంచ్ చేశారు. సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో హీరో ధనుష్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. కుబేర చాలా స్పెషల్ ఫిలిం. చాలా డిఫరెంట్ ఫిలిం. నా మనసుకు చాలా దగ్గరైన సినిమా. ఈ సినిమా షూటింగ్ ఫెంటాస్టిక్ ఎక్స్పీరియన్స్. నాగార్జున గారితో కలసి వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. చాలా పాజిటివ్ టీం తో కలిసి పని చేసాం. ఈ సినిమాలో బెగ్గర్ క్యారెక్టర్‌ని ప్లే చేశాను. ఈ పాత్ర కోసం ఎంతో రీసెర్చ్, హోమ్ వర్క్ చేశ్శా అని చెప్పను (నవ్వుతూ). మా డైరెక్టర్ గారిని ఫాలో అయ్యాను. శేఖర్ బ్రిలియంట్ డైరెక్టర్. ఇలాంటి క్యారెక్టర్‌ని నేను ఇప్పటివరకు చేయలేదు. డైరెక్టర్ శేఖర్ వెరీ ప్యూర్ పర్సన్. ఆయన కారణంగానే ఈ సినిమా చేశాను. ఆయన 20 నిమిషాలు ఈ కథ చెప్పారు. ఆయన ఎనర్జీ నాకు చాలా నచ్చింది. వెంటనే ఒకే చేశాను. చాలా హానెస్ట్‌గా తీసిన సినిమా ఇది. ఈ సినిమా నా బాల్యాన్ని గుర్తుకు తెచ్చింది. ఓ డంప్ యార్డ్‌లో దాదాపు 7 గంటలపాటు నేను, రష్మిక షూటింగ్‌లో పాల్గొన్నాం. అక్కడ అంతసేపు ఉన్నా ఆమె బాగానే ఉంది. నాకేం వాసన రావట్లేదు అని చెప్పింది. మరి ఆమెకు ఏమైందో నాకు తెలియదు (నవ్వుతూ). ఇలా ఎన్నో మంచి జ్ఞాపకాలు పంచిందీ కుబేర. జూన్ 20న ఈ సినిమాని చూడండి. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. హీరో కింగ్ నాగార్జున మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీరందరూ చూపించే ప్రేమకి కృతజ్ఞతలు. శివ, క్రిమినల్..ఇలా నా కెరీర్ బిగినింగ్ నుంచి నా చిత్రాలకి ఇక్కడ ప్రేక్షకులు ఎంతగానో ఆదరించారు. నా డబ్బింగ్ చిత్రాలు కూడా ఇక్కడ చాలా అద్భుతంగా యాక్సెప్ట్ చేశారు. కుబేర నాకు చాలా స్పెషల్ ఫిలిం. ఏదైనా డిఫరెంట్‌గా చేయాలి అనుకున్నప్పుడు శేఖర్ వచ్చారు. ఆయన తో గత 15 ఏళ్లుగా పని చేయాలని అనుకుంటున్నాను. ఆయన ఈ సినిమా గురించి చెప్పినప్పుడు మరో ఆలోచన లేకుండా ఒకే చేశాను. శేఖర్ బ్రిలియంట్ ఫిలిం మేకర్. తన సెన్సిబిలిటీస్ అద్భుతంగా ఉంటాయి. తన మనసు చాలా స్వచ్ఛంగా ఉంటుంది. అది స్క్రీన్ మీద కనిపిస్తుంది. జిమ్ సర్బ్‌తో కలిసి పనిచేయడం మంచి ఎక్స్పీరియన్స్. తెలుగు చాలా చక్కగా మాట్లాడారు. రష్మిక పవర్ హౌస్ ఆఫ్ టాలెంట్. తన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్స్ అవుతున్నాయి. తను ఈ సినిమాలో అద్భుతంగా నటించింది. డబ్బింగ్ చూసిన తర్వాత తనకు ఫోన్ చేసి అభినందించాను.



# దర్శకుడు రవికుమార్ చౌదరి కన్నుమూత

మన టాలీవుడ్‌లో చాలా వరకు సూపర్ హిట్ సినిమాలు ఆడియెన్స్‌కి బాగా తెలిసినవి కూడా ఉంటాయి కానీ అలాంటి బ్యాంగర్ హిట్స్‌ని అందించిన దర్శకులు ఒకింత అండర్ రేటెడ్‌గానే ఉంటారు. మరి అలా మన తెలుగు ఆడియెన్స్ మర్చిపోలేని కొన్ని మాస్ హిట్ చిత్రాల్లో గోపీచంద్ యజ్ఞం కూడా ఒకటి. ఒక్క యజ్ఞం మాత్రమేకాకుండా బాలయ్యతో వీరభద్ర, నితిన్‌తో ఆటాడిస్తా అలాగే మెగా సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్‌కి భారీ హిట్ పిల్లా నువ్వు లేని జీవితం లాంటి సినిమాలు దర్శకత్వం వహించిన ప్రముఖ



దర్శకుడు రవికుమార్ చౌదరి ఇక లేరు అనే విషాద వార్త ఇప్పుడు సినీ వర్గాల్లో బయటకి వచ్చింది. అయితే తాను ఆకస్మిక గుండెపోటు వచ్చిన కారణంగా తుది శ్వాస విడిచారట. కాగా తన నుంచి చివరి సినిమాగా జోవియల్ స్టార్ రాజ్ తరుణ్‌తో తిరగబడరా సామీ వచ్చింది. ఇక ఈ దర్శకుని మరణ వార్తతో సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. మరి వారి పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని ఆశిస్తున్నాం. ఓం శాంతి.



# 'పా పా' ట్రైలర్ లాంచ్

కవిన్, అపర్ణా దాస్ జంటగా నటించిన తమిళ బ్లాక్ బస్టర్ మూవీ దాడా తెలుగు ప్రేక్షకుల ముందుకు పా పా పేరుతో వస్తోంది. ఈ చిత్రానికి గణేష్ కె బాబు దర్శకత్వం వహించారు. పా పా చిత్రాన్ని జేకే ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్‌పై నిర్మాత నీరజ కోట తెలుగు ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తున్నారు. ఈ నెల 13న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవు తోంది. మంగళవారం నటసింహం బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా పా పా చిత్ర ట్రైలర్‌ను ప్రముఖ దర్శ కులు ఎ. కోదండరామిరెడ్డి, బి.గోపాల్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు ఎ.కోదండరామిరెడ్డి మాట్లాడుతూ, ఇప్పుడే పా పా మూవీ ట్రైలర్ చూశాను. చాలా బాగుంది. ఈ చిత్రంలో హీరో హీరోయిన్స్‌తో పాటు వారి బాబు పాత్రకు చాలా ఇంపార్టెన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మంచి ఎమోషనల్ ఫ్యామిలీ మూవీగా ప్రేక్షకుల్ని ఈ సినిమా ఆకట్టుకోవాలి. కొత్త ప్రొడ్యూసర్ నీరజ కోట గారికి పా పా చిత్రంతో ఘన విజయం దక్కాలి. సురేష్ కొండేటి ఏ సినిమా సక్సెస్‌అవుతుందో బాగా గెస్ చేయగలడు. దర్శకుడు బి.గోపాల్ మాట్లాడుతూ, మా సురేష్ కొండేటి ఎన్నో తమిళ మూవీస్‌ను తెలుగులోకి తీసుకొచ్చారు. బడ్జెట్‌లో చేసిన తమిళ చిత్రాలు కూడా తెలుగులో మంచి వసూళ్లు చేసిన సందర్భాలు ఉన్నాయి. దా దా సినిమా తమిళంలో 42 కోట్ల రూపాయలు వసూలు చేసింది. అలాగే తెలుగులో పా పా పేరుతో ఈ సినిమా రిలీజ్ అవుతోంది. సాంగ్స్ బాగున్నాయి, ట్రైలర్‌ఆకట్టుకుంది. ఎమోషన్స్, ఫ్యామిలీ డ్రామా బాగున్నాయి. ఈ సినిమా మంచి విజయం సాధించి నిర్మాత నీరజ కోటకి పేరు, డబ్బు తీసుకురావాలని కోరుకుంటున్నా అన్నారు. ప్రొడ్యూసర్ నీరజ కోట మాట్లాడుతూ, మా జేకేఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ మీద చేస్తున్న ఫస్ట్ మూవీ పా పా. ఈ చిత్రం తమిళంలో దా డా పేరుతో రిలీజై ఘన విజయాన్ని సాధించింది.

# 'నభా నటేష్' గ్లామర్‌కు ఫ్యాన్స్ ఫిదా

అందమైన ఇస్మార్ట్ బ్యూటీకి అభిమానులు పెద్ద ఎత్తున ఉన్నారు. అందుకే ఈమె ఇన్‌స్టాగ్రామ్‌లో ఫోటోలు షేర్ చేసిన వెంటనే లక్షల మంది లైక్ చేయడం మాత్రమే కాకుండా ఫోటోను షేర్ చేస్తూ, వావ్, సూపర్ అంటూ కామెంట్స్ చేస్తూ ఉంటారు. బ్లాక్ ఔట్ ఫిట్‌లోనూ మెరిసిపోతున్న ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్‌ను ఎంత పొగిడినా తక్కువే అంటూ అభిమానులు సైతం నెట్టింట కామెంట్ చేస్తున్నారు. ఇలాంటి ముద్దుగుమ్మ ఏడాదికి మూడు నాలుగు సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఆ జ్ఞాపకాల్లోనే ఇంకా కీర్తి సురేష్ కర్ణాటకలోని శృంగేరిలోని పాఠశాలకు వెళ్లిన ఈమె ఉడిపిలోని ఇంజనీరింగ్ కాలేజ్‌లో చదివింది. జాతీయ అవార్డ్ గ్రహీత ప్రకాష్ బెలవాడి ఆధ్వర్యంలో నాటకాల్లో నటించడం ద్వారా గుర్తింపు దక్కించుకుంది. చిన్నప్పటి నుంచే భరతనాట్యం నేర్చుకున్న ఈమె అనేక పోటీల్లో పాల్గొని విజయాలను సొంతం చేసుకుంది. కెరీర్ ఆరంభం నుంచే నటనపై శ్రద్ధ పెడుతూ వచ్చిన ఈమె పలు సినిమాల్లో మెప్పించింది. కానీ లక్ కలిసి రాలేదు. ఈమెకు ముందు ముందు అయినా సినిమాల్లో మంచి విజయాలు దక్కాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఇండస్ట్రీలో ఈమె ముందు ముందు హీరోయిన్‌గా బిజీ అవ్వాలని కోరుకుంటున్నారు. ఇంతటి అందగత్తకు ఇంతకు మించి అన్నట్లుగా రావాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.






# 'సూర్య46' షూటింగ్ షురూ

వైవిధ్యమైన పాత్రలు, చిత్రాలతో వివిధ భాషల ప్రేక్షకులకు చేరువైన తమిళ అగ్ర కథానాయకుడు సూర్య, తన తదుపరి చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో చేస్తున్నారు. సూర్య 46వ చిత్రంగా రూపొందుతోన్న ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఇటీవల హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రతిష్టాత్మక ద్విభాషా చిత్ర షూటింగ్‌ను ప్రారంభించారు. ప్రతిభావంతులు సూర్య, వెంకీ అట్లూరి మొదటిసారి చేతులు కలపడంతో.. కేవలం ప్రకటనతోనే తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమలలో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమా ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అని అందరూ ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. అందరి ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ చిత్రీకరణ ప్రారంభమైంది. ఈ సందర్భంగా వేడుక, భావోద్వేగం మరియు వినోదం వైపు తొలి అడుగు అంటూ సూర్య ముందుకి అడుగు వేస్తున్న అద్భుతమైన పోస్టర్ ను చిత్ర బృందం పంచుకుంది. తమిళ కథానాయకుడు అయినప్పటికీ పలు సంవత్సరాల నుంచి తెలుగు ప్రేక్షకుల ప్రేమను కూడా పొందుతున్న సూర్య.. ఇప్పుడు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం.33 తో తమిళ మరియు తెలుగు అభిమానులను మరింతగా అలరించడానికి సిద్ధమవుతున్నారు. మొదటి నుంచి పాత్రల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ, ఎప్పటికప్పుడు సృజనాత్మక సరిహద్దులను చెరిపేస్తున్న సూర్య.. ఇప్పుడు సూర్య 46తో మరో వైవిధ్యభరితమైన చిత్రాన్ని అందించబోతున్నారు. లోతైన భావోద్వేగాలను, వాణిజ్య అంశాలను మిళితం చేస్తూ ప్రస్తుత తరంలో గొప్ప కథకులతో ఒకరిగా పేరు పొందారు దర్శకుడు వెంకీ అట్లూరి. గత రెండు చిత్రాలు సార్(వాతి), లక్కీ భాస్కర్ ఘన విజయాలను సాధించి.. దర్శకుడిగా వెంకీ అట్లూరి స్థాయిని మరింత పెంచాయి. సార్, లక్కీ భాస్కర్ తరహాలోనే మరో గొప్ప కథను అందించబోతున్నారు వెంకీ అట్లూరి. సూర్య 46పై రోజురోజుకి అంచనాలు పెరిగిపోతున్నాయి. ఖిప్రేమలుఖితో ఆకట్టుకున్న యువ సంచలనం మమిత బైజు కథానాయికగా నటిస్తున్నారు. ఈ చిత్రంతో రవీనా టాండన్ తెలుగు సినీ పరిశ్రమకు తిరిగి వస్తున్నారు. రాధిక శరత్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సార్(వాతి), లక్కీ భాస్కర్ చిత్రాలతో తన సంగీతంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన జి.వి. ప్రకాష్ కుమార్.. మరోసారి వెంకీ అట్లూరితో చేతులు కలిపి, తన సంగీతంతో మాయ చేయబోతున్నారు. ఈ చిత్ర కోసం ప్రతిభగల సాంకేతిక బృందం పని చేస్తోంది. ఛాయాగ్రాహకుడిగా నిమిష్ రవి, కళా దర్శకుడిగా బంగ్లాన్ వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అద్భుతమైన చిత్రాలను అందిస్తూ, వరుస ఘన విజయాలను ఖాతాలో వేసుకుంటున్న నిబద్ధత గల నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాని 2026 వేసవిలో విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వర్కింగ్ టైటిల్: సూర్య46 - ప్రొడక్షన్ నెం. 33, తారాగణం: సూర్య, మమిత బైజు, రవీనా టాండన్, రాదిక శరత్ కుమార్, సాంకేతిక బృందం: రచన, దర్శకత్వం:వెంకీ అట్లూరి

నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య
సంగీతం: జి.వి. ప్రకాష్ కుమార్, ఛాయాగ్రహణం: నిమిష్ రవి,
కూర్పు: నవీన్ నూలి, కళ: బంగ్లాన్, ఫైట్ మాస్టర్: వి.వెంకట్,
కొరియోగ్రాఫర్: విజయ్ బిన్నీ
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: యలమంచిలి గోపాలకృష్ణ
లైన్ ప్రొడ్యూసర్: ఉమామహేశ్వరరావు
బ్యానర్స్: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్
సమర్పణ: శ్రీకర స్టూడియోస్
పీఆర్ఓ: లక్ష్మీ వేణు గోపాల్.



# బాలీవుడ్‌లో హైప్ పెంచిన అనన్య పాండే 'కంట్రోల్'

బాలీవుడ్ హీరోయిన్ అనన్య పాండే లైగర్ సినిమాతో టాలీవుడ్ సినీ పరిశ్రమ కు ఎంట్రీ ఇచ్చింది. విజయ్ దేవరకొండ సరసన నటించి.. ఈ బ్యూటీ మంచి మార్కులే కొట్టేసింది. కానీ ఈ మూవీ ప్రేక్షకల్ని అంతగా ఆకట్టుకోలేక పోయింది. తర్వాత ఈ బ్యూటీ రాకీ ఔర్ రాణి స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ పతి పత్నీ ఔర్ వో, ఖాలీ పీలీ, గెహ్రాయాన్, డ్రీమ్ గర్ల్ 2, ఖో గయే హమ్ కహాన్బాడ్ న్యూజ్ ఖేల్ ఖేల్ మే సీటీఆర్ఎల్ వంటి తెలుగు, హిందీ చిత్రాల్లో నటించి జనాల మెప్పు పొందింది. అనన్య పాండే బాలీవుడ్లో నటించిన కంట్రోల్ అనే సైబర్ థ్రిల్లర్ సినిమా తెలుగులో కూడా స్ట్రీమింగ్ అయిన విషయం తెలిసిందే. సైబర్ థ్రిల్లర్గా డిఫరెంట్ పాయింట్తో తెరకెక్కించిన ఈ మూవీ ఏకంగా సినిమా నాలుగు భాషల్లో విడుదల చేశారు. నేరుగా ఓటీటీలోనే రిలీజ్ చేశారు మేకర్స్. మొదటి ట్రైలరే ఈ మూవీపై జనాల్లో భారీ హైప్ పెంచిందని చెప్పుకోవచ్చు. ఫ్యూచర్లో ఏఐ టెక్నాలజీ.. సోషల్ మీడియా.. మనుషుల్ని ఏ లెవల్లో ప్రభావితం చేస్తుందో.. దీన్ని ఎలా కంట్రోల్ పెట్టాలనే స్టోరీనే దర్శకుడు విక్రమాదిత్య ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఇందులో అనన్య పాండేతో పాటుగా విమాన్ స్రామాట్ కీలక పాత్రలో నటించాడు. ఇదంతా పక్కనపెడితే.. అనన్య పాండే ఓ వైపు సినిమాల్లో ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలోమాత్రం తరచూ యాక్టివ్‌గానే కనిపిస్తుంటుంది. తరచూ నెట్టింట ఏదో ఒక పోస్ట్ పెడుతూ అభిమానుల్ని అలరిస్తుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ ఓ పోస్ట్ పంచుకుంది. ఇందులో పలు ఫొటోలు ఫ్యాన్స్‌తో షేర్ చేసుకుంది. ఈ పిక్స్ వీక్షించిన నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. ముఖ్యంగా ఆరో పిక్ మాత్రం ఊహించ నిది అంటూ క్రేజీ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. ప్రస్తుతం ఈ బ్యూటీ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



12-06pg10fLOTVR.qxd:12-06pg10fLOTVR.qxd 1/1/02 6:10 AM Page 1



## మహిళల ఐసిసి ర్యాంకింగ్స్‌లో స్మృతి మంధాన రెండోప్లేస్!



**దుబాయి, జూన్ 11:** ఐసిసి మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్‌స్మృతి మంధాన రెండోస్థానంలో ఉన్నారు. ఇంగ్లండ్ వికెట్ కీపర్, బ్యాటర్ అమీజోన్స్ తాజాగా ఐసిసి మహిళల ర్యాంకింగ్స్‌లో సత్తాచూపించింది. వెస్టిండీస్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో మొదటి వన్డేలో ఆమె సంచలన సెంచరీచేసారు. ఈ ప్రదర్శన తర్వాత జోన్స్ మూడు ప్లేస్‌లు ఎగబాకి ఐసిసి మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరారు. అంతటితో ఆగిపోలేదు. రెండో వన్డేలో కూడా 98 బంతుల్లో 129 పరుగులుచేసారు. ఈ మంచి ప్రదర్శనతో ఆమె ప్రస్తుతం 689 రేటింగ్ పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నారు. 738 పాయింట్లతో లారా వోల్వార్డ్ ఫస్ట్‌ప్లేస్‌లోను, 727 పాయింట్లతోస మృతి మంధాన రెండో ర్యాంక్‌లోను, 719 పాయింట్లతో నటాలీ స్కీవర్‌బ్రంట్ మూడోప్లేస్‌లో ఉన్నారు. ఇపుడు మంచి దూకుడు మీద ఉన్న జోన్స్ ర్యాంకింగ్‌లో మరింత దూసుకుపోతుందన్న అంచనాలున్నాయి. భారత్‌లోజరిగే పర్యటనతో ఆమె ర్యాంకింగ్స్‌లో తన స్థానం మరింత మెరుగుపరుచుకుంటుందని అంచనా.

## నేనేమీ పిచ్చోడిని కాదు.. నాకెందుకు ఆర్సీబీ?

### ఫ్రాంచైజీ కొనుగోలుపై కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్



**బెంగళూరు,జూన్ 11:** ఆర్సీబీని కొనుగోలు చేస్తున్నారనే వార్తలను కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పూర్తిగా ఖండించారు. ఆయన మాట్లాడుతూ నేను పిచ్చోడిని కాదు. నేను చాలా కాలంగా కర్ణాటక క్రికెట్ అసోసియేషన్‌తో మాత్రమే అనుబంధం కలిగి ఉన్నాను. అంతే, అంతకు మించి ఏమీ లేదు. నాకు సమయం లేదు. అయితే మేనేజ్మెంట్‌లో భాగం కావాలని నాకు ఆఫర్ వచ్చింది. నాకు ఆర్సీబీతో ఏం పని? నేను కనీసం రాయల్ ఛాలెంజ్ కూడా తాగను అని డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. ఆర్సీబీని విక్రయిస్తున్నారనే పుకార్లను జట్టు యజమానులు కూడా పూర్తిగా ఖండించారు. అయితే ఈ వార్తలను ఆర్సీబీ మేనేజ్‌మెంట్ డియాజియో కంపెనీ ఖండించింది. ఆర్సీబీ ఫ్రాంచైజీని విక్రయిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారం అవాస్తవమని స్పష్టం చేసింది. ఆ వార్తలన్నీ ఊహాజనితాలేనని వెల్లడించింది. ఆర్సీబీ అమ్మకానికి చర్చలు కూడా జరగలేదని పేర్కొంది. ఇండియాలో ఆల్కహాల్, పొగాకు బ్రాండ్ల ప్రమోషన్‌పై నిషేధం ఉన్నా మా ఉత్పత్తులను ఇతర మార్గాల ద్వారా ప్రచారం చేసుకుంటామని.. దానికి, ఆర్సీబీ అమ్మకానికి ఎలాంటి సంబంధం లేదని కంపెనీ అధికారికంగా ప్రకటనను విడుదల చేసి ప్రచారానికి తెరదించింది. వారు బీఎస్ఈ పర్యవేక్షణ విభాగానికి రాసిన లేఖలో ఈ వార్తలన్నీ కేవలం పుకార్లేనని స్పష్టం చేశారు.

## ఎంఐ న్యూయార్క్ కెప్టెన్‌గా నికోలస్ పూరన్



**న్యూఢిల్లీ,జూన్ 11:** వెస్టిండీస్ పాకెట్ డైనమైట్ నికోలస్ పూరన్‌ను లక్ వెంటాడింది. ఇంటర్నేషనల్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పిన తర్వాత రోజే ఎంఐ ఫ్రాంఛైజీగా కెప్టెన్‌గా అవకాశం దక్కింది. యూఎస్‌ఏ వేదికగా జరగనున్న మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ)లోని ఎంఐ న్యూయార్క్ జట్టు కెప్టెన్‌గా పూరన్‌ని ఫ్రాంఛైజీ ప్రక టించింది. మా పాకెట్ డైనమైట్ హీరో అంటూ ఎంఐ ఫ్రాంఛైజీ పూరన్‌ని ఆకాశానికి ఎత్తింది. మేజర్ లీగ్ క్రికెట్ 2025 ఇంకో రెండు రోజుల్లో ప్రారంభం కానుంది. గతేడాది ఎంఎల్‌సీలోనే అత్యధిక పరుగులు చేసిన నికోలస్ పూరన్‌ను ఎంఐ న్యూయార్క్ తమ జట్టు కెప్టెన్‌గా బుధవారం ప్రకటించింది. గతేడాది లీగ్‌లో పూరన్ 388 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.ప్రస్తుత టీ20 క్రికెట్‌లో నికోలస్ పూరన్ ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్‌గా పేరు తెచ్చుకున్నాడు. ఏ టీ20 లీగ్‌లో అయినా తన మార్క్ బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లకు భయం పుట్టిస్తున్నాడు. ఐపీఎల్ 2025లోనూ తనదైన బ్యాటింగ్‌తో సిక్సర్ల మోత మోగించాడు. మేజర్ లీగ్ క్రికెట్ 2023లో ఎంఐ న్యూయార్క్‌ని ఛాంపియన్‌గా నిలపడంలో పూరన్ పాత్ర కీలకం. 2023 సీజన్ ఫైనల్‌లో 55 బంతుల్లో 10 ఫోర్లు, 13 సిక్సర్లతో 137 పరుగులతో నాటౌట్‌గా నిలిచి ఎంఐని ఛాంపియన్‌గా నిలబెట్టాడు. మా హీరో, మా కెప్టెన్ నికోలస్ పూరన్. 29 ఏళ్ల పాకెట్ డైనమైట్, మినీ సూపర్ స్టార్‌ను మేజర్ లీగ్ క్రికెట్ 2025 సీజన్ ముందు ఎంఐ న్యూయార్క్ కెప్టెన్‌గా ప్రకటిస్తున్నాం.ప్రపంచంలోనే భ యం పుట్టించే బ్యాటర్లలో ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ ఒకడు. ఇప్పుడు ఇతను అత్యున్నత స్థానంలో ఉన్నాడు. నాయ కత్వం స్వీకరించడానికి ఇదే సరైన సమయమనిఎంఐ ఫ్రాంఛైజీ అధికారికంగా వెల్లడించింది. 2016లో విండీస్ జట్టులో అడుగుపెట్టిన పూరన్ 2024లో తన చివరి మ్యాచ్ ఆడాడు. వెస్టిండీస్ తరఫున వన్డే, టీ20 మ్యాచ్‌లలో కలిపి నాలుగు వేలకు పైగా పరుగులు సాధించాడు విండీస్ తరఫున టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా పూరన్ నిలిచాడు.

## మూడోప్లేస్‌లో ఉన్న టీమిండియాకు ప్రైజ్‌మనీ ఎక్కువే!

**ముంబై, జూన్ 11:** వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ షురూ అయింది. దక్షిణాఫ్రియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య లార్డ్స్‌లో టైటిల్ సమరం జరుగుతున్నది. డబ్ల్యూటీసీ విజేతలకు చెందిన ప్రైజ్‌మనీని గతంలోనే ఐసీసీ ప్రకటించింది. అయితే విజేత, రన్నరప్ జట్లతో పాటు మూడో స్థానంలో నిలిచిన టీమిండియా జట్టుకు ఎంత ప్రైజ్‌మనీ దక్కుతుందో కూడా వెల్లడించారు. టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్లోకి ఇండియా ప్రవేశించలేదు. కానీ ఆ జట్టుకు ప్రైజ్‌మనీలో భాగంగా 12.33 కోట్లు ఇవ్వనున్నారు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య జరిగే మ్యాచ్‌లో విజేతకు 3.6 మిలియన్ల డాలర్లు ఇస్తారు. ఇక రన్నరప్ జట్టుకు 2.1 మిలియన్ల డాలర్ల ప్రైజ్‌మనీ ఇస్తారు. రెండేండ్లపాటు 9 జట్ల మధ్య హోరాహోరీగా సాగిన డబ్ల్యూటీసీ సైకిల్‌లో 69.44 శాతంతో అగ్రస్థానం దక్కించుకున్న దక్షిణాఫ్రికా. 19 టెస్టులాడి 13 విజయాలు, 67.54 శాతంతో రెండో స్థానంలో నిలిచిన ఆస్ట్రేలియా.. టైటిల్ కోసం నేటి నుంచి అమీతుమీ తేల్చుకోనున్నాయి. ప్యాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా జట్టు టైటిల్‌ను నిలబెట్టుకునేందుకు ప్రయత్నించనున్నది. 2023 జూన్‌లో జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్లో ఇండియాను ఓడించి ఆస్ట్రేలియా టైటిల్ నెగ్గిన విషయం తెలిసిందే. ఇక తొలిసారి డబ్ల్యూటీసీ టైటిల్ గెలిచి చరిత్ర సృష్టించాలని టెంబ బవుమా నేతృత్వంలోని దక్షిణాఫ్రికా ప్రయత్నిస్తోంది.

# తిలక్‌వర్మకు లిఫ్ట్ సూర్యకుమార్‌కు నిరాశే!



### ఐసిసి ర్యాంకింగ్స్ విడుదల

**ముంబయి, జూన్ 11:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసిసి) బుధవారం విడుదల చేసిన తాజా టీ20 ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లకు మిశ్రమ ఫలితాలు లభించాయి. ఐపీఎల్ 2025 సీజన్ కారణంగా అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు తక్కువగా జరగడంతో, ర్యాంకింగ్స్‌లో పెద్దగా మార్పులు కనిపించలేదు. అయితే, కొందరు ఆటగాళ్ల ర్యాంకింగ్స్‌లో స్వల్ప మార్పులు సంభవించాయి. బ్యాటింగ్‌లో ట్రావిస్ హెడ్ ఆధిపత్యంతో నిలిచాడు. తిలక్ వర్మకుకొంత లాభమే..పురుషుల టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్ తన నంబర్ వన్ స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ట్రావిస్ హెడ్ 856 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. భారత యువ సంచలనం అభిషేక్ శర్మ 829 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి తన స్థానాన్ని నిలుపుకున్నాడు. ఈ తాజా ర్యాంకింగ్స్‌లో భారత యువ బ్యాటర్ తిలక్ వర్మకు ఒక స్థానం మెరుగుపడింది. 804 పాయింట్లతో తిలక్ వర్మ నాలుగో స్థానం నుంచి మూడో స్థానానికి చేరుకున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన టీ20 సిరీస్ నుంచి ఇంగ్లాండ్ ఆటగాడు ఫిల్ సాల్ట్ తన పేరును ఉపసంహరించుకోవడంతో అతని ర్యాంకు పడిపోయి తిలక్ వర్మకు లాభం చేకూరింది. సాల్ట్ ఒక స్థానం దిగజారి నాలుగో స్థానానికి చేరుకున్నాడు. భారత స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌కు టీ20 ర్యాంకింగ్స్‌లో నిరాశ ఎదురైంది. 739 పాయింట్లతో సూర్య కుమార్ యాదవ్ ఒక స్థానం దిగజారి ఐదో స్థానం నుంచి ఆరో స్థానానికి చేరుకున్నాడు. 772 పాయింట్లతో సూర్య స్థానాన్ని ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ ఆక్రమించాడు. జోస్ బట్లర్ ఒక స్థానాన్ని మెరుగుపరచుకుని ఐదో స్థానానికి చేరుకున్నాడు. టెస్ట్ ర్యాంకింగ్‌లో మార్పులు జరిగే అవకాశం ఉన్నట్లు అంచనా. కాగా వచ్చే వారం కొత్త ఐసీసీ ర్యాంకింగ్ లో కూడా మార్పులు జరిగే అవకాశం ఉంది. ఎందుకంటే జూన్ 11 నుండి లండన్‌లోని లార్డ్స్ మైదానంలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ 2025లో తలపడుతున్నాయి. ఈ కారణంగా కొత్త టెస్ట్ ర్యాంకింగ్‌లో మార్పులు జరగనున్నాయి.

## అయ్యర్‌ను తీసుకోకపోవడం సెలెక్టర్ల తప్పే: గంగూలీ



**ముంబయి,జూన్ 11:** శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో టీమిండియా ఇంగ్లాండ్‌తో 5మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కోసం సన్నాహాలు చేస్తోంది. యువ ఆటగాళ్లతో నిండిన ఈ జట్టుకు ఇంగ్లాండ్‌లో గెలవడం కష్టమే కానీ అసాధ్యం కాదు. ఇటువంటి సమయంలో టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. జూన్ 20 నుంచి భారత జట్టు తొలి టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. దీని కోసం జూన్ 7 నుంచి ఆటగాళ్లు ఇంగ్లాండ్‌లో ప్రాక్టీస్ చేస్తున్నారు. జస్‌ప్రీత్ బుమ్రా, రిషబ్ పంత్, కరుణ్ నాయర్ వంటి ఆటగాళ్ల అనుభవం ఈ పర్యటనలో తప్పకుండా ఉపయోగపడుతుంది. అయితే చాలా మంది యువ ఆటగాళ్లకు ఇంగ్లాండ్ పరిస్థితులు సవాలుగా మారనున్నాయి. ఓ ఇంటర్వ్యూలో సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ ఆస్ట్రేలియాలో మన యువ జట్టు అద్భుతంగా రాణించింది. అప్పుడు రోహిత్,విరాట్ లేరు. శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, అభిమన్యు, యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్ తిరిగి వచ్చారు. నా దృష్టిలో ఇది వీరందరికీ ఒక అవకాశం.. ఎలాంటి ఒత్తిడి లేదు. ఈ పరిస్థితులు మీకు సవాలు విసురుతాయి కానీ మిమ్మల్ని తీర్చిదిద్దుతాయి కూడా. అని అన్నారు. ఐపీఎల్ తర్వాత మరో జట్టును ఫైనల్ చేర్చిన శ్రేయస్ అయ్యర్ లేకపోవడంపై సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై సెలక్టర్లదే తప్పన్నారు.అయ్యర్ ఒకసంవత్సరంగా తన అత్యుత్తమ ప్రదర్శన ఇస్తున్నాడు. శ్రేయస్ అయ్యర్ జట్టులో ఉండాల్సింది. శ్రేయస్ అయ్యర్ జట్టు నుంచి బయట ఉండాల్సిన ఆటగాడుకాదు.అయ్యర్ ఇప్పుడు ఒత్తిడిలో కూడా మంచి ఇన్నింగ్స్ లు ఆడుతున్నాడు. బాధ్యతలను అర్థం చేసుకుంటున్నాడు. షార్ట్ బంతులను కూడా ఆడుతున్నాడు. టెస్ట్ క్రికెట్ భిన్నంగా ఉన్నప్పటికీ శ్రేయస్ అయ్యర్ ఈ సిరీస్‌లో చేరితే అతని సామర్థ్యాన్ని చూడాలని కోరుకుంటున్నా అని గంగూలీ పేర్కొన్నారు.

## యువతకు సత్య నాదెళ్ల గైడెన్స్

**వాషింగ్టన్, జూన్ 11:** కృత్రిమ మేధకు ఆదరణ పెరు గుతున్న ప్రస్తుత రోజుల్లో కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు, ఔత్సాహిక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు బేసిక్స్‌పై పట్టు సాధించాలని మైక్రో సాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల సూచించారు. టెక్ యూట్యూబర్ సజ్జాద్ ఖాడేతో జరిగిన ఇంటర్వ్యూ సందర్భంగా సత్య నాదెళ్ల మాట్లాడుతూ, ఎఐ కోడింగ్, ఇతర సంక్లిష్టమైన పనులను ఆటోమేట్ చేస్తున్నప్పటికీ టెక్ డెవలప్‌మెంట్‌కు మానవ నైపుణ్యాలు అవసరం అవుతాయని చెప్పారు. బలమైన కంప్యూటేష నల్ థింకింగ్, సిస్టమ్ డిజైన్ నైపుణ్యాలపై ఎక్కువగా ఆధారపడుతున్నట్లు పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ప్రాథమికాంశాలపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యమని ఈ సందర్భంగా సతనయ నాదెళ్ల స్పష్టం చేశారు. సమస్యలను తార్కికంగా పరిష్కరించాలని, నిర్మాణాత్మక సొల్యూషన్స్ సృష్టించాల్సిన అవసరం ఉందన్నారు. సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్‌గా ఎదిగేందుకు ఎఐ మానవుల



ప్రయాణాన్ని వేగవంతం చేస్తోందని సత్య పేర్కొన్నారు. లెక్స్ ఫ్రిడ్‌మన్‌తో గతంలో జరిగిన పాడ్‌కాస్ట్‌లో గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ మాట్లాడుతూ, కంప్యూటర్ కోడింగ్ రాసేందుకు 30శాతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయపడుతుందని చెప్పారు. మరింత సృజనాత్మక పనుల కోసం మానవ ప్రతిభ తప్పకుండా అవసరం అవుతుందన్నారు. ఎఐ తమ ఇంజినీరింగ్ వేగాన్ని 10శాతం పెంచిందని చెప్పారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.